సూర్య 18వ వసంతంలోకి ...

visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com






సంపుటి 17 | సంచిక 288

బుధవారం | 18 సెప్టెంబర్ 2024 | హైదరాబాద్


| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi


అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - వర్ష ఋతువు, భాద్రపద మాసం శుద్ధ పౌర్ణమి ఉ.8.53, పూర్వాభాద్ర మ.12.59, వర్జ్యం రా.9.56 నుంచి 11.26 వరకు
రాహుకాలం మ.12.00 నుంచి 1.30 వరకు దుర్ముహూర్తం ఉ.11.30 నుంచి 12.18 వరకు

## లాభాల్లో స్టాక్ మార్కెట్‌లు


5 లో

- 83,000కు పైన ముగిసిన సెన్సెక్స్
- 25,400 పాయింట్ల వద్ద ముగిసిన నిఫ్టీ
- నష్టాల్లో ముగిసిన మిడ్ క్యాప్, స్మాల్ క్యాప్ షేర్లు

## ప్రధాని మోడీకి శుభాకాంక్షల వెల్లువ


6 లో

- వ్యక్తిత్వం, పనిబలం, అసాధారణ నాయకత్వం
- దేశ శ్రేయస్సు, ప్రతిష్టను పెంచారు
- దూరదృష్టితో అభివృద్ధి చేస్తున్న అత్యుత్తమ నేత
- అంకితభావంతో దేశాన్ని ముందుకు నడిపించారు

## నేను ఫామ్‌హౌస్ సీఎంని కాను


### తెలంగాణ అంటేనే త్యాగం, బలిదానం : రేవంత్


2 లో

- రాచరిక వ్యవస్థకు వ్యతిరేకంగా రాష్ట్ర ప్రజలు పోరాడారు
- సాయుధ పోరాట స్ఫూర్తిని ఎవ్వరూ తప్పు పట్టవద్దు
- నియంత నుంచి తెలంగాణకు స్వేచ్ఛ కల్పిస్తామని భరోసా ఇచ్చి సాధించాం
- పదేళ్ల పాటు విధ్వంసమైన తెలంగాణను మళ్లీ గాడిలో పెడతున్నాం
- హైడ్రాను బెదిరిస్తున్న భూ మాఫియాను వదిలిపెట్టబోం
- రాష్ట్ర ప్రజాపాలన దినోత్సవ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

## కుట్రలు ఎక్కువ రోజులు దాగవు

- వరుస రైలు ప్రమాదాలపై హోమ్ మంత్రి అమిత్ షా
- ప్రమాదాల వెనుక కుట్రలు ఉంటే ఛేదిస్తాం
- ప్రభుత్వం రైల్వే భద్రతకు అత్యధిక ప్రాధాన్యం


3 లో

దేశంలో వరుసగా జరుగుతున్న రైలు ప్రమాదాల వెనక ఏదైనా కుతంత్రాలు దాగి ఉంటే వెలికి తీస్తామని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా పేర్కొన్నారు. కుట్రలు ఎక్కువ రోజులు దాగి ఉండవని వ్యాఖ్యానించారు. 1.10 లక్షల కిలోమీటర్ల రైల్వే నెట్‌వర్క్ పరిరక్షణకు ప్రభుత్వం అతి త్వరలోనే కీలక చర్యలు తీసుకొంటుందని వెల్లడించారు. ప్రభుత్వ పనితీరును ఆయన వివరిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. రైల్వే భద్రతపై ఆ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో ఈ అంశంపై తాను చర్చించానని అమిత్‌షా పేర్కొన్నారు.

## ఢిల్లీకి మూడో మహిళా సీఎంగా ఆతిశీ



- మమత తర్వాత ఆమెనే
- పిన్న వయసులోనే బాధ్యతలు చేపట్టనున్న ఆతిశీ
- కేజ్రీవాల్ ను మళ్లీ సీఎంగా ఎన్నుకోవడమే నా లక్ష్యం
- ఆతిశీ కీలక వ్యాఖ్యలు

వివరాలు-6లో

## భూమిలేని రైతులకు ఏడాదికి రూ.12 వేలు

- కొత్త పథకం.. ఆలోచనలో ప్రభుత్వం
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

భూమిలేని రైతు కూలీలకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క గుడ్ న్యూస్ చెప్పారు. సంవత్సరానికి 12 వేలు చొప్పున ఇచ్చే ఆలోచన ప్రభుత్వం చేస్తుందని తెలిపారు. ఖమ్మం జిల్లా చింతకాని మండలంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పర్యటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. చింతకాని మండల దళితబంధు లబ్ధిదారులకు నాగులవంచలో రెండోవిడుత యూనిట్ల మంజూరు పత్రాలను అందజేశారు.


2 లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## 2047కల్లా అభివృద్ధి చెందిన దేశంగా భారత్

- అదే మోడీ ప్రభుత్వ లక్ష్యం
- ఎన్‌డిఏ ప్రభుత్వం వంద రోజులు పూర్తి
- గత పదేళ్ల కాలంలో దేశాభివృద్ధికి బీజేపీ ఎంతో చేసింది
- పది వందే భారత్ రైళ్లలో తెలంగాణకు ఒకటి కేటాయించాం : కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి


2 లో

అభివృాఎద్ధి చెందిన దేశంగా నిలిపేందుకు పనిచేస్తున్నామని కేంద్రమంత్రి కిష్రనెడ్డి పేర్కొన్నారు. బీజేపీ పాలనలో అందరికీ కూడు, గూడు, గుడ్డ కల్పించేందుకు ఎన్నో విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నామని వెల్లడించారు.

## చరిత్ర సృష్టించిన రిచ్‌మండ్ విల్లాస్


7 లో

- 1.87 కోట్ల రూపాయలకు దక్కించుకున్న గ్రూప్ సభ్యులు
- చదువుకునే పేద విద్యార్థులకు సహకారం అందిస్తామన్న గణేష్ సేవా సమితి

## బుల్డోజర్ న్యాయం ఆపండి



- పలు రాష్ట్రాల బుల్డోజర్ చర్యలపై సుప్రీం ఆగ్రహం
- అక్టోబర్ 1 వరకు చర్యలు ఆపాలని ఆదేశం
- మా అనుమతి లేకుండా ఎలాంటి కూల్చివేతలు చేపట్టొద్దు
- ఎన్నికల కమిషన్‌కు కూడా నోటీసులు జారీచేస్తాం

వివరాలు-6లో

## అంతా ఇంతే!



ఇప్పటికైనా తమరు బయటకు రావాలని రెచ్చగొడుతున్నారు

## జనసంద్రంగా హుస్సేన్ సాగర్


2 లో

- వైభవంగా గణేష్ నిమజ్జనం
- కిక్కిరిసిపోయిన ఖైరతాబాద్ వేలాది మంది భక్తులు

భాగ్యనగరంలో గణేష్ నిమజ్జనం అశేష భక్తజనం మధ్య కోలాహలంగా సాగుతోంది. మంగళవారం మధ్యాహ్నం ఖైరతాబాద్ మహాగణపతి వేలాది మంది భక్తుల జయ జయ ధ్వానాల మధ్య గంగమ్మ ఒడికి చేరుకున్నాడు.

## తెలంగాణలో ఇంటర్ రద్దు

- 2025 నుంచి నేషనల్ ఎడ్యుకేషన్
- పాలసీ 2020 అమలు!
- అమల్లోకి రానున్న 'స్కూల్ ఎడ్యుకేషన్'
- తెలంగాణ విద్యావ్యవస్థలో పెను మార్పులకు శ్రీకారం

విద్య వ్యవస్థలో కీలక మార్పులు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కసరత్తులు చేస్తోంది. 2025 నుంచి ఇంటర్ బోర్డ్ పూర్తిగా ఎత్తివేసేందుకు ప్రణాళిక మొదలుపెట్టింది. దీని స్థానంలో నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ 2020 అమలు చేయాలని భావిస్తోంది.


2 లో

## కేజ్రీవాల్ రాజీనామా


6 లో

- లెఫ్టినెంట్ గవర్నర్‌కు రాజీనామాను సమర్పించిన కేజ్రీవాల్
- నూతన శాసన సభ పక్ష నేతగా ఆతిశీ ఎంపికైనట్లు వెల్లడి
- మరో వారం రోజుల్లో సీఎంగా ప్రమాణం చేయనున్న ఆతిశీ

సూర్య
హైదరాబాద్
బుధవారం
18 సెప్టెంబర్ 2024


# తెలంగాణలో ఇంటర్ రద్దు

### తెలంగాణ విద్యావ్యవస్థలో పెను మార్పులకు శ్రీకారం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: విద్య వ్యవస్థలో కీలక మార్పులు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కసరత్తులు చేస్తోంది. 2025 నుంచి ఇంటర్ బోర్డ్ పూర్తిగా ఎత్తివేసేందుకు ప్రణాళిక మొదలుపెట్టింది. దీని స్థానంలో నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ 2020 అమలు చేయాలని భావిస్తోంది. ఈ క్రమంలోనే కేంద్రం ఆదేశాలకు అనుగుణంగా తెలంగాణలోనూ ఇంటర్ బోర్డ్ రద్దు చేసేందుకు రేవంత్ సర్కార్ సిద్ధమైంది. రాష్ట్రంలో స్కూల్, ఇంటర్మీడియెట్ ఎడ్యుకేషన్ వేర్వేరుగా కొనసాగుతుండగా కొత్త విధానం అమల్లోకి వస్తే బోర్డ్ఆఫ్ ఇంటర్మీడియెట్ రద్దై స్కూల్ ఎడ్యుకేషన్ అమల్లోకి రానుంది. ప్రభుత్వంపై తగ్గనున్న ఆర్థిక భారం అయితే నూతన విధానం వల్ల ప్రభుత్వంపై ఆర్థిక భారం తగ్గనుండగా ప్రైవేట్ ఇంటర్ కాలేజీలకు దెబ్బ పడనుంది. ఇప్పటికే ఎన్ఈపీ2020 ప్రయోజనాలపై సమగ్ర నివేదిక ఇవ్వాలని విద్యాశాఖ అధికారులను ఎడ్యుకేషన్ కేబినెట్ సబ్ కమిటీ కోరింది. బీజేపీ పాలిత రాష్ట్రాలతోపాటు పలు రాష్ట్రాలు ఈ విధానాన్ని అమలుచేస్తున్నాయి. తెలంగాణతో పాటు మరో 7 రాష్ట్రాలు మాత్రమే ఎన్ఈపీ2020ను అమలు చేయట్లేదు. దీంతో స్కూల్ ఎడ్యుకేషన్, హయ్యర్ ఎడ్యుకేషన్ లో ఎన్ఈపీ విధానాలు అమలు చేయాలని కేంద్రం నుంచి ఒత్తిడి పెరుగుతోంది. 2020 ఏర్పాటైన ఎన్ఈపీని తెలంగాణలో అమలు చేయకపోవడంపై కేంద్రం సీరియస్ గా ఉన్నట్లు తెలుస్తోంది. ఎడ్యుకేషన్ కేబినెట్ సబ్ కమిటీలోనూ ఎన్ఈపీ అమలుపై చర్చించగా కమిటీకి అధికారులు వివరణ ఇచ్చారు. ఎన్ఈపీ అమలులో మెరిట్స్, డీ మెరిట్స్ పై నివేదిక ఇవ్వాలని విద్యాశాఖ సెక్రెటరీని కేబినెట్ సబ్ కమిటీ కోరింది. టీచర్లు, లెక్చరర్లు, ప్రొఫెసర్లు, విద్యావేత్తలు, ఎన్జీవోలు, మేనేజ్మెంట్లతో చర్చించాలని ఆదేశించింది.

# నేను ఫామ్‌హౌస్ సీఎంని కాదు
# పనిచేసే ముఖ్యమంత్రిని





- తెలంగాణ అంటేనే త్యాగం, బలిదానం
- రాచరిక వ్యవస్థకు వ్యతిరేకంగా రాష్ట్ర ప్రజలు పోరాడారు
- సాయుధ పోరాట స్ఫూర్తిని ఎవ్వరూ తప్పు పట్టవద్దు
- హైడ్రాను బెదిరిస్తున్న భూ మాఫియాను వదిలిపెట్టబోం
- రాష్ట్ర ప్రజాపాలన దినోత్సవ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్ : తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తిని ఎవ్వరూ తప్పుపట్టవద్దని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హితవు పలికారు. రాజరిక వ్యవస్థకు వ్యతిరేకంగా రాష్ట్ర ప్రజలు పోరాడారని ఆయన గుర్తుచేశారు. తెలంగాణ అంటేనే త్యాగం, బలిదానమని అభివర్ణించారు. రాష్ట్రప్రజాపాలన దినోత్సవం సందర్భంగా ఆయన తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున పబ్లిక్ గార్డెన్స్లో ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జాతీయజెండాను ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల నుంచి గౌరవవందనాన్ని స్వీకరించారు. అనంతరం మాట్లాడిన రేవంత్ రెడ్డి తాను ఫామ్హౌస్ సీఎంను కాదు, పని చేసే ముఖ్యమంత్రిని అని అన్నారు. నియంత నుంచి తెలంగాణకు స్వేచ్ఛ కల్పిస్తామని ఆనాడు ప్రజలకు భరోసా ఇచ్చామన్న ఆయన, పదేళ్ల పాటు విధ్వంసమైన తెలంగాణను మళ్లీ గాడిలో పెడతామని హామీ ఇచ్చారు. హైడ్రాను బెదిరిస్తున్న భూ మాఫియాను వదిలిపెట్టబోమని హెచ్చరించారు. నిజాంపై దాశరథి వ్యాఖ్యలను చదివి వినిపించారు.

**రైతులు, కార్మికుల సంక్షేమం దిశగా పాలన :** సెప్టెంబరు 17న ప్రజాపాలన దినోత్సవం జరపాలని నిర్ణయించామన్న రేవంత్ రెడ్డి, విలీనం, విమోచనం అంటూ స్వ ప్రయోజనాల కోసం ప్రవర్తించడం సరికాదని హితవు పలికారు. అందరూ కలిసి ఉంటారని చెప్పేందుకు సూచిక బిగించిన పిడికిలి అని అభివర్ణించారు. పెత్తందార్లు, నియంతలపై పిడికిలి బిగించి పోరాటం చేశామని వెల్లడించారు. నియంత నుంచి తెలంగాణకు స్వేచ్ఛ కల్పిస్తామని ఆనాడు భరోసా ఇచ్చామన్న రేవంత్ రెడ్డి, పదేళ్ల పాటు విధ్వంసమైన తెలంగాణను మళ్లీ గాడిలో పెడుతున్నామని పేర్కొన్నారు. రైతులు, కార్మికుల సంక్షేమం దిశగానే తమ పాలన ఉంటుందని స్పష్టం చేశారు.

**తెలంగాణ తల్లి విగ్రహం ఆవిష్కరిస్తాం :** డిసెంబరు 9న తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరిస్తామని రేవంతడ్డి వెల్లడించారు. గత పదేళ్లలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను ఛిన్నాభిన్నం చేశారని బీఆర్ఎస్పై మండిపడ్డారు. కేంద్రం నుంచి మన వాటా తెచ్చుకునేందుకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం దిల్లీ వెళ్లినా విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. 'నేను ఫామ్హౌస్ సీఎంను కాదు పనిచేసే ముఖ్యమంత్రిని. మన హక్కుల సాధన కోసం ఎన్నిసార్లయినా దిల్లీ వెళ్తాం. పెట్టుబడుల ఆకర్షణలో వ్యూహాత్మకంగా ముందుకెళ్తున్నాం. మూసీ సుందరీకరణ ద్వారా హైదరాబాద్ రూపురేఖలు మారుస్తాం' అని స్పష్టం చేశారు.

# 2047కల్లా అభివృద్ధి చెందిన
# దేశంగా భారత్



- అదే మోడీ ప్రభుత్వ లక్ష్యం
- ఎన్డీఏ ప్రభుత్వం వంద రోజులు పూర్తి
- గత పదేళ్ల కాలంలో దేశాభివృద్ధికి బీజేపీ ఎంతో చేసింది
- జాతీయ రహదారులు, పోర్టులు, విమానాశ్రయాలు అభివృద్ధి చేశాం
- పది వందే భారత్ రైళ్లలో తెలంగాణకు ఒకటి కేటాయించాం
- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

హైదరాబాద్ : 2047లో భారత్ను అభివృద్ధి చెందిన దేశంగా నిలిపేందుకు పనిచేస్తున్నామని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. బీజేపీ పాలనలో అందరికీ కూడు, గూడు, గుడ్డ కల్పించేందుకు ఎన్నో విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నామని వెల్లడించారు. మోదీ మూడోసారి ప్రధాని అయ్యాక వందరోజుల పాలన పూర్తి చేసుకున్నారని వివరించారు.

అధికారం చేపట్టిన మూడు నెలల్లోనే ఆ దిశగా అనేక కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఈ సందర్భంగా కేంద్రప్రభుత్వం ఏ పథకానికి ఎంత ఖర్చు చేసిందనే వివరాలను ఆయన వెల్లడించారు. బీజేపీ పాలనలో జాతీయ రహదారులు, పోర్టులు, విమానాశ్రయాల అభివృఎద్ధి చేశామని కిష్రనెడ్డి పేర్కొన్నారు. వ్యవసాయం, మౌలిక సదుపాయాల కొసం రూ.15లక్షల కోట్లు ఖర్చు చేశామని వెల్లడించారు. 20వేల కోట్లను వంద రోజుల్లో కిసాన్ సమ్మాన్ నిధి కోసం విడుదల చేశామని తెలిపారు. పంటల కనీస మద్దతు ధర పెంచామన్నారు. మత్స్య శాఖను ప్రత్యేకంగా ఏర్పాటు చేశామన్నారు. సెల్ఫోన్ల ఉత్పత్తిలో భారత్ రెండో స్థానంలో నిలిచినట్లుగా కిష్రనెడ్డి వివరించారు. 12 ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీలను ఏర్పాటు చేస్తూ కేంద్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. జహీరాబాద్లో ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.

రూ.10 లక్షల ముద్రా రుణాల పరిమితిని రూ.20 లక్షలకు పెంచినట్లుగా వివరించారు. రూ.3లక్షల కోట్ల ప్రాజెక్టులకు మౌలిక సదుపాయాలో రూపకల్పన చేయడం జరిగిందన్నారు. 75వేల మెడికల్ సీట్లు పెంచబోతున్నాం తెలంగాణలోనూ ఒక కొత్త రైల్వే లైన్ను ప్రారంభించామన్న కిష్రనెడ్డి ఎలక్ట్రిక్ అంబులెన్సను ప్రోత్సహిస్తున్నట్లుగా తెలిపారు. వంద రోజుల్లో పది వందే భారత్ రైళ్లను ప్రారంభించామన్నారు. వాటిలో తెలంగాణకు ఒకటి కేటాయించడం జరిగిందన్నారు. ఆ రైలు నాగాపూర్ నుంచి సికింద్రాబాద్ మధ్య నడుస్తుందన్నారు. కోట్లాది వృద్ధులకు ఆయుష్మాన్ భారత్ సదుపాయం కల్పించామని తెలిపారు. ఆరు కోట్ల మంది వృాఎద్ధులు లబ్ధి పొందుతున్నారని వివరించారు.

తెలంగాణ నుంచి పది, పన్నెండు లక్షల మంది వృాఎద్దులు లబ్ధి పొందుతున్నారు. మెడికల్ రీసెర్చ్ను ప్రోత్సహించేందుకు 50వేల కోట్లను కేటాయించడం జరిగిందన్నారు. 75వేల మెడికల్ సీట్లను పెంచబోతున్నామని వెల్లడించారు. సైన్స్ అండ్ టెక్నాలజీలో ప్రతిభను ప్రోత్సహించేందుకు విజ్ఞాన ధార పేరుతో 10వేల 6వందల కోట్లు కేయాయించినట్లు తెలిపారు. నాలుగు కోట్ల మంది యువతకు స్కిల్స్ పైన శిక్షణ ఇవ్వబోతున్నాం.

## భూమిలేని రైతు కూలీలకు
# ఏడాదికి రూ.12వేలు

- కొత్త పథకం.. ఆలోచనలో ప్రభుత్వం
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క



హైదరాబాద్ : భూమిలేని రైతు కూలీలకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క గుడ్ న్యూస్ చెప్పారు. సంవత్సరానికి 12 వేలు చొప్పున ఇచ్చే ఆలోచన ప్రభుత్వం చేస్తుందని తెలిపారు. ఖమ్మం జిల్లా చింతకాని మండలంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పర్యటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. చింతకాని మండల దళితబంధు లబ్ధిదారులకు నాగులవంచలో రెండోవిడుత యూనిట్ల మంజూరు పత్రాలను అందజేశారు. ప్రజల చేత.. ప్రజల అవసరాల కోసం ఏర్పడినదే ఈ ప్రజాపాలన ప్రభుత్వం అని అన్నారు. భారత రాజ్యాంగం మేరకు ప్రజాపాలన కొనసాగుతుందన్నారు. ప్రజాస్వామ్యని గౌరవించ్చే ప్రతి ఒక్కరు ఈ ప్రజాపాలనను స్వాగతించాలన్నారు. గత ప్రభుత్వ పాలనలో ఆర్థిక వ్యవస్థ చిన్నభిన్నమై ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని పాలనానుండి విముక్తి కల్పించామన్నారు. ప్రజా పాలనలో అన్ని వ్యవస్థలను గాడిలో పెడుతూ ముందుకు పోతున్నామని అన్నారు. రైతులకు పంట, వ్యక్తి ఇన్సూరెన్స్ తో పాటుగా సోలార్ పంపు సెట్లతో ఆదాయం వచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. భూమిలేని రైతు కూలీలకు సంవత్సరానికి 12 వేలు చొప్పున ఇచ్చే ఆలోచన ప్రభుత్వం చేస్తుందన్నారు. ఐకేపీ మహిళలు ద్వారా ఆర్గానిక్ ఫార్మింగ్ ఏర్పాటు చేసి రసాయనం లేని వ్యవసాయం చేసేలా కృాఎషి చేస్తున్నామని అన్నారు. ప్రజాసంక్షేమం కోసమే మా పాలన పనిచేస్తుందని తెలిపారు. పక్కదారి పట్టిన దళిత బంధు యూనిట్లు తిరిగి తెచ్చే బాధ్యత అధికారులదే అని అన్నారు.

## సెప్టెంబర్17 తెలంగాణకు ముమ్మాటికీ విద్రోహమే




తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు) గ్రేటర్ హైదరాబాద్ కార్యవర్గం ఆధ్వర్యంలో స్థానిక ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల ఆవరణలో 1948 సెప్టెంబర్ 17 నా తెలంగాణకు జరిగింది ముమ్మాటికి విద్రోహమే అని నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పి.డి.ఎస్.యూ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడపంగి నాగరాజు, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు మంద నవీన్ మాట్లాడుతూ సెప్టెంబర్ 17 ను విలీనం కాదు,విమోచన కాదు, తెలంగాణకు ముమ్మాటికీ విద్రోహమే అన్నారు బ్రిటిష్ పరిపాలనలో ఉన్న 562 సంస్థానాలు భారతదేశంలో 1947 ఆగస్టు 17 అధికార మార్పిడి జరిగిన తర్వాత 559 సంస్థానాలు భారతదేశంలో ఉండగా మిగిలిన తెలంగాణ,జమ్ము కాశ్మీర్,జూనాగడ్ సంస్థానాలు స్వతంత్ర రాజ్యాలుగా కొనసాగుతా ఉన్నాయి. సెప్టెంబర్ 17 వరకు జరిగిన ఈ దురాక్రమనను తెలంగాణకు జరిగింది ముమ్మాటికి విద్రోహం అని అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట అమరవీరుల వారసత్వాన్ని కొనసాగిస్తూ రాష్ట్ర దేశంలో జరుగుతున్న హిందూ మతోన్మాద దాడులకు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట అమరవీరులకు నిజమైన నివాళులర్పించిన వాళ్ళ మైతమన్నారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు సెంట్రల్ జోన్ ప్రధాన కార్యదర్శి తీగల శ్యామ్, ఓయూ నాయకులు నవీన్,కె.ఝాన్సీ, యశ్వంత్,సంతోష్,భవిత్,రాజు,మహేష్,పాల్గొన్నారు.

## జనసంద్రంగా హుస్సేన్ సాగర్
# వైభవంగా గణేష్ నిమజ్జనం
### కిక్కిరిసిపోయిన ఖైరతాబాద్ మెట్రో స్టేషన్



హైదరాబాద్ : భాగ్యనగరంలో గణేష్ నిమజ్జనం అశేష భక్తజనం మధ్య కోలాహలంగా సాగుతోంది. మంగళవారం మధ్యాహ్నం ఖైరతాబాద్ మహాగణపతి వేలాది మంది భక్తుల జయ జయ ధ్వానాల మధ్య గంగమ్మ ఒడికి చేరుకున్నాడు. వేలాది విగ్రహాలు నిమజ్జనానికి తరలివస్తున్నాయి. ఈ క్రమంలో హుస్సేన్ సాగర్ పరిసరాలు భక్తజన సంద్రంగా మారాయి. విపరీతమైన రద్దీతో ఖైరతాబాద్ మెట్రో స్టేషన్ గేట్లను సిబ్బంది మూసేశారు. పది నిమిషాలకోసారి గేట్లు తెరిచి ప్రయాణికులను లోపలికి అనుమతించేలా చర్యలు చేపట్టారు. దీనిపై ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అటు, ఖైరతాబాద్ మెట్రో స్టేషన్తో పాటు బస్టాప్స్ సైతం కిక్కిరిసిపోయాయి. 70 అడుగుల ఖైరతాబాద్ గణేశుని భారీ విగ్రహ నిమజ్జనాన్ని కనులారా వీక్షించేందుకు వేలాదిగా భక్తులు తరలిరావడంతో ఈ పరిస్థితి నెలకొంది. ట్యాంక్ బండ్, ఎన్టీఆర్ మార్గ్, తెలుగు తల్లి ఫ్లైఓవర్, సచివాలయం, ఐమాక్స్ మార్గాలు జనసంద్రంగా మారాయి. ఈ క్రమంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేశారు. దాదాపు 25 వేల మంది పోలీస్ సిబ్బంది బందోబస్తు విధుల్లో నిమగ్నమయ్యారు.

**అర్ధరాత్రి వరకూ మెట్రో**

అటు, గణేష్ నిమజ్జనం సందర్భంగా మంగళవారం అర్ధరాత్రి 2 గంటల వరకూ మెట్రో సర్వీసులు నడపనున్నట్లు సంస్థ వెల్లడించింది. చివరి స్టేషన్ నుంచి రాత్రిఒంటిగంటకు చివరి రైలు బయలుదేరుతుంది. నిమజ్జనం ముగిసే వరకూ ప్రయాణికుల రద్దీ, అవసరం మేరకు అదనపు రైళ్లు నడుపుతామని అధికారులు వెల్లడించారు. మరోవైపు, ఎంఎంటీఎస్ రైళ్లు సైతం అదనపు ట్రిప్పులను తిప్పనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే అధికారులు వెల్లడించారు. మంగళవారం రాత్రి 8 గంటల నుంచి బుధవారం తెల్లవారుజామున 4 గంటల వరకూ సర్వీసులు నడుస్తాయని చెప్పారు. హైదరాబాద్ - లింగంపల్లి, సికింద్రాబాద్ - హైదరాబాద్, లింగంపల్లి - ఫలక్నుమా, లింగంపల్లి - హైదరాబాద్, ఫలక్నుమా - సికింద్రాబాద్, హైదరాబాద్ - సికింద్రాబాద్, సికింద్రాబాద్ - హైదరాబాద్ రూట్లలో ఎంఎంటీఎస్ సర్వీసులు అందుబాటులో ఉంటాయని.. ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

**ప్రజలకు సీపీ విజ్ఞప్తి**

నగరంలో గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా సాగుతోందని హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ తెలిపారు. బుధవారం ఉదయం వరకూ విగ్రహాలన్నీ నిమజ్జనం అయ్యేలా చర్యలు చేపట్టామన్నారు. గతేడాదితో పోలిస్తే ఈసారి సౌత్ ఈస్ట్, సౌత్ వెస్ట్లో ఉన్న విగ్రహాలు త్వరగా నిమజ్జనం అయ్యేలా చూస్తామన్నారు. ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ప్రణాళికలు సిద్ధం చేశామని.. ఇప్పటికే ఖైరతాబాద్ గణేశుని నిమజ్జనం ప్రశాంతంగా ముగిసిందని అన్నారు. బాలాపూర్ వినాయకున్ని కూడా త్వరగా నిమజ్జనం అయ్యేలా చూస్తున్నామని చెప్పారు. నిమజ్జనంలో పోలీసులు అలసిపోకుండా షిఫ్టుల వారీగా విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. నగరంలో దాదాపు లక్ష విగ్రహాలు ఉండొచ్చని వాటిలో 20 వేల నుంచి 30 వేల విగ్రహాలు పెండింగ్ ఉన్నట్లు తెలిపారు. నిమజ్జనం కోసం వచ్చే భక్తులు ప్రజా రవాణా ఉపయోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## తెలంగాణ కోటపై కాషాయ జెండా ఎగరేయడమే లక్ష్యం
# బీజేపీలో చేరికలు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ కోటపై కాషాయ జెండా ఎగరేయడమే లక్ష్యంగా పెట్టుకున్న భారతీయ జనతా పార్టీ... రానున్న గ్రేటర్ ఎన్నికల్లో విజయం పై పట్టు బిగించే ప్రయత్నం చేస్తోంది. పార్టీ ని క్షేత్ర స్థాయిలో బలోపేతం చేయడమే లక్ష్యంగా...అడుగులు వేస్తోంది. ప్రజల్లో మంచి పేరున్నా.. రాజకీయాలకు దూరంగా ఉంటున్న తటస్థులు.. వ్యాపార వేత్తలు, పారిశ్రామిక వేత్తలను పార్టీ లోకి ఆహ్వానించి క్షేత్ర స్థాయిలో పార్టీ ని బలోపేతం చేస్తోంది. ఈ క్రమంలోనే హైదరాబాద్ కేంద్రంగా రియల్ రంగంలో రాణిస్తూ.. మంచి పేరున్న గౌతమి గ్రూప్ సంస్థల సీఎండీ, చైర్మన్ దంపతులు గౌతమి, కళింగ సనపాల యోగేష్ కుమార్ తదితరులను బిజెపి లో చేర్చుకున్నారు.

నాంపల్లిలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి, హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్, రాజ్యసభ సభ్యులు కె. లక్ష్మణ్, బీజేపీ రాష్ట్ర నాయకులు సురేందర్ రెడ్డి తదితరులు గౌతమి, యోగేష్ కుమార్ లకు కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. వ్యాపార రంగంలో రానిస్తూనే ఖాళీ సమయాల్లో పేదలకు, పార్టీ కి సేవ చేయాలని కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఎంపీ లక్ష్మణ్ సూచించారు. కార్యక్రమంలో స్థానిక నేతలు.. హనుమంత రావు చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన మహాగణపతి నిమజ్జనం



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఖైరతాబాద్ మహాగణపతి నిమజ్జనం ప్రక్రియ ముగిసింది. ఎన్టీఆర్ మార్గ్లోని 4వ నెంబర్ క్రేన్ వద్ద భారీ గణపయ్యను నిమజ్జనం చేశారు. భక్తుల జయ జయ ధ్వానాల మధ్య గౌరీపుత్రుని తనయుడు గంగమ్మ ఒడికి చేరుకున్నాడు. సూపర్ క్రేన్ ద్వారా 70 అడుగుల మహాశక్తి గణపతిని నిమజ్జనం చేశారు. అంతకుముందు ఉత్సవ కమిటీ నిర్వాహకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం ఉదయం ప్రారంభమైన శోభాయాత్ర టెలిఫోన్ భవన్, తెలుగుతల్లి ఫ్లై ఓవర్ మీదుగా మధ్యాహ్నానికి హుస్సేన్ సాగర్ చేరుకుంది. ఈ శోభాయాత్రలో భక్తులు వేలాది మంది పాల్గొన్నారు. పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాట్లు చేశారు. ఖైరతాబాద్ గణేశుని నిమజ్జనం పూర్తి కావడంతో ఇక మిగిలిన చోట్ల విగ్రహాల నిమజ్జనం ఊపందుకోనుంది.

**జనసంద్రంగా ట్యాంక్ బండ్ :** అటు, గణేష్ నిమజ్జనం సందర్భంగా భాగ్యనగరం సందడిగా మారింది. ట్యాంక్ బండ్ పరిసరాలు జనసంద్రంగా మారాయి. ఇసుకేస్తే రాలనంతగా భక్తులు తరలి రావడంతో ట్యాంక్ బండ్, ఎన్టీఆర్ మార్గ్, తెలుగుతల్లి ఫ్లై ఓవర్, సచివాలయం, ఐమాక్స్ మార్గాలు కిక్కిరిసిపోయాయి. వేలాది విగ్రహాలు గంగమ్మ ఒడికి చేరుతున్నాయి. బుధవారం సాయంత్రానికి అన్ని విగ్రహాల నిమజ్జనం పూర్తవుతుందని అధికారులు భావిస్తున్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా దాదాపు 25 వేల మంది పోలీసులు బందోబస్తు విధుల్లో నిమగ్నమయ్యారు. సీసీ కెమెరాలతో నిఘా తీవ్రం చేశారు. ఆకతాయిల చర్యలు అరికట్టేలా షీ టీమ్స్ బృాఎందాలు సైతం రంగం లోకి దిగాయి. ట్యాంక్ బండ్పై నిమజ్జనం ప్రక్రియను సీఎం రేవంత్ రెడ్డి పరిశీ లించారు. క్రేన్ డ్రైవర్స్, ఇతర సిబ్బంది అప్పుడప్పుడు విశ్రాంతి తీసుకు నేందుకు ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. మూడు షిఫ్టుల్లో డ్రైవర్స్, సిబ్బందికి విధులు కేటాయించేలా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.

**ట్రాఫిక్ ఆంక్షలు :** గణేష్ నిమజ్జనం సందర్భంగా మంగళ, బుధవారాల్లో నగరంలో పలు చోట్ల ట్రాఫిక్ ఆంక్షలు అమలు కానున్నాయి. హైదరాబాద్, మేడ్చల్, రంగారెడ్డి జిల్లాల్లోని పలు ప్రాంతాల నుంచి పెద్దఎత్తున గణేష్ విగ్రహాలు హుస్సేన్ సాగర్ వైపు రానుండడంతో ట్రాఫిక్ ఆంక్షలు అమలు చేస్తామని సీపీ సీవీ ఆనంద్ వెల్లడించారు. మరోవైపు, గణేష్ నిమజ్జనం ఉత్సవాల సందర్భంగా అర్ధరాత్రి వరకూ ఎంఎంటీఎస్ రైళ్ల అదనపు సర్వీసులను ద.మ రైల్వే నడపనుండగా.. ఆర్టీసీ సైతం ప్రత్యేక బస్సులు నడపనుంది. అర్ధరాత్రి 2 గంటల వరకూ మెట్రో సర్వీసులు నడుస్తాయని అధికారులు వెల్లడించారు.

**రికార్డు ధరకు బాలాపూర్ లడ్డూ :** మరోవైపు, బాలాపూర్ గణేశుని లడ్డూ రికార్డు ధర పలికింది. గతేడాది వేలంలో లడ్డూ రూ.27 లక్షలకు వెళ్లగా ఈసారి రూ.30 లక్షల వెయ్యికి పలికింది. కొలను శంకర్ రెడ్డి ఈ మొత్తాన్ని చెల్లించి లడ్డూను దక్కించుకున్నారు. కొత్త రూల్ ప్రకారం ముందుగా గతేడాది అమ్ముడుపోయిన లడ్డూ ధర డిపాజిట్ చేస్తేనే ఈసారి వేలంలో పాల్గొనే అవకాశం కల్పించగా.. చాలా తక్కువ మంది మాత్రమే డబ్బులు డిపాజిట్ చేసి వేలంలో పాల్గొన్నారు. లడ్డూ దక్కించుకున్న అనంతరం శంకర్ రెడ్డి మాట్లాడారు. 'బాలాపూర్ లడ్డూ మా కుటుంబానికి దక్కడం ఇది తొమ్మిదోసారి. ఈ లడ్డూను ప్రధాని మోదీకి అంకితం చేస్తున్నా.' అని పేర్కొన్నారు.



# రద్దు చేసిన రేషన్‌కార్డులను పునరుద్ధరించాలి

● డీలర్లకు నెల వేతనం ఇవ్వాలి
● మంత్రి ఉత్తమ్‌కు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి లేఖ

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: కొత్తరేషన్ కార్డుల జారీతోపాటే రేషన్‌డీలర్ల సంక్షేమంపై మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి పలు సూచనలు చేస్తూ పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కి లేఖ రాశారు. నియోజకవర్గంలో 76 వేల రేషన్‌కార్డుదారులకు 105 రేషన్ దుకాణాల ద్వారా రేషన్ సరుకుల పంపిణీ చేపడుతున్నారు. ఈ సేవలకు సంబంధించిన పలు విషయాలు ఈ లేఖలో వివరించారు. హెచ్ఐవీ, తలసీమియా వంటి వ్యాధులతో బాధపడుతున్న రోగులతో పాటు కీమోథెరపీ చికిత్స పొందుతున్న క్యాన్సర్ బాధితులకు, డయాలసిస్ రోగులకు కొత్తరేషన్ కార్డులు అందజేయాలని సూచించారు. రేషన్‌కార్డులో చేర్పులు, మార్పులు స్థానికంగా నిరంతరం కొనసాగేలా చర్యలు తీసుకోవాలని, సదరం సర్టిఫికెట్లు కలిగి ఉన్న వారికి 35 కేజీల బియ్యం అందించాలని, స్మార్ట్‌కార్డు ద్వారా సేవలు అందించాలని, రద్దు చేసిన కార్డులను పునరుద్ధరణ చేయాలని ఆయన పేర్కొన్నారు. రేషన్‌డీలర్ల సంక్షేమానికి కూడా ఎమ్మెల్యే మర్రి పలు సూచనలు చేశారు. పట్టణ ప్రాంత డీలర్లకు నెలకు రూ.20 వేల వేతనం ఇవ్వాలని కోరారు. జీవిత, ప్రమాదబీమా పాలసీలను రేషన్‌డీలర్లకు కల్పించాలని పేర్కొన్నారు.

## మళ్లీ చెప్తున్నా...
# రాజీవ్ విగ్రహాన్ని తరలించి తీరతాం

### తెలంగాణ విమోచన దినంలో కేటీఆర్ స్పష్టీకరణ

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణలో ప్రజాపాలన దినోత్సవం నిర్వహిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి ఇకనైనా పాలనపై ఫోకస్ చేయాలని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. తెలంగాణ భవన్‌లో సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినం సందర్భంగా నిర్వహించిన జాతీయ సమైక్యతా దినోత్సవంలో కేటీఆర్ జాతీయ జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో పారిశుధ్యం పడకేసిందని అన్నారు. జనం చికెన్ గున్యాలు, విష జ్వరాలు, డెంగీతో బాధపడుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో హెల్త్ ఎమర్జెన్సీ విధించే పరిస్థితి ఉందని మొత్తం పాలన పక్కన పెట్టి.. కేసీఆర్, బీఆర్ఎస్‌ను దూషించటమే పనిగా రేవంత్ రెడ్డి పెట్టుకున్నారని అన్నారు. రేవంత్, నీకు చేతనైతే మీరు ఇచ్చిన 420 అడ్డగోలు హామీలను అమలు చేసి చూపించండని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజీవ్ గాంధీ విగ్రహాన్ని సచివాలయం ఎదుట నెలకొల్పడాన్ని కూడా కేటీఆర్ మరోసారి తప్పుబట్టారు. తాము అధికారంలోకి రాగానే కచ్చితంగా సకల మర్యాదలతో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని అక్కడి నుంచి తీసేసి గాంధీ భవన్‌కు తరలిస్తామని తేల్చి చెప్పారు. రాజీవ్ గాంధీ అంటే రేవంత్ రెడ్డికి అంత ఇష్టంగా ఉంటే జూబ్లీహిల్స్ లోని తన ఇంట్లో విగ్రహాన్ని పెట్టుకోవాలని కేటీఆర్ మాట్లాడారు. మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు వనపర్తి జిల్లా గోపాల్ పేటలో జమ్మి చెట్టు చౌరస్తా నుంచి భారీ సంఖ్యలో నాయకులతో మోటార్ బైక్ ర్యాలీ నిర్వహించి తెలంగాణ తల్లి విగ్రహాన్నికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ నిజాం ప్రభుత్వం భారత యూనియన్ నందు విలీనము తర్వాత స్వయం ప్రతిపత్తి కలిగిన హైదరాబాద్ రాష్ట్రాన్ని నెహ్రూ ప్రభుత్వం కుట్రతో ఆంధ్ర, తెలంగాణ ప్రాంతాలను కలిపి సమైక్య రాష్ట్రం చేయడంతో ఆనాటి నుండి స్వరాష్ట్ర కాంక్ష కొరకు ప్రజలు ఉద్యమించారని అన్నారు.

1969 ప్రారంభమైన ఉద్యమం 1972 వరకు పోరాటం చేసి 369 మంది అమరులయ్యారని గుర్తు చేశారు. 30 ఏండ్ల కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల తెలంగాణ ప్రజలు అన్ని విధాలుగా నష్టపోతున్న తరుణంలో కేసీఆర్ నాయకత్వంలో ప్రజాస్వామ్యయుతంగా జరిగిన ఉద్యమం ప్రభంజనమై తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగిందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు, అమలు కాని 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి 10 నెలల కాలంలో రాష్ట్రాన్ని అన్ని విధాలుగా విధ్వంసం చేశారని ఆరోపించారు. ఉచిత బస్సు తప్ప ఒక్క గ్యారంటీ అమలు చేయని కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ప్రజలు తీవ్ర అసంతృప్తితో ప్రభుత్వాన్ని శాపనార్థాలు పెట్టే పరిస్థితి దాపురించింది అని ఆరోపించారు. కేవలం డిల్లీ నాయకులను సంతృప్తి పరచడానికి తెలంగాణ రాష్ట్ర ఆత్మగౌరవం, ప్రజల మనోభావాలను దెబ్బ తీసేలా రాష్ట్ర సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ప్రతిష్టించాలని నిర్ణయించిన స్థలములో రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ పట్ల తమకు అపారమైన గౌరవం ఉందని దేశం కోసం ఉగ్రవాదుల దాడిలో మరణించిన



మాకు సానుభూతి ఉన్నదని అన్నారు. రాజీవ్ గాంధీ మీద అంత ప్రేమ ఉంటే 30ఏండ్లుగా గాంధీ భవన్ నందు విగ్రహాన్ని ఎందుకు పెట్టలేదని సమాధానం చెప్పాలి అని అన్నారు. అంబేద్కర్ సచివాలయం ముందు రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టడం ఇష్టం లేకనే సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ ఆవిష్కరణకు రాలేదని అన్నారు.

అంబేద్కర్ సచివాలయం, అమర వీరుల స్థూపం మధ్యలో తెలంగాణ తల్లి విగ్రహం పెట్టాలని గత కేసీఆర్ ప్రభుత్వం నిర్ణయించిందని ఎన్నికలు రావడంతో సాధ్యం కాలేదని ఇలాంటి స్థలంలో ప్రజల మనోభావాలను గౌరవిస్తూ తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తే సముచితంగా ఉండేదని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రావడం ఖాయమని సగౌరవంగా రాజీవ్ గాంధీ విగ్రహాన్ని గాంధీ భవన్ కు తరలించి అక్కడ తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు.

# ఒకే రూట్‌లో స్నేహ బంధం



హైదరాబాద్ : రెండు రాష్ట్రాల్లో బీఆర్ఎస్, వైసీపీ అధ్యక్షులు అధికారం శాశ్వతమన్న ధీమాతో వ్యవహరించారు. మళ్లీ అధికారంలోకి వచ్చేది తామేనన్న నమ్మకంలో వ్యవహరించారు. అయితే కేసీఆర్, జగన్‌ల అతినమ్మకమే వారి కొంప ముంచింది. ఓటమిపై విశ్లేషణలు చేసుకుని తిరిగి పార్టీలను గాడిలో పెట్టుకోవాల్సిన ఆ ఇద్దరు మాజీలు ఆ పని మాత్రం చేయడం లేదు. ఫాంహౌస్‌కు పరిమితమైన కేసీఆర్ తిరిగి తన సైన్యంతో ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టించే పనిలో పడ్డారు.. ఇటు జగన్‌తో పాటు బీఆర్ఎస్ నేతలేమో ఏమో అప్పుడే తిరిగి అధికారంలోకి వస్తామని కలలు కంటున్నారు. దాంతో రెండు రాష్ట్రాల్లో ఒకే రకమైన డైలాగులు రీ సౌండ్ ఇస్తున్నాయి. అసలు వారి లెక్కలేంటి? పదేళ్లు తెలంగాణను ఏలిన బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ హ్యాట్రిక్ విజయం ఖాయమని బోల్డు నమ్మకంతో కనిపించారు. తన వారసుడు కేటీఆర్‌కి ముఖ్యమంత్రి పగ్గాలు ఇచ్చేసి.. తాను జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పడానికి స్కెచ్ గీసుకున్నారు. పార్టీ పేరులో నుంచి తెలంగాణను బీఆర్ఎస్‌గా మార్చి హడావుడి చేశారు. పార్టీ పేరులో తెలంగాణ తీసేసిన ఎఫెక్టో? ఏమో? కాని ఆయనకు సెంటిమెంట్ రివర్స్ అయి ఫాంహౌస్‌కు పరిమితమవ్వాల్సి వచ్చింది. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కూడా అయితే ప్రగతి భవన్, లేకపోతే ఫాం హౌస్‌లోనే ఉంటూ రాజ్యాధికారం చెలాయించారు. ఇప్పుడు పార్టీ వ్యవహారాలను కూడా ఆయన ఆయన అక్కడ నుంచే గౌడ్ చేస్తున్నారంటున్నారు. ఇటీవల కౌశిక్‌రెడ్డి రచ్చ వెనుక కేసీఆర్ డైరెక్షన్ ఉందన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది. ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టి మళ్లీ సెంటిమెంట్ పండించి స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ది పొందాలన్నది గులాబీ బాస్ వ్యూహంగా కనిపిస్తుంది.

ఆ క్రమంలో గెలవకగెలవక మొదటి సారి ఎమ్మెల్యేగా గెలిచిన హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి .. ఆంధ్రా సెటిలర్లు.. అంటూ రచ్చ మొదలుపెట్టారు. గెలవడం కోసం ఆత్మహత్య అస్త్రం ప్రయోగించి.. ఎలాగోలా గట్టెక్కిన కౌశిక్‌రెడ్డి తన ఎపిసోడ్‌కు కొనసాగింపుగా ఇప్పుడు సరికొత్త వార్నింగులు ఇస్తున్నారు. మరి ఆయన నమ్మకం ఏంటో కాని.. వచ్చే ఎన్నికల్లో గెలవబోయేది తామే అని తమ అధ్యక్షుడు కేసీఆర్ తిరిగి ముఖ్యమంత్రి కాబోతున్నట్లు జోస్యం చెప్తూ.. పోలీసులకు వార్నింగులు ఇచ్చేస్తున్నారు. అటు చూస్తే జగన్ కూడా అదే పల్లవి వల్లె వేస్తున్నారు. ఎన్నికల ఫలితాలు వెలువడగానే.. అక్క చెల్లెమ్మల ఓట్లు, అవ్వాతాతల ఓట్లు ఏమయ్యాయో అంటూ బేల ముఖం పెట్టిన ఆయన ఇప్పుడు మళ్లీ అధికారంలోకి వచ్చేది తానే అనేస్తున్నారు. లోకేష్ రెడ్ బుక్ గురించి ప్రస్తావిస్తూ.. తాము రెడ్‌బుక్ మెయిన్ టెయిన్ చేయగలమని.. తాము అధికారంలోకి వచ్చాక అందరితో ఊచలు లెక్కపెట్టిస్తామని వార్నింగులు ఇస్తున్నారు. జగన్, కేసీఆర్‌ల సాన్నిహిత్యం గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం. అప్పుడు 2014 ఎన్నికల సమయంలో.. ఇప్పుడు 2024 ఎన్నికల్లో జగన్ సీఎం అవుతారని జోస్యం చెప్పిన కేసీఆర్.. తమ ఇద్దరి మధ్య ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు. ఇప్పుడు వారిద్దరు మాజీ సీఎంలై ఇంకా ఏడాది కూడా పూర్తి కాలేదు. ఎన్నికలకు ఇంకా నాలుగేళ్లకు పైగా టైం ఉంది. అయినా రెండు పార్టీలు రెపోమాపో అధికారంలోకి వచ్చేస్తున్నట్లు స్టేట్‌మెంట్లు ఇస్తున్నాయి. వారి డైలాగులతో ఆ ఫ్రెండ్స్ ఇద్దరూ ఓడిపోయాక కూడా ఒకరిని ఒకరు ఫాలో అవుతూనే ఉన్నారన్న టాక్ వినిపిస్తుంది.



## గతేడాదిలా కాకుండా
# త్వరగానే గణేష్ నిమజ్జనానికి చర్యలు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: భాగ్యనగరంలో వినాయక నిమజ్జనం ప్రశాంతంగా జరుగుతోందని సీపీ సీవీ ఆనంద్ తెలిపారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ... గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది సౌత్ ఈస్ట్, సౌత్ వెస్ట్‌లో ఉన్న విగ్రహాలు త్వరగా నిమజ్జనం అయ్యేలా చూస్తున్నామన్నారు. గత ఏడాది లాగా ఆలస్యం కాకుండా చర్యలు తీసుకున్నామని తెలిపారు. మండప నిర్వాహకులతో మాట్లాడి నిమజ్జనం జరిగేలా చూస్తున్నామన్నారు. బాలాపూర్ వినాయకుడు కూడా త్వరగా నిమజ్జనం అయ్యేలా చూస్తున్నామని చెప్పారు. ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. షిఫ్ట్ వారిగా 25 వేల మంది పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. నిమజ్జనంలో పోలీసులు అలసిపోకుండా షిఫ్టులు ప్రకారం డ్యూటీ చేస్తున్నారన్నారు. లక్ష విగ్రహాలు సిటీలో ఉండొచ్చని.. 20 నుంచి 30 వేలు విగ్రహాలు పెండింగ్ ఉన్నాయన్నారు. రేపు ఉదయంలోగా నిమజ్జనం మొత్తం అయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గత ఏడాది లాగా కాకుండా ఈ ఏడాది త్వరగానే నిమజ్జనం అయ్యేలా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామన్నారు. నిమజ్జనం కోసం వచ్చే ప్రజలు పబ్లిక్ ట్రాన్స్ పోర్టలలో రావాలని కోరుతున్నామన్నారు.

మీడియాలో వచ్చే లైవ్ టెలికాస్ట్ చూడాలని ప్రజలను కోరుకుంటున్నామని సీపీ సీవీ ఆనంద్ పేర్కొన్నారు. ఈ ఏడాది వినాయక నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో కొనసాగుతోందని తెలంగాణ డీజీపీ జితేందర్ తెలిపారు. వివిధ మత పెద్దలతో రెండు సార్లు కో ఆర్డినేషన్ మీటింగ్ లెవల్ జరిగిందన్నారు. సీపీ, డీసీపీ లెవల్‌లో కూడా సమావేశాలు నిర్వహించినట్లు తెలిపారు. గణేష్ నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో కొనసాగిస్తామని హామీ ఇచ్చారన్నారు. బాలాపూర్ గణేశుడు ఇప్పటికే హైదరాబాద్ లిమిట్స్‌లో ఊరేగింపు కొనసాగుతోందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా బైంసాతో పాటు మరికొన్ని ప్రదేశాల్లో నిమజ్జనం పూర్తి అయిందన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు, ఏర్పాట్లు చేశామన్నారు. మంగళవారం రాత్రిలోగా నిమజ్జనం పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. చిన్న ఇన్సిడెంట్ కూడా జరగకుండా టైం టు టైం అప్రమత్తంగా ఉంటూ ముందుకు వెళ్తామన్నారు. డీజీపీ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి, పర్యవేక్షణ కొనసాగిస్తున్నామన్నారు. హైదరాబాద్‌లో సమస్యాత్మక ప్రాంతాల్లో సీసీ టీవీలు ఏర్పాటు చేసి పర్యవేక్షణ చేస్తున్నామన్నారు. హైదరాబాద్ కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి కూడా పర్యవేక్షణ కొనసాగుతుందని అన్నారు. మూడు కమిషనరేట్ పరిధిలో లక్ష విగ్రహాలు నిమజ్జనం జరుగుతున్నాయన్నారు. రేపు వర్కింగ్ డే కాబట్టి ఈరోజు రాత్రిలోపే నిమజ్జనం అయ్యేలా చర్యలు తీసుకుంటామని డీజీపీ జితేందర్ వెల్లడించారు.

## గణనాథుని మహా ప్రసాదంకు
# అపూర్వ స్పందన



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: గణనాథుని అన్న ప్రసాదానికి భక్తుల నుండి విశేష స్పందన లభించింది. వినాయక చవితి పర్వ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతిష్టించిన పలు వినాయకుల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ పలు మండపాల వద్ద ఏర్పాటుచేసిన అన్న ప్రసాదానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. వినాయక మండపాల వద్ద రంగారెడ్డి జిల్లా బిజెపి కార్యదర్శి చెన్నమనేని స్రవంతి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నప్రసాదాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గణపతికి తొలి పూజ నిర్వహించిన అనంతరమే ఏ శుభకార్యమైన చేస్తామని అన్నారు.

సనాతన ధర్మాన్ని పెంపొందించే విధంగా వినాయక చవితి సందర్భంగా పలు ప్రాంతాల్లో మహా గణనాధుని ప్రతిష్టించి, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజానికి మెసేజ్ ఇచ్చే విధంగా సాంస్కృతిక వైభవాన్ని చాటి చెప్పడం అభినందనీయమన్నారు. సాంస్కృతిక వైభవాన్ని చాటి చెప్పే విధంగా గణనాథుల వద్ద నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టిన వారికి చెన్నమనేని స్రవంతి అభినందించారు. గణనాధునికి వినాయక చవితి నుండి ప్రతిరోజు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. పలు వినాయక మండపాల వద్ద భక్తి శ్రద్ధలతో పలు సాస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సనాతన హిందూ సాంప్రదాయాన్ని పెంపొందించే విధంగా భజనలు, చిరుత భజనలు, సాంప్రదాయ నృత్యాలు, నాటకాలు, రంగస్థల ప్రదర్శనలు ఇచ్చారు.

# హఠాత్తుగా ఆగిపోయిన జియో సిగ్నల్స్

### దేశవ్యాప్తంగా గగ్గోలు




అమరావతి: ముకేష్ అంబానీకి చెందిన రిలయన్స్ జియో నెట్‌వర్క్‌లో మంగళవారం, 17 సెప్టెంబర్ 2024) సమస్యలు ఎదురయ్యాయి. దేశవ్యాప్తంగా జియో సిగ్నల్స్ రాలేదు. ముఖ్యంగా... జియో మొబైల్ ఇంటర్నెట్, జియో ఎయిర్ ఫైబర్ మీద ఆధారపడి 'వర్క్ ఫ్రమ్ హోమ్' వంటి ఉద్యోగాలు చేసుకుంటున్నవాళ్లు చాలా ఇబ్బందులు పడ్డారు. జియో నెట్‌వర్క్‌తో ట్రేడింగ్, బిజినెస్ చేస్తున్నవాళ్లు నష్టపోయారు. జియో సిమ్ ఉపయోగిస్తున్న వినియోగదార్లు టెలికాం సేవలను ఉపయోగించుకోవడంలో చాలా సమస్యలను ఎదుర్కొన్నారు. వేలమంది ఫోన్‌లు కలవలేదు. 'నాట్ రీచబుల్' లేదా 'ఔట్ ఆఫ్ కవరేజ్' ఏరియా అన్న మెసేజ్‌లు వినిపించాయి. కొంతమంది ఫోన్లు కలిసినా అయినా, సిగ్నల్స్ పూర్తిగా బలహీనంగా ఉండడం వల్ల మాటలు సరిగా వినిపించలేదు. జియో నెట్‌వర్క్ నుంచి మెసేజ్‌లు కూడా వెళ్లలేదు.

**జియో ఫైబర్‌లోనూ సమస్యలు...**

యొక్క మొబైల్ నెట్‌వర్క్‌తో పాటు, జియో బ్రాడ్‌బ్యాండ్ సర్వీస్ అయిన జియో ఫైబర్‌ను ఉపయోగించడంలోనూ యూజర్లు సమస్యలను ఎదుర్కొంటున్నారు. జియో ఫైబర్ సర్వీస్ అకస్మాత్తుగా ఆగిపోయిందంటూ సోషల్ మీడియాలో చాలా మంది యూజర్లు పోస్టులు పెట్టారు. ఒక్క గంటలో 10,000లకు ఫిర్యాదు కంప్లైంట్లు డౌన్ డిటెక్టర్ వెబ్‌సైట్ ప్రకారం, ఈ రోజు మధ్యాహ్నం 12:30 గంటల వరకు (ఈ వార్త రాసే వరకు) కూడా జియో నెట్‌వర్క్ మెరుగుపడలేదు, సిగ్నల్ సమస్య కొనసాగింది. డౌన్ డిటెక్టర్ మధ్యాహ్నం నాటికి 10,000కు పైగా ఎర్రర్ రిపోర్ట్‌లను రికార్డ్ చేసింది. డౌన్ డిటెక్టర్ ప్రకారం, ఈ రోజు మధ్యాహ్నం 12.18 గంటల వరకు, నెట్‌వర్క్ ఎర్రర్‌కు సంబంధించి జియో యూజర్‌ల నుంచి 10,367 రిపోర్ట్‌లు వచ్చాయి. ఉదయం 11.13 గంటలకు 653 రిపోర్ట్‌లు, ఉదయం 10.13 గంటలకు ఏడు రిపోర్ట్‌లు వచ్చాయి. అంటే, గంట వ్యవధిలో (ఉదయం 11.13 గంటల నుంచి మధ్యాహ్నం 12.18 గంటల వరకు) కంప్లైంట్స్ అత్యంత భారీగా పెరిగాయి. వీటిలో... 68 శాతం రిపోర్టుల్లో ఎక్కువ భాగం 'నో సిగ్నల్' గురించి ఉన్నాయి. 18 శాతం కంప్లైంట్స్ మొబైల్ ఇంటర్నెట్ గురించి, 14 శాతం ఫిర్యాదులు జియో ఫైబర్ గురించి ఉన్నట్లు వెబ్‌సైట్ చూపించింది. ఇతర టెల్కో నెట్‌వర్క్‌లు ఎయిర్‌టెల్, వోడాఫోన్ ఐడియా లో ఎలాంటి సమస్యలు ఎదురు కాలేదు. డౌన్ డిటెక్టర్‌లోని డేటా ప్రకారం, అవన్నీ యథావిధిగా పని చేస్తున్నాయి. తమ మొబైల్ ఫోన్‌లో ఎయిర్‌టెల్ నెట్‌వర్క్ వస్తోంది గానీ జియో నెట్‌వర్క్ అస్సలు రావడం లేదంటూ చాలామంది యూజర్లు (ట్విట్టర్)లో స్క్రీన్‌షాట్‌లను షేర్ చేశారు. జియో సర్వర్లు డౌన్ కావడంతో, కొంతమంది యూజర్లు రిలయన్స్ జియో కంపెనీని, దాని ఓనర్ భారతదేశంలోని అతి పెద్ద వ్యాపారవేత్తల్లో ఒకరైన ముఖేష్ అంబానీని ట్రోల్ చేయడం ప్రారంభించారు. రకరకాల మీమ్స్‌తో ఒకాట ఆడుకున్నారు. ఈ వార్త రాసే వరకు ఇంత పెద్ద సమస్యపై రిలయన్స్ జియో అధికారికంగా స్పందించలేదు.

## గణేష్ నిమజ్జనం
# సాఫీగా సాగేలా చర్యలు తీసుకోవాలి



కూకట్‌పల్లి ఐడీఎల్ చెరువు వద్ద నిమజ్జనం ప్రక్రియను బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ పరిశీలించారు. నిమజ్జనం సాఫీగా సాగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను సూచించారు. గణేష్ నిమజ్జనం సాఫీగా సాగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. కూకట్‌పల్లి ఐడీఎల్ చెరువు వద్ద నిమజ్జనం ప్రక్రియను బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ పరిశీలించారు. నిమజ్జనం సాఫీగా సాగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను సూచించారు. ఈ సందర్భంగాఈటల రాజేందర్ మాట్లాడుతూ కలుషిత జలాలతో ఉన్న హుస్సేన్ సాగర్‌లో కాకుండా, మంచి నీటిలో వినాయక నిమజ్జనం జరిగేలా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. హుస్సేన్ సాగర్ కబ్జా చేసి ప్రసాద్ ఐ మాక్స్, జల్ విహార్‌కు ఇచ్చారని అన్నారు. నిమజ్జనం కోసం సైతం ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సూచించారు. వర్గాలకు, కులలకు అతీతంగా వినాయక చవితి పండుగను ఘనంగా నిర్వహిస్తున్నారని చెప్పారు. నిమజ్జనంలో భక్తులు ఎంతో ఉత్సాహంగా పాల్గొంటున్నారని అన్నారు. అన్ని చోట్లా భక్తులకు ఇబ్బందులు కలగకుండా ప్రసాదాలు పంపిణీ చేస్తున్నారని ఎంపీ ఈటల రాజేందర్ వెల్లడించారు.

# కౌశిక్ రెడ్డికి మతి భ్రమించింది

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కి మతిభ్రమించి మాట్లాడుతున్నారని ఇది సమాజానికి, రాజకీయ నాయకులకు మంచిది కాదని వెంటనే ఒళ్లు దగ్గర పెట్టుకొని రాజకీయం చేసుకోవాలని టీపీసీసీ అధికార ప్రతినిధి గౌరీ సతీష్ పేర్కొన్నారు. ఈ మేరకు గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన నాయకుల సమీక్షా సమావేశంలో గౌరీసతీష్ మాట్లాడుతూ... పాడి కౌశిక్ రెడ్డి గతంలో కాంగ్రెస్ పార్టీలో పనిచేశాడని 'నీ స్థాయి ఏమిటో' కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, రాష్ట్ర ప్రజలకు తెలుసని సతీష్ కుమార్ గుర్తుచేశారు. గత జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కార్పొరేటర్ టికెట్ల బీ-ఫామ్‌లను అమ్ముకున్న చరిత్ర మరిచిపోయావా కౌశిక్ రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు మహేశ్‌కుమార్‌గౌడ్‌పై మాట్లాడే నైతికహక్కు, అర్హత లేదన్నారు. 'నీ ఆరోగ్యం రోజు రోజుకు క్షీణిస్తుంది. వెంటనే ఎర్రగడ్డ ఆసుపత్రికి వెళ్లి వైద్య సేవలు పొందాలి' అని అన్నారు.

# బంజారాల సంస్కృతికి ప్రతీక తీజ్ పండుగ



● 11 రోజులపాటు ఘనంగా వేడుకలు

అనంతపురం: సింధు నాగరికత నుంచి సనాతన సంస్కృతి సాంప్రదాయాలను.. సనాతన ధర్మాన్ని పాటిస్తున్నారు బంజారాలు. తెలంగాణలో బతుకమ్మ పండుగ తరహాలో గిరిజన తండాలో పల్లెదనం ఉట్టిపడేలా పూర్వీకుల నుంచి వస్తున్న తమ ఆచారాన్ని కొనసాగిస్తున్నారు. బంజారాలు హర్యాలీ తీజ్ పండుగ ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. బంజారా కళలను కనుమరుగు కాకుండా వాటికి జీవం పోస్తూ నేటికీ వారి ఆచార సాంప్రదాయాలను అనుసరిస్తూ ఉన్నారు. రాను రానూ మారుతున్న కాలానుగుణంగా బంజారాల తీజ్ పండుగను అక్కడక్కడ ఘనంగా నిర్వహించుకుంటున్నారు. ప్రస్తుతం అనంతపురం జిల్లా వజ్రకరూరు మండలం రూపా నాయక్ తండాలో ఈ ఉత్సవాలను 11 రోజులపాటు ఘనంగా నిర్వహించనున్నారు.

**పెళ్లికాని యువతుల పండుగ తీజ్ :** విశిష్ట చరిత్ర కలిగిన తీజ్ ఉత్సవాలను కన్యలు పండుగ జరపాలని గ్రామ పెద్ద ఇంటికి వెళతారు. గ్రామపెద్ద కుల గోత్రం వారిని సమావేశపరిచి తీజ్ పండుగ జరపాలని అందరి అభిప్రాయాలు సేకరించి చివరికి నిర్ణయం తీసుకుంటారు. ఈ పండుగ రాష్ట్రంలో ఒక్కొక్క ప్రాంతంలో ఒక్కొక్క మాసాలలో నిర్వహించుకుంటారు. పూర్వం నుంచి కీర్తనల ఆధారంగా పండుగ శ్రావణ, భాద్రపద మాసాలలో నిర్వహించాలని పూర్వీకుల నుంచి వస్తున్న ఆనవాయితీ. ఈ పండుగ జరపడం వల్ల గోధుమ మొక్కలు గంప (బుట్ట)లో ఏ రకంగా అయితే పచ్చగా మొలకెత్తి పెరుగుతాయో అలా బంజారాల గ్రామలు, సమాజం, పంట పొలాలు, జీవజాతులు అన్ని కూడా సస్యశ్యామలంగా ఉండాలన్న ఆలోచనతో పండుగ నిర్వహిస్తారు. ఈ పండుగ తలపెట్టే బంజారా యువతులు (పెళ్లి కాని యువతులు ) 11 రోజులపాటు వ్రతము అనుసరిస్తూ ఆహార నియమాలను పాటించి భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు. భవిష్యత్తులో ప్రతి ఒక్కరి కుటుంబాలు బాగుండాలని నవతరానికి బీజం లాంటిది తీజ్ పండుగని బంజారా నేతలు పేర్కొన్నారు. గంపలలో మొలకెత్తిన గోధుమ మొక్కలను తుల్జా భవాని సామా సంగ్ మహారాజ్ లను పూజలు నిర్వహించి నైవేద్యం సమర్పించి గంపలో పెరిగిన తీజ్ మొక్కలను బంజారా నేతలకు తమ తలపాగలు ఉంచుతారు. ఈ మొక్కలను బంజారా లు భక్తిశ్రద్ధలతో తమ ఇండ్లలో భద్రపరచుకుంటారు. ఆ మొక్కలు ఎవరింట్లో అయితే ఉంటదో వారింట్లో సుఖ సంతోషాలు శాంతి సౌభాగ్యాలు వర్ధిల్లుతాయని బంజారాల విశ్వాసం. ఉత్సవాల ఆఖరి రోజు గోధుమ మొక్కలు ఉన్న గంపలను శోభాయాత్రగా ప్రదర్శన నిర్వహించి గ్రామ నాయక్ బావిలో నిమజ్జనం చేస్తారు. అనంతరం బంజారా కన్యల సోదరులు తెచ్చిన తిను బండారాలు గుగ్గులను ఒకచోట చేరి ఆరగిస్తారు. ఇంతటితో ఈ పండుగ ముగిస్తుంది.



**బంజారాలకు అతిపెద్ద పండుగ :** తీజ్ పండుగ తిలకించడానికి రూపా నాయక్ తండాకు మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల నుంచి బంజారాలు వచ్చి పండుగలు పాల్గొంటారు. రూపా నాయక్ తండాలోని నాయక్ డావో కార్ భారీ చౌహాన్ రాథోడ్ పమార్ జాదవ్ గోత్రాల వారు సమిష్టిగా పాల్గొని పండుగను జరుపుతారు. రూపా నాయక్ తండాకు అనుబంధంగా ఉన్న కలగల తండా, జేరుట్ల రాంపురం తండా, వెంకటం పల్లి చిన్న తండా, పందికుంట తండా బంజారా లు అధికంగా పాల్గొంటున్నారు.

**బంజారాల ఐక్యతకు నిదర్శనం తీజ్ పండుగ :** ఐక్యత, ఆదర్శానికీ, సంస్కృతికి నిదర్శనం బంజారాల తీజ్ ఉత్సవాలు. సనాతన ధర్మాన్ని అనుసరిస్తూ సంస్కృతి సాంప్రదాయాలతో బంజారాల తీజ్ ఉత్సవాలని నిర్వహిస్తారు. 11 రోజులపాటు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించబడే తీజ్ ఉత్సవాలు ప్రారంభోత్సవం అయింది. ఈ సందర్భంగా రూపా నాయక్ తండా తో పాటు జెరుట్ల రాంపురం, వెంకటం పల్లి చిన్న తండా, పందికుంట తండా, కలగళ్ల తండా వాసులు పాల్గొంటూ ఆ వివాహిత బంజారా కన్యలు తమ వేషాధారణ ధరించి సాంప్రదాయ పద్ధతిలో సాయంత్రం గోధుమలు తీసుకువచ్చేందుకు బయలుదేరుతారు.



అనంతరం వెదురు బుట్టలు, ఎర్రటి పుట్టమన్ను, ఇసుకను గంపలలో గోధుమ మొక్కలను పెంచి వాటి చుట్టూ వివిధ పుష్పాలతో బతుకమ్మ తరహాలో అలంకరించి దేవుడి వద్దకు తీసుకువస్తారు. పెళ్లి కాని బంజారా యువతులు నియమ నిష్టలతో అత్యంత భక్తి ప్రపత్తులతో అనుసరించాల్సిన నియమాలను తెలియజేస్తారు. బంజారా సాంప్రదాయ రీతిలో తీజ్ ఉత్సవాల పాటలను పాడుతూ నృత్యాలను చేస్తూ రాత్రంతా వివిధ విన్యాసాలతో తండాలో సందడి నెలకొంటుంది. ఈ ఉత్సవాలలో ఉన్నత చదువులు చదువుకున్న బాలికలు సైతం తమ సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని ఇతర ప్రాంతాల్లో ఉన్నవాళ్లు సైతం తమ తమ తండాలకు కుటుంబ సమేతంగా చేరుకుంటారు.

సూర్య
హైదరాబాద్
బుధవారం
18 సెప్టెంబర్ 2024



సంపాదకీయం
editpage@suryaa.com

"ఒక్క ఐడియా మీ జీవితాన్నే మార్చేస్తుంది" అన్న యాడ్ లాగా నిరక్షరాస్యత నిర్మూలన అనేది ఎన్నో సమస్యలకు పరిష్కారం చూపుతుంది. ఇది ఒక రాష్ట్రానికో, దేశానికో సంబంధించిన సమస్య కాదు. ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థలనే అతలాకుతలం చేస్తున్న సమస్య. ఆర్థిక వ్యవస్థలు చిన్నాభిన్నమైన్న దేశాల ఉనికినే ప్రశ్నిస్తున్న సమస్య. జనాభా తక్కువగా ఉన్న ఒకనాటి కాలంలో ప్రాథమిక విద్యవరకు చదువుకున్నవారికి కూడా జీతం తక్కువైనా వారి స్థాయికి తగ్గ ఉద్యోగం లభించేది. మహిళలు ఉద్యోగం చేయడం కోసం ముందుకు రాని రోజులవి. ఐదవ తరగతి చదివిన వాళ్ళు కూడా వార్డు మెంబర్లుగా, పంచాయితీ బోర్డు ప్రెసిడెంట్లుగా, ఇంకా చిన్నా చితకా ఉద్యోగాలు చేసేవారు. అక్షరం ముక్క రాని వాళ్ళు

### అసమానతలకు మూలకారణం నిరక్షరాస్యత

కూడా ప్రశాంతంగా పల్లెప్రాంతాల్లో ఏదో ఒక పనిచేసుకుంటూ బ్రతికేవారు. నాడు ప్రజా సమస్యలే ఎజెండాగా పార్టీలతో పనిలేకుండా ప్రజలందరినీ, తమ కుటుంబ సభ్యులుగా భావించే పాలకులుండేవారు. మారిన కాలానికనుగుణంగా విద్యకు ఉన్న ప్రాధాన్యతను అందరూ గుర్తించారు. అక్షరాస్యత అనేది మనిషికి అనేక విషయాల్లో అవగాహనపెంచి, ఆర్థిక పటుత్వాన్ని ఆరోగ్యాన్ని, సామాజిక బాధ్యతతోపాటు వారికి ఉపాధి దొరుకుతుందని గ్రహించి గ్రామీణ ప్రాంత ప్రజలు కూడా చదువుపై ఆసక్తి చూపుతున్న సమయంలో విద్యారంగం పట్ల ప్రభుత్వాల చిన్నచూపుతో ప్రైవేటు రంగం వేళ్ళూనుకుని కార్పొరేట్ స్థాయి సౌకర్యాలతోపాటు కళ్ళు తిరిగిపోయే ఫీజులు వసూలుచేస్తూ విద్య ఖరీదైన వస్తువుగా మార్చేసింది. ప్రభుత్వ బడులు సరిగ్గా లేని కారణంగా పేదవాళ్ళకు అందుబాటులో లేని విద్య చాలామందిని నిరక్షరాస్యులుగా మిగిల్చింది. కాలానుగుణంగా విద్యార్థుల, తల్లిదండ్రుల ఆలోచనా విధానాన్ని ఒడిసిపట్టుకుని విద్యారంగాన్ని ఖండఖండాలుగా విభజించి, అనేక రకాలైన కోర్సులను ప్రవేశపెట్టి ఈ కోర్సు చదివితేనే ఫలానే దేశంలో ఈ ఉద్యోగానికి ప్రాధాన్యత ఉందంటూ క్యాంపస్ సెలక్షన్లలోనే విద్యార్థులు ఉద్యోగాలను వెతుకున్నే వీలు కల్పించి ఒక రకంగా ఏ ఉద్యోగం చేయాలో, ఏ సంస్థలో చేస్తే ఎంత జీతం వస్తుందో వారే నిర్ణయించే స్థాయికి కార్పొరేట్ విద్యాసంస్థలు ఎదగగా, ప్రభుత్వ విద్యారంగం కుదేలైపోయింది. నేడు మామూలు డిగ్రీ పట్టా పుచ్చుకున్నవారు, చాలా మంది ఇంజనీరింగ్ చేసిన వారు కూడా నిరుద్యోగులుగా నిరక్షరాస్యులకంటే ఘోరంగా బ్రతుకుతున్నారు. ప్రతి సంవత్సరం లక్షలాదిమంది కోర్సులు పూర్తి చేసుకుని వీరికి ప్లస్ అవుతున్నారు. అంతకు మించి అంటూ ఏదో ఎక్కువ స్కిల్స్ కోరుకుంటున్న సంస్థల్లో ఉద్యోగాలకోసం పోటీ పడలేకపోతున్నారు. పట్టణాలకు వలసవచ్చిన వారి పరిస్థితి ఇలా ఉంటే చాలా గ్రామీణ ప్రాంతాల్లో విద్యా సౌకర్యాలు లేక, చదువుకునే స్తోమత లేక నిరక్షరాస్యతతో యువత నిర్వీర్యమైపోతోంది. వయస్సు పైబడ్డ నిరక్షరాస్యులు కూలి పనిచేయలేక, సంపాదనలేక, పోషించే వారులేక మరణంపాలై బతికే హక్కును కోల్పోతు న్నారు. స్వాతంత్య్రం వచ్చి ఒక తరం మారుతున్నా మన దేశంలోని 145 కోట్ల జనాభాలో 10 శాతం మంది ఇంకా నిరుపేదలుగా ఉండడానికి నిరక్షరాస్యతే ప్రధాన కారణం. కేంద్రంలోను, రాష్ట్రాల్లోను మారుతున్న ప్రభుత్వాలు అంతకు ముందు ప్రభుత్వాల నిర్ణయాలను తిరగదోడి తిరోగమనపు ఆలోచనలతో వాటిని పూర్తిగా రద్దుచేసి తాము మరలా ఓనమాల దగ్గరనుండి మొదలెట్టడం విద్యారంగానికి విద్యార్థులకు పెద్ద రాజకీయ శాపం. మన రాష్ట్రంలో కొత్తగా కొలువైన ప్రభుత్వం పాత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఐ.బి.ఎస్. విదేశీ విద్య సిలబస్ను రద్దు చేసింది. రాష్ట్రంలో దాదాపు వెయ్యి పాఠశాలల్లో సి.బి.ఎస్.ఇ. సిలబస్ రద్దు చేసింది. ఇప్పటి వరకు ఆ కోర్సులపైన ఆశపెట్టుకున్న విద్యార్థుల పరిస్థితి అగమ్యగోచరం. పేద విద్యార్థుల కోసం ప్రకటించిన పథకాలన్నీ లెక్కలు సరిచూసు కుంటున్నాయి. గత ప్రభుత్వం అనేక యాజమాన్య పాఠశాలలకు మంగళం పాడడం, పాఠ్యాంశాల్లో వారికి తోచిన మార్పు తీసుకురావడం చూశాం. విద్యారంగాన్ని కూడా వ్యక్తులు, రాజకీయ పార్టీలు తమ గుప్పిట్లో పెట్టుకోవాలని, ఆరంగంపై తమ ముద్ర ఉండాలనే తాపత్రయంతో విద్య విధానాలే అగమ్యగోచరమైంది. నేటికీ అనేక గిరిజన ప్రాంతాల్లో అక్షరానికి, అభివృద్ధికి, ఆరోగ్యానికి ఆమడ దూరంలో బతుకు తున్న వారున్నారు. విద్య అందుబాటులో లేక నిరక్షరాస్యులు చేసే పని దొరకక ఆకలి, అనారోగ్యం వెంటబడుతుంటే ప్రభుత్వ ఉచితాలకోసం పరుగులు పెడుతున్నారు. ప్రభుత్వాలకు తాత్కాలికంగా సైనా పరిస్థితులు చక్కదిద్దే శక్తిలేక తమ తప్పులన్నీ గత ప్రభుత్వాల మీ నెడుతూ క్రియా శూన్యతతో 2030 లేదా 2040 టార్గెట్లు చూపిస్తూ ఆనాటికి అన్ని రంగాల్లో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తామని అన్ని దేశాల్లోని పాలకులు చెప్పుకుంటారు. బిలో ప్రావర్టీ అంటూ తెల్లకార్డు జారీచేస్తే రాజకీయ చొరవతో అందరూ అందులో జొరబడి హద్దులు చెరిపేస్తారు. ఉచిత లబ్ధి పొందుతుంటారు. పురుషులతో సమానంగా మహిళలు కూడా ఉద్యోగాలకోసం పోటీపడుతున్న ఈ కాలంలో చదువుకున్న వాళ్ళకే ఉద్యోగ కల్పన సరిగా లేకపోతే నిరక్షరాస్యుల గురించి ఆలోచించే వారే లేరు!

# మాదిగల ఉద్యమం మానవత్వ ఉద్యమం

- గొంతు సరిచేసుకుంటున్న మాదిగ జేఏసీ
- దశాబ్దాల సాచివేత ధోరణికి ప్రభుత్వాలపై మాదిగల అప్రకటిత ఎదురుదాడి
- వర్గీకరణ అధ్యయన కమిటీని స్వాగతిస్తున్న మాదిగ సమాజం
- జిల్లాను యూనిట్ గా తీసుకోవాలని సరికొత్త డిమాండ్
- 12 శాతం రిజర్వేషన్ కోసం మేలుకొలుపు యాత్రకు రంగం సిద్ధం
- అన్ని కులాలకు సమన్యాయం మాదిగ పోరాట లక్ష్యం

ధీరన్ కొడారి
8008200664



ఉమ్మడి రిజర్వేషన్లను వర్గీకరించాలంటూ మాదిగల చేస్తున్న పోరాటం సమంజసమేనంటూ, వారిపోరాటంలో న్యాయం ఉందంటూ, రాజ్యాంగం కల్పించిన హక్కులు రాజ్యాంగ ఫలాలు అందరికీ సమంగా అందటమే న్యాయమని రిజర్వేషన్లను వర్గీకరించుకునే హక్కును రాష్ట్రాలకు కల్పిస్తూ భారత అత్యున్నత న్యాయస్థానం ఆగస్టు 1న గొప్ప మానవతా తీర్పును వెలువరించడంతో భారత అత్యున్నత న్యాయస్థానం తీర్పును స్వాగతించిన మాదిగలు పాలక ప్రభుత్వాలపై తమ సుదీర్ఘ పోరాట కాంక్ష అయిన ఎస్సీ వర్గీకరణను సాధించుకునేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావడం కోసం సమాయత్తమవుతున్నారు. మేమెంతో మాకు అంత వాటా దక్కాలని నినదిస్తున్న మాదిగ జేఏసీ వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి సెప్టెంబర్ 19న మాదిగల మేలుకొలుపు యాత్రకు సిద్ధమవుతున్నారు. మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ సాధన కోసం తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలు తిరుగుతూ ఊరువాడ ఏకం చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. అలాగే అన్ని సంఘాలను కూడగట్టే పనిలో ఉన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం కేంద్రంగా తెలంగాణ ఉద్యమానికి ఊపిరులు ఊదిన పిడమర్తి రవి, మరలా ఉస్మానియా విశ్వవిద్యాలయాన్ని కేంద్రంగా చేసుకొని మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ ఉద్యమానికి రంగం సిద్ధం చేస్తున్నారు. ఇందుకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని మాదిగ సంఘాలను ఏకం చేయుటకు సభలు, సమావేశాలు నిర్వహిస్తున్నారు. మాదిగల న్యాయ పోరాటానికి విద్యార్థులు, యువత, మహిళలు, మేధావులు మరియు ప్రజాస్వామ్యవాదులు ముక్తకంఠంతో మద్దతు తెలిపినా, అన్ని రాజకీయ పక్షాలు సంఘీభావం తెలిపినా, అదే రాజకీయ పక్షాల ఏలుబడిలో ఉన్న ప్రభుత్వాలు మాత్రం ఇంతవరకు చిత్తశుద్ధితో వ్యవహరించక పోవడంతో రిజర్వేషన్ల పోరాటంపై రాజకీయ పార్టీల క్రీనీడలో ఎందరో మాదిగ బిడ్డలు అమరులయ్యారు. మరెందరో జైలు జీవితాలను గడిపారు. అయినా పాలకుల తీరులో మార్పు రాలేదు.! కేంద్రంలో అధికారంలోకి వస్తే 100 రోజుల్లో వర్గీకరణ చేపడుతామని మాదిగలను నమ్మబలికి వారి ఓట్లను కొల్లగొట్టి కేంద్రంలో గద్దెనెక్కిన బిజెపి ప్రభుత్వం దేశాన్ని పుష్కరకాలంగా ఏలుతున్నా మాదిగల సమస్యకు పరిష్కారాన్ని చూపలేదు. రాష్ట్రంలో ప్రభుత్వాలు మారుతున్నా మాదిగల పోరాటంపై పాలకులు తమ చిత్తశుద్ధిని చూపే ప్రయత్నం చేయలేదు. మాదిగ పోరాటం తన స్వభావాన్ని మార్చుకొని కాలానుగుణంగా పెరిగిన జనాభా లెక్కల ప్రకారం వర్గీకరణ జరగాలంటూ తన గొంతు సవరించుకొని సరికొత్త నినాదంతో మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ డిమాండ్ చేస్తూ మాదిగ జేఏసీ రూపంలో ముందుకు పోతుంది. ఇక ప్రభుత్వాలు మాదిగల పట్ల ఏ మాత్రం అలసత్వం వహించినా అది ప్రభుత్వాలకు వాటి మనుగడకు పెను సవాలుగా మారనుంది. దేశ చరిత్రలో మొదటిసారిగా ఒక కుల సంఘం (మాదిగల ) నిర్వహించిన బహిరంగ సభకు ప్రధానమంత్రి రావడం పూర్తి మద్దతు ప్రకటించడం పట్ల మాదిగ అమరుల ఆకాంక్షలు నెరవేరనున్నాయని మాదిగ జాతి యావత్తు భావించింది. కానీ అది కార్యరూపం దాల్చడంలో జాప్యం జరుగుతుండటం పట్ల అసహనానికి, ఒకింత అనుమానానికి మాదిగ సమాజం లోనవుతోంది. రాష్ట్ర ప్రభుత్వానికి మాదిగలు స్వపక్షంలోనే విపక్షంలా మారనున్న తరుణంలోనే రాష్ట్ర ప్రభుత్వం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చైర్మన్ గా వర్గీకరణ పై అధ్యయనం కోసం ఒక కమిటీని వేసింది. ప్రభుత్వం ప్రకటించిన వెంటనే కమిటీ చైర్మన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి ని మాదిగ జేఏసీ వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి ఆధ్వర్యంలో కలిసిన మాదిగ సంఘాల నాయకులు కమిటీ నివేదికను త్వరగా ప్రభుత్వానికి అందజేయాలని జిల్లాను యూనిట్ గా తీసుకుని వర్గీకరణ అమలు చేసే అంశాన్ని పరిశీలించాలని డిమాండ్ లను కమిటీ ముందు ఉంచింది. వెను వెంటనే ప్రభుత్వం నియమించిన కమిటీని గుర్తించబోమంటూ ఎస్సీలలోనే మరో వర్గం ఆందోళన చేపట్టింది. ఈ మనుగడ కోసం జరిగే పోరాటం లో ధర్మం గెలుస్తుందా అధర్మం గెలుస్తుందా వేచి చూడాలి. ఇకపోతే చారిత్రక ఆధారాలను పరిశీలిస్తే, సుప్రీంకోర్టు తీర్పును పరికించి చూస్తే ఎస్సీలలో ఉన్న వారంతా నిజానికి ఒకే వర్గం కాదని, భారత అత్యున్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్ర చూడ్, జస్టిస్ మిశ్రా తో కలిసి స్వయంగా రాసిన తీర్పులో పేర్కొనడం గమనార్హం. కులాలను వర్గీకరించడం రాజ్యాంగం లోని 14వ అధికరణలో పేర్కొన్న సమానత్వ హక్కును ఉల్లంఘించినట్లు కాదని అలాగే కొత్తగా ఏదైనా కులాన్ని ఎస్సీలలో చేర్చే హక్కును పార్లమెంట్ కు కల్పించిన 341(2) అధికరణం వర్గీకరణకు వ్యతిరేకం కూడా కాదని, రాష్ట్రాలకు ఆయా కులాల వెనుకబాటును గుర్తించి రిజర్వేషన్ లను వర్గీకరించే అధికారం ఉందని సుప్రీంకోర్టు తన తీర్పులో స్పష్టంగా పేర్కొనడం జరిగింది. నిజమైన సమానత్వాన్ని సాధించడానికి ఉపవర్గీకరణ మార్గం అయినప్పుడు వర్గీకరణ రాజ్యాంగబద్ధమే అవుతుందని కూడా తెలిపింది. ఇవేమీ పట్టనివారు దశాబ్దాలుగా ఉమ్మడి రిజర్వేషన్ ల ఫలాలను యదేచ్ఛగా అనుభవించిన ఎస్సీలలోని మరో కులం వర్గీకరణ జరుగుతే తమ అస్తిత్వానికి భంగం కలుగుతుందనే అపోహలో వర్గీకరణను, సుప్రీంకోర్టు తీర్పును, రాష్ట్ర ప్రభుత్వ వర్గీకరణ అధ్యయన కమిటీని పరిగణలోకి తీసుకోమంటూ వర్గీకరణ అనుకూల అంశాలను తీవ్రంగా ఆక్షేపిస్తూ ఆందోళనకు దిగడం విచారకరం. ఏ ఉద్యమం అయిన అణచివేత,ఆకలి కేకలనుండి మొదలవుతుందనే సత్యాన్ని తమ వాదనలో న్యాయం లేదనే నిజాన్ని వారు గుర్తిస్తే మంచిది. ఎస్సీలలో కులవృత్తి లేని కులాలు రిజర్వేషన్ ఫలాలు అందుకోవడంలో ముందుండగా, కులవృత్తిని జీవనాధారంగా చేసుకుని మునగడ సాగించిన కులాలు వెనుకబడ్డాయి అనేది నిజం. వివిధ ప్రజా సంఘాలు, మేధావులు, ప్రజాస్వామ్యవాదులతో కూడిన సమాజం అంతా వర్గీకరణకు అనుకూలంగా వెన్నుదన్నుగా నిలుస్తుంటే, ఎస్సీలలో మరో బలమైన కులం వర్గీకరణకు వ్యతిరేకంగా ఆందోళనకు దిగడం మంచి పరిణామం కాదు. మాదిగలు గడచిన మూడు దశాబ్దాలుగా రిజర్వేషన్ ఫలాలు అందరికీ దక్కాలని అన్ని కులాల హక్కుల కోసం, సమానత్వ వాటా కోసం కొట్లాడుతుంటే, ఎస్సీలలో మరో కులానికి అన్యాయం ఎలా జరుగుతుంది అనేది శేష ప్రశ్నగా మిగిలింది. మారుతున్న కాలాన్ని బట్టి మాదిగలు (మాదిగ జేఏసీ ) తమ జాతి మనుగడ కోసం ఇతర కులాల హక్కులకు భంగం కలుగకుండా ఉద్యమ స్వభావాన్ని మార్చుకుంటూ కుల గణనను చేపట్టాలని ఎవరి కులం ఎంత ఉంటే వారికి అంత వాటా దక్కాలని రిజర్వేషన్ ల వర్గీకరణ జరిగితే అది జిల్లాను యూనిట్ గా తీసుకుని చేయాలని డిమాండ్ చేస్తున్నారు. అందరికీ సమన్యాయం అనే నినాదంతో ఒక కులం మరో కులాన్ని నిందించుకోకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటూ సరికొత్త ఉద్యమ స్వరూపాన్ని ప్రభుత్వాల ముందు ఉంచబోతున్నారు. ఈ క్రమంలో వర్గీకరణ జరిగితే మా కులానికి అన్యాయం జరుగుతుందని, అది అంబేడ్కర్ ఆలోచన విధానానికి, రాజ్యాంగ మూల సూత్రాలకు విరుద్ధమని ప్రకటనలు చేసే మరో కులం వాదనలో నేతి బీరలో నెయ్యిని వెతికినట్టు వారి వాదనలో నిజం లేదని తేలిపోతోంది.

# ఆర్థిక పతనంలో పాలస్తీనా!

- పాలస్తీనా భూభాగంలో జరిగిన తీవ్ర ఆర్థిక విధ్వంసాన్ని ఐక్యరాజ్యసమితి వాణిజ్య అభివృద్ధి నివేదిక వివరించింది
- చివరి త్రైమాసికంలో జిడిపి 81% క్షీణించింది
- వెస్ట్ బ్యాంక్ భయంకరమైన ఆర్థిక క్షీణతను ఎదుర్కొంటోంది
- తూర్పు జెరూసలేం పాత నగరంలో దాదాపు 80% వ్యాపారాలు పాక్షికంగా లేదా పూర్తిగా కార్యకలాపాలు నిలిపివేసాయి
- ఈ సంఘర్షణ గణనీయమైన ఉద్యోగ నష్టాలకు దారితీసింది

జనక మోహన రావు దుంగ
8247045230

ఆక్రమిత పాలస్తీనా భూభాగంలో జరిగిన తీవ్ర ఆర్థిక విధ్వంసాన్ని ఐక్యరాజ్యసమితి వాణిజ్య అభివృద్ధి (యుయన్ సిటిఎడి) నివేదిక వివరించింది. ఆర్థిక పతనం, పేదరికం, నిరుద్యోగం, ఆర్థికఒత్తిడి, అంతర్జాతీయ జోక్యాల గురించి తెలిపింది.

**గాజాలో ఆర్థిక పతనం:** 7 అక్టోబర్ 2023 హమాస్ దాడుల అనంతరం గాజాలో ఇజ్రాయెల్ సైనికచర్య చేపట్టింది. గతంలో జరిగిన అన్ని సైనిక ఘర్షణల ప్రభావాల కంటే ఈ ఆర్థిక విధ్వంసం అధిగమించింది. గాజా ఆర్థిక కార్యకలాపాలలో గణనీయమైన క్షీణతను చవిచూస్తోంది. 2024 ప్రారంభంలో గాజా వ్యవసాయ రంగం 80% నుండి 96% వరకు క్షీణించింది. నీటిపారుదల వ్యవస్థలు, పశు సంపద, పంట పొలాలు, తోటలు, వ్యవసాయ యంత్రాలు, ఆహారనిల్వ సౌకర్యాలతో సహా ఈ ప్రాంత ఆహార ఉత్పత్తి సామర్థ్యాన్ని కుంగదీసింది. ఇప్పటికే ఉన్న అధికస్థాయి ఆహార అభద్రతను ఇది మరింత దిగజార్చింది. ఈ విధ్వంసం ప్రైవేట్ రంగాన్ని కూడా తీవ్రంగా దెబ్బతీసింది. గాజా ఆర్థిక వ్యవస్థకు కీలకమైన 82% వ్యాపారాలు దెబ్బతిన్నాయి.

**తగ్గిన జిడిపి:** 2023 మొదటి త్రైమాసికంలో 695.9 గా ఉన్న జిడిపి 2024 వచ్చేసరికి 92.2 కి పడిపోయింది. చివరి త్రైమాసికంలో జిడిపి 81% క్షీణించింది. సంవత్సరం మొత్తానికి 22% జిడిపి తగ్గింది. 2024 మధ్య నాటికి గాజా ఆర్థిక వ్యవస్థ 2022 స్థాయిలో ఆరవ వంతు కంటే తక్కువకు తగ్గిపోయింది. విధ్వంసం వెస్ట్ బ్యాంక్, తూర్పు జెరూసలేం వరకు విస్తరించింది. వెస్ట్ బ్యాంక్ భయంకరమైన ఆర్థిక క్షీణతను ఎదుర్కొంటోంది. ఇజ్రాయెల్ తన ఆక్రమిత ప్రాంతాలను విస్తరించింది. భూకబ్జాలు, పాలస్తీనా నిర్మాణాల కూల్చివేత, స్థిరనివాసులపై హింస పెరగడం వంటి అంశాలను ఈ నివేదిక నొక్కిచెప్పింది. తూర్పు జెరూసలేం పాత నగరంలో దాదాపు 80% వ్యాపారాలు పాక్షికంగా లేదా పూర్తిగా కార్యకలాపాలు నిలిపివేసాయి. 2023 మొదటి మూడు త్రైమాసికాలలో వెస్ట్ బ్యాంక్ జిడిపిలో 4% వృద్ధి నమోదు చేయగా, నాల్గవ త్రైమాసికం వచ్చేసరికి 19% తగ్గి మొత్తం వార్షిక జిడిపి 1.9% క్షీణించింది.

**పెరిగిన పేదరికం నిరుద్యోగం:** పేదరికం, నిరుద్యోగం గాజా,వెస్ట్ బ్యాంక్ను తాకింది. ఈ సంఘర్షణ గణనీయమైన ఉద్యోగ నష్టాలకు దారితీసింది. పాలస్తీనా కుటుంబాల ఆర్థికస్థితి తీవ్రంగా దెబ్బతీసింది. సామాజిక కష్టాలను మరింత తీవ్రతరం చేసింది. జనవరి 2024 నాటికి గాజాలో సుమారు 2,01,000 ఉద్యోగాలు పోయాయి. నిరుద్యోగిత రేటు 12.9% నుండి 32%కి పెరిగింది. ఈ ఉద్యోగ నష్టాల ఫలితంగా రోజువారీ కార్మిక ఆదాయ నష్టం 25.5 మిలియన్ల అమెరికన్ డాలర్లుగా ఉంది. 2022 నాటికి పాలస్తీనియన్ జనాభాలో 1.84 మిలియన్ల మంది ఆహార అభద్రతలో ఉన్నారు. అక్టోబర్ 2023కి ముందుగాజా జనాభాలో 80% మంది అంతర్జాతీయ సహాయంపై ఆధారపడి ఉన్నారు. ప్రస్తుతం పేదరికం గాజా మొత్తం జనాభాను ప్రభావితం చేస్తుంది. పేదరికం వెస్ట్ బ్యాంక్లో వేగంగా పెరుగుతోంది. వెస్ట్ బ్యాంక్లో 3,06,000 ఉద్యోగాలు కోల్పోయాయి. వెస్ట్ బ్యాంక్లో 2023లో 14%గా ఉన్న నిరుద్యోగం 2024 నాటికి 35.1% కి పెరిగింది. పాలస్తీనా ప్రభుత్వ ఆర్థిక సామర్థ్యం నెమ్మదించిన జిడిపి కారణంగా క్షీణించింది. 2023లో అంతర్జాతీయ దాతల మద్దతు జిడిపిలో కేవలం 2%కి సమానమైన 358 మిలియన్ల డాలర్ల కనిష్ట స్థాయికి పడిపోయింది. ఈ మొత్తం 2023లో పాలస్తీనా జిడిపిలో 8.1%కి ప్రాతినిధ్యం వహిస్తుంది. ఇది గణనీయమైన బడ్జెట్ లోటుకు దారితీసింది. ఈ ఆర్థిక సవాళ్లు ఉద్యోగుల జీతాలు, ఆరోగ్య సంరక్షణ , విద్య వంటి కీలకమైన ప్రజా సేవలను నిర్వహించడానికి ఆటంకం కలిగించాయి. ఈ పరిస్థితి అప్పుల పెరుగుదలకు కారణమైంది. పేదలకు సామాజిక ఆర్థికబదిలీలు తగ్గాయి. నవంబర్ 2021 నుండి ప్రభుత్వ ఉద్యోగులకు పాక్షిక జీతాలు మాత్రమే చెల్లిస్తున్నారు.

**అంతర్జాతీయ జోక్యం అవసరం:** ఆర్థిక పతనాన్ని ఆపడానికి, మానవతా సంక్షోభాన్ని పరిష్కరించడానికి, శాశ్వత శాంతి అభివృద్ధికి పునాది వేయడానికి అంతర్జాతీయ సమాజ జోక్యం అవసరం. ఆక్రమిత పాలస్తీనా భూభాగం కోసం సమగ్ర పునరుద్ధరణ ప్రణాళికను పరిగణనలోకి తీసుకోవాలి. అంతర్జాతీయ సహాయం మద్దతును పెంచడం, నిలిపివేసిన ఆదాయాల విడుదల, గాజాపై దిగ్బంధనాన్ని ఎత్తివేయడం వంటి తక్షణ చర్యలు అవసరం.

# డెమోలకు పరిమితమైన డెమోక్రసీ



దేశంలోని లేదా రాష్ట్రంలోని మెజారిటీ భాగం ప్రజలతో ఎన్నుకోబడిన ప్రభుత్వాలు ప్రజాస్వామ్యాన్ని ఫరిడవిల్లజేస్తు పాలించేదే డెమోక్రసీ. డెమో అంటే ప్రజలు క్రాటసి అంటే మంచి పాలన. దురదృష్టవశాత్తూ ధనస్వామ్యం, భూస్వామ్యం, అధికార స్వామ్యం, ఇలా రక రకాల కబంధ హస్తాలలో కుదేల్కైన ప్రజాస్వామ్యం నేతిబీరలో నెయ్యి, నీళ్ళు లేని నుయ్యి అయింది. ప్రజలు కూడా అధికారంలో భాగస్వామ్యమే అనే ఇంకితం ఎవ్వరికీ లేదు. అధికారంలోకి వచ్చిన తర్వాత రక రకాల ఆంక్షలతో ప్రజలను, వివిధ రకాల కేసులతో ప్రతిపక్షాలను నిర్వీర్యం చేయడమే. బలవంతునిదే రాజ్యమన్నట్లుగా ప్రలోభాల యెరతో పక్కపార్టీల్లోని ప్రజా ప్రతినిధులను లాక్కోవడం దాన్ని కూడా ప్రజాస్వామ్యమని టి.వి.లలోను, బయట వేదికలెక్కి వాదించడం. అధికారంలో ఉన్నప్పుడు శూన్య హస్తాలు చూపించి ప్రజాభిమానం కోల్పోయి ఓట్లేయరేమోననే శంకతో ఓట్ల కొనుగోలు, లేదా బలవంతపు బెదిరింపుల బ్లాక్మెయిల్ ఓటింగ్తో గెలిచే సరికొత్త స్వామ్యం. .వి.ఎం.ల ప్రోడక్ట్ ఓటింగ్తో ప్రజాస్వామ్య పునాదులు లేని ప్రభుత్వాలు ఏర్పడుతున్నాయనేది కొన్ని పార్టీల అంతర్గత అనుమానం. ఒక వ్యక్తినో లేదా పార్టీనో పార్టీ నాయకుణ్ణో విపరీతంగా అభిమానించి అవతల పార్టీలవాళ్ళతో గొడవలుపడి చొక్కాలు చించుకుని మరీ గెలిపిస్తే రాత్రికి రాత్రే కొత్తరంగు జెండాల ప్రజాస్వామ్యం కలలోకి వచ్చి పొద్దుటే భుజాన కండువా మార్చుకొనే క్రమంలో కార్యకర్తల కన్నీరు ఏరుల్కై పారుతున్న డూప్లెక్ డెమోక్రసీ. ఈ ప్రజాస్వామ్యంతోనే ముడిపడ్డ మరో విషయం వాక్ స్వాతంత్ర్యం. నాయకులు తమకు నచ్చని వారిపై అభిప్రాయాలు వ్యక్తంచేసే క్రమంలో తెలుగు భాషలో ఉన్న బూతు పదాలన్నీ మైకుల్లో జనానికి ప్రజాస్వామ్య ప్రవచనాలుగా వినిపిస్తున్న బూతు స్వామ్యం. ఇక ఇందులో కులస్వామ్యం, మత స్వామ్యం, ఒ.సి.లు, బి.సిలు స్వామ్యాలను చక్కగా ఉపయోగించుకొని ఓటర్ల అంతరంగంలో కనిపించని అంతర్యామిని చొప్పించి అయోధ్య, అమరావతి, అంబేద్కర్, హైడ్రా, లేదా మూడు రాజధానులు ముప్పై జిల్లాలు లాంటి రాష్ట్రానికొక విధమ్కైన ఎజెండా కబుర్లతో కలల సౌధాలను కళ్ళకు కట్టి తాము గట్టెక్కే గెలుపు స్వామ్యం. ఒక వ్యక్తి మాత్రమే కోరుకునేది, లేదా కొందరు, కొన్ని పార్టీల వారు మాత్రమే కోరుకునేది ప్రజాస్వామ్యమని నాయకులంతా ప్రజలకు ప్రజాస్వామ్యాన్ని డెమోగా చూపిస్తున్నారు. ఫెడరల్ వ్యవస్థలో పరిపాలనా సౌలభ్యం కోసం రాజ్యాంగ బద్ధంగా రూపొందించ బడిన ప్రధానమంత్రి, రాష్ట్రపతి, గవర్నర్లు, ముఖ్యమంత్రులు, లేదా మంత్రులు వీరంతా ప్రజాస్వామ్య పరిరక్షకులుగా, ప్రజలకు రక్షకులుగా ప్రమాణం చేసి పొందిన పదవులు సక్రమంగా వినియోగమౌతేనే ఆ పదవుల గౌరవం రెట్టింపు అవుతుంది.కానీ నేటి కాలంలో కొన్ని పదవులకు ప్రాధాన్యత లేకుండా మరికొన్ని అధికారం రాజ్యభోజ్యంగా, తానే సర్వంసహ చక్రవర్తిగా అసంబద్ధ నిర్ణయాలకు కూడా ఆమోద ముద్ర పడాల్సిందే అన్నట్లుగా పరిధులు దాటిన అధికార స్వామ్యం పడగనీడలో ప్రజాస్వామ్యం కుదేల్కై కుంచించుకు పోయింది. మేధావులకే సీట్లివ్వాలన్న ఆలోచన రాజ్యసభ, శాసనమండలి సభ్యుల స్థానాల్లో పాటించడంలేదు. అధికారంలో ఉన్న పార్టీకి కొమ్ముకాసి తమ ఉనికిని కాపాడుకోవడం తప్పనిసరియై సర్దుకుపోతున్న వినయ స్వామ్యం మరోకోణం. పది దాకా జాతీయ పార్టీలు 60 లోపు రాష్ట్ర స్థాయి పార్టీలు, సుమారు మూడు వేలదాకా ఇతరత్రా చిన్నా చితకా పార్టీలున్న భారతదేశం ఇతర దేశాలతో పోలిస్తే మాత్రం తప్పని సరిగా ప్రజాస్వామ్య దేశమనే చెప్పాలి. ఎక్కువ పార్టీలున్న కారణంగా ఒక్కో రాష్ట్రంలో తమ ఇష్టానికి అనుగుణంగా వెంట వెంట పార్టీలు మారడానికి తగినన్ని సిద్ధంగా ఉన్నాయి, కానీ సిద్ధాంతాలే లేవు. తమ స్వయం ప్రతిపత్తిని తాకట్టుపెట్టి ఏ ఎండకా గొడుగు పట్టి ఏదో ఒక జాతీయ పార్టీ కూటమిలో చేరి అధికారం చేతబట్టి అస్తిత్వాన్ని కోల్పోయి అస్తిపంజరంలా మిగులుతున్న పార్టీలు కొన్ని. ముఖ్యంగా అధికారంలో ఉన్న వారు పౌర సమాజానికి, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా రంగాలకు, న్యాయ రక్షణ వ్యవస్థలకు, ప్రభుత్వ అధికార వ్యవస్థలకు, ఎన్నికల నిర్వహణాధికార సంస్థలకు ప్రాధాన్యత నిచ్చి తమ పరిపాలనకు నిష్పాక్షికతను, నిజాయితీని జోడించి ప్రలోభాల పర్వానికి తెరదించేదే అసల్కైన డెమోక్రసీ

జోస్యుల వేణుగోపాల్, 9440436806

# చట్టాన్ని రక్షించవలసిన వారే

చట్టాన్ని రక్షించవలసిన వారే.. చట్టాన్ని ధిక్కరిస్తే ప్రజలను ఎవరూ కాపాడలేరన్న విషయాన్ని కాదంబరి జత్వాన్ని కేసు రుజువు చేసింది. రాజ్యాంగ హక్కులను, చట్ట హక్కులను కాల రాసి విధి నిర్వహణ లోపానికి పాల్పడే అధికారులకు ఇది కనువిప్పు కలిగించే సంఘటన. పాలకులకు ఊడిగం చేస్తూ.. రాజకీయ నాయకులతో కలిసి రాజ్యాంగ హక్కుల ఉల్లంఘన, చట్ట హక్కుల ఉల్లంఘనకు పాల్పడే కొంతమంది ఐపీఎస్ అధికారులకు జత్వాని కేసు ఒక గుణపాఠం. అధికారంలో ఉన్న వారికి తొత్తులుగా మారి.. తాము ఏం చేసినా చెల్లుబాటు అవుతుందని అహంకారంతో రాజకీయ నాయకులతో మిలాఖాతై మాఫియాగా మారిన కొందరు పోలీస్ అధికారులకు కళ్ళు తెరిపించే ఘటన. కాదంబరీ జత్వానీ కేసులో డీజీ స్థాయి అధికారులను సైతం ఉపేక్షించకుండా చట్ట పరిధిలో.. నిబంధనలకు లోబడి ఐపీఎస్ అధికారులపై కూటమి ప్రభుత్వం వేటు వేయడాన్ని రాష్ట్ర ప్రజలు స్వాగతిస్తున్నారు.. ప్రజా సంఘాలు పౌర హక్కుల సంఘాలు హర్షిస్తున్నాయి. నీతి నిజాయితీలు, అంకితభావం, నిబద్ధత కలిగిన ఐపీఎస్ అధికారులను సైతం అవినీతి పరులుగా, ప్రజా భక్షకులుగా మార్చగల శక్తిమంతుడు జగన్మోహన్ రెడ్డి అని మరోసారి రుజువయింది. ఐపీఎస్ అధికారుల సస్పెన్షన్ తోనే ప్రభుత్వం ఆగకుండా.. వారిని చట్ట పరిధిలో విచారణ జరిగేలా చర్యలు తీసుకోవాలి. ఇప్పటికే జత్వాన్ని కేసులో ఎఫ్ఐఆర్ నమోదయింది కాబట్టి తక్షణం పోలీస్ అధికారులను అరెస్టు చేసి విచారణ జరిపించాలి. పాలకుల పట్ల స్వామి భక్తి ప్రదర్శిస్తూ.. రాజకీయ నాయకులతో కలిసి రాజ్యాంగబద్ధ విధి నిర్వహణను మరిచిన కొందరు అధికారుల వల్ల దేశవ్యాప్తంగా ఉన్న ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల పరువును ఈ కేసు దారుణంగా దెబ్బతీసింది. ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల పట్ల నమ్మకం కోల్పోయి ప్రజలు అసహ్యించుకునే పరిస్థితి రావడం సమాజానికి, దేశానికి మంచిది కాదు. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన కాదంబరి జత్వాని కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఐపీఎస్ అధికారుల టెక్నికల్ ఎవిడెన్స్ కాల్ డేటా, టవర్ లోకేషన్ల తో పాటు ఇంకా ఇతర అంశాలపై దర్యాప్తు జరిపించాలి. ఈ కేసులో ఐపీఎస్ అధికారులను కీలుబొమ్మలుగా మార్చిన పొలిటికల్ మాఫియా నిజరూపాన్ని బట్టు బయలు చేయడంతో పాటు ఆనాటి ప్రభుత్వంలోని సూత్రధారులు, పాత్రధారులను అరెస్టు చేసి. చట్టపరంగా విచారణ చేయాలి. సత్వరం శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలి. ఫోర్త్ ఎస్టేట్ గా పిలవబడుతున్న జర్నలిజం విలువలను పెంచేలా సంచలనమైన జత్వాన్ని కేసును ప్రభుత్వం, ప్రజల దృష్టికి తీసుకువచ్చిన మీడియా పాత్ర అభినందనీయం.

ముప్పాళ్ళ సుబ్బారావు.,9397902903

# జాతీయ విపత్తుగా ప్రకటించాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము లో భారీ వర్షాలు, వరదల కారణంగా ఇప్పటి వరకూ జరిగిన అపారనష్టాన్ని భర్తీ చేసి ఆదుకోవడానికి కేంద్రప్రభుత్వం చొరవ చూపాలి . 'బుడమేరు' వాగు వరద నీటి ప్రవాహం విజయవాడ నగరాన్ని ముంచెత్తి జనజీవనాన్ని అస్తవ్యస్తం చేసింది. వేలాది ఇల్లు వరద నీటిలో మునగడం వలన లక్షలాది ప్రజలు బాధితులుగా మిగిలారు. చిన్నపిల్లలు , వృద్ధులు తో సహా వివిధ రకాల అనారోగ్యాలు తో ఉన్న ప్రజలు వరదనీటిలో చాలా కష్టాలు చవిచూసారు. రాష్ట్రవ్యాప్తం గా గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు వలన నదులకు , కాల్వలకు గండ్లు ఏర్పడి లక్షలాది ఎకరాల్లో వ్యవసాయ పంట నీట మునిగింది. రాష్ట్ర ప్రభుత్వం సత్వరం స్పందించి భాదితులను ఆదుకొనేందుకు చర్యలు చేపట్టింది. ప్రభుత్వ అంచనాల ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 2 లక్షల ఎకరాల్లో వివిధ పంటలకు నష్టం వాటిల్లినట్లు తెలిపింది. అలాగే పదుల సంఖ్యలో మరణాలు సంభవించాయి , వేలాది కిలోమీటర్ల మేర రహదారులు కోతకు గురయ్యాయి . వందల సంఖ్యలో చెరువులకు, కాలువలకు గండ్లు ఏర్పడగా వీటి ప్రభావంతో రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 7 లక్షల మంది నష్టపోయారని ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి.అలాగే ఆకస్మిక వరదలతో విద్యుత్ , కమ్యూనికేషన్ ,రవాణా రంగాలకు అపారనష్టం వాటిల్లింది . ఇప్పటికే తీవ్ర ఆర్థిక సంక్షోభంలోవున్న రాష్టానికి అకాల వర్షాలు , వరదలతో కూడిన అతివృష్టి వలన మరిన్ని ఆర్థిక సమస్యలు ఏర్పడ్డాయి . గౌరవ ప్రధాన మంత్రి వారు స్పందించి రాష్టానికి ఏర్పడ్డ ఈ సంక్షోభం నుండి రక్షించి సాధారణ పరిస్థితులు ఏర్పడడానికి పెద్ద ఎత్తున ఆర్థిక సహకారం అందించాలి . నష్ట తీవ్రత దృష్ట్యా ఈ అంశాన్ని " జాతీయ విపత్తు " కోణం లో గుర్తించి రాష్ట్ర పునర్నిర్మాణానికి సహకరించాలి

అప్పన్న గొనప, 9440733620

## కేజ్రీ వాల్ క్రేజీ ఐడియా

ఆప్ అధినేత కేజ్రీవాల్ ఢిల్లీ ముఖ్యమంత్రి గా రాజీనామా చేసి, సహచర మంత్రి ఆతిషి ని ఆ పీఠం పై తాత్కాలికంగా కూర్చోబెట్టడం ఉన్నంతలో తెలివైన ఎత్తుగడ.మద్యం పాలసీ వ్యవహారంలో ఈడీ ,సీబీఐ కేసుల నేపథ్యంలో ఆరు మాసాలు జైల్లో ఉన్నారు.సుప్రీం కోర్టు బెయిల్ పై బయటకు వచ్చారు. కేసు నమోదు అయినప్పుడు గానీ, జైలు లో ఉన్నప్పుడు గానీ ముఖ్యమంత్రి పీఠం వదులు కొని,ప్రజాభిమానం పొందేవరకు ఇటు చూడనని అనలేదు.బెయిల్ వచ్చాక మాత్రమే ఆ అగ్నిపరీక్ష కు సిద్ధం అయ్యారు.ఇప్పుడు ఆయన ముందున్న ఆప్షన్స్ లో ఇదే మెరుగు.ఎందుకంటే ముఖ్యమంత్రి గా కొనసాగినా సుప్రీం ఆదేశాలు ఆయన అధికారాలకు కత్తెర వేసింది.ముఖ్యమంత్రి కార్యాలయానికి వెళ్లరాదని, ఫైళ్లు కదపరాదని సవాలక్ష ఆంక్షలు.ఒకవైపు లెఫ్టినెంట్ గవర్నర్,రెండో వైపు ఆంక్షల పరిధుల్లో ఆయన చేయగలిగేది తక్కువ.వచ్చే ఎన్నికల్లో చెప్పుకోగలిగేది తక్కువ.పోనీ అసెంబ్లీ రద్దు చేసి ఎన్నికలకు వెళ్లామంటే అది ఆయన చేతుల్లో లేదు.రద్దు మాత్రం చెయ్యగలడు గానీ ఎన్నికలకు అనుకున్న టైమ్ లో వెళ్లగలగడం లెఫ్టినెంట్ గవర్నర్ ఇష్టం మీద ఉంటుంది.ఆపై ఎన్నికల కమిషన్ ఇష్టం లో ఉంటుంది.కాబట్టి రాజీనామా చేసి తన భవిష్యత్ ప్రజల చేతిలో పెట్టారు.కాబట్టి ఆయన్ని అన్యాయంగా బలిపశువు చేశారన్న ఉద్వేగం,ఆయన పదవీ త్యాగం ఎన్నికల వరకూ కొనసాగే వీలుంటుంది.ఈలోగా ఢిల్లీ ప్రభుత్వ వైఫల్యాలు ఆయన ఖాతాలో పడవు.అదో లాభం.పాచిక పారుతుందో లేదో అప్పుడే చెప్పలేం.మళ్ళీ ఎన్నికల వేళకి ఆప్ కి మెజారిటీ వచ్చి, అంతవరకూ ముఖ్యమంత్రి గా ఉన్న వ్యక్తి కి పార్టీ విధేయత తప్ప,స్వంత ఎజెండాలు తయారవక పోతే కేజ్రీవాల్ వ్యూహం నెరవేరినట్టే.లేకపోతే ఒక మంచి ఎత్తుగడ తో విఫలయత్నం చేసినట్టే.

డా.డివి.జి. శంకరరావు,
9440836931

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గాని సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society
Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# లాభాల్లో మార్కెట్ సూచీలు

**సెన్సెక్స్ 90, నిఫ్టీ 34 పాయింట్లు చొప్పున లాభం**

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. వడ్డీ రేట్లపై నిర్ణయం తీసుకొనేందుకు అమెరికా ఫెడరల్ రిజర్వ్ సమావేశమైన నేపథ్యంలో ఓ వైపు మదుపర్లు అప్రమత్తత పాటించినప్పటికీ.. అంతర్జాతీయ మార్కెట్లు నుంచి సానుకూల సంకేతాలకు తోడు భారతీ ఎయిర్టెల్, ఎల్అండ్టీ షేర్ల అండతో సూచీలు స్వల్పంగా లాభపడ్డాయి. ఈ క్రమంలోనే సెన్సెక్స్ 83 వేల ఎగువన, నిఫ్టీ 25,400 స్థాయి ఎగువన రికార్డు గరిష్ఠాల వద్ద ముగిశాయి. సెన్సెక్స్ ఉదయం 83,084.63 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 82,988.78) స్వల్ప లాభాల్లో ప్రారంభమైంది. తర్వాత కాసేపు నష్టాల్లోకి జారుకున్నా తిరిగి కోలుకుంది. ఇంట్రాడేలో 82,866.68- 83,152.41 మధ్య చలించిన సూచీ.. చివరికి 90 పాయింట్ల లాభంతో 83,079.66 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 34.80 పాయింట్ల లాభంతో 25,418.55 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 83.75గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో భారతీ ఎయిర్టెల్, ఎన్టీపీసీ, మహీంద్రా అండ్ మహీంద్రా, టైటాన్, ఎల్అండ్టీ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. టాటా మోటార్స్, అదానీ పోర్ట్స్, జేఎస్డబ్ల్యూ స్టీల్, ఐటీసీ, టాటా స్టీల్ షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 72.26 డాలర్లు, బంగారం ఔన్సు ధర 2601.70 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.



## చిన్నారుల కోసం కొత్త
# "హ్యాపీ బౌల్" నూడుల్స్




పాకశాస్త్ర ఆవిష్కరణల స్ఫూర్తితో కొనసాగుతూ, మేగీ హ్యాపీ బౌల్ను ప్రారంభించింది. కొత్త ఉత్పత్తి అట్టా సద్గుణాలతో నోరూరించే రుచిని మిళితం చేస్తుంది మరియు ప్రోటీన్, కాల్షియం, విటమిన్ ఏ మరియు ఫైబర్లకు మూలం. 'యమ్మీ మసాలా' మరియు 'ట్విస్టి టొమాటో' అనే రెండు ఆహ్లాదకరమైన రుచులలో లభ్యమవుతున్న ఈ కొత్త ఆఫర్, కొత్త ఆవిష్కరణల ద్వారా అద్భుతమైన రుచిని అందించడంలో మేగీ నిబద్ధతను ప్రతిబింబిస్తూ, యువకులను ఆహ్లాదపరిచేలా రూపొందించబడింది. కొత్త ఉత్పత్తి గురించి తన ఉత్సాహాన్ని ప్రకటిస్తూ, మిస్టర్. రజత్ జైన్, ఫుడ్స్ బిజినెస్ డైరెక్టర్, నెస్లే ఇండియా ఇలా అన్నారు, "మేగీలో, మేము తయారుచేసే ఆహారం పట్ల మాకు చాలా మక్కువ ఉంది మరియు మేగీ హ్యాపీ బౌల్ మా హృదయాల్లో నిజంగా ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉంది. కుటుంబంలోని ప్రతి ఒక్కరికీ ఇష్టమైన ఉత్పత్తులను రూపొందించే మేగీ వారసత్వాన్ని కొనసాగిస్తామని మరియు వారికి మరిన్ని ఎంపికలను అందిస్తామని ఇది హామీ ఇస్తుంది. మేగీ హ్యాపీ బౌల్ అనేది పిల్లల కోసం మరియు తల్లులకు మేము అందించే ఒక బహుమతి, ప్రతి భోజనంలో ఆనందకరమైన సరళతను అందిస్తోంది". ఆవిష్కరణకు మద్దతుగా, మేగీ ప్రధాన నగరాల్లో ప్రింట్, డిజిటల్, టెలివిజన్ మరియు అవుట్డోర్ అడ్వర్టైజింగ్లతో కూడిన సమగ్రమైన మార్కెటింగ్ వ్యూహాన్ని ప్రారంభించింది. ఫ్యామిలీ టేబుల్స్లో హ్యాపీ బౌల్ను కొత్త ఇష్టమైనదిగా చేయాలనే లక్ష్యంతో ఈ ప్రచారం గొప్ప రుచి మరియు మంచితనాన్ని హైలైట్ చేస్తుంది.

# యమహా ఆర్15 ఎం-ఎంటి-15 వెర్షన్ 2.0




ఇండియా యమహా మోటార్ ప్రై. లిమిటెడ్ దాని థ్రిల్లింగ్ 'ది కాల్ ఆఫ్ ది బ్లూ' బ్రాండ్ ప్రచారంలో భాగంగా 2024 మాన్స్టర్ ఎనర్జీ యమహామోటో జిపి ఎడిషన్ మోడల్లలో సూపర్స్పోర్ట్ ఆర్ 15 ఎం మరియు హైపర్-నేక్డ్ ఎంటా-15 వెర్షన్ 2.0ని పరిచయం చేసింది. మాన్స్టర్ ఎనర్జీ యమహా మోటో జాపా ఎడిషన్ మోడల్ శ్రేణి దేశవ్యాప్తంగా బ్లూ స్క్వేర్ షోరూమ్లలో ప్రత్యేకంగా అందుబాటులో ఉంటుంది. ఆర్15 ఎం మరియు ఎంటి-15 వెర్షన్ 2.0 తాజా మాన్స్టర్ ఎనర్జీ యమహా మోటో జిపిఎడిషన్ ట్యాంక్ ష్రౌడ్స్, ఫ్యూయల్ ట్యాంక్ సైడ్ ప్యానెల్స్పై దాని రేసింగ్ డిఎన్ఏ రేసింగ్ లెగసీని వివరిస్తూ మోటోజీపీ లివరీని ప్రదర్శిస్తుంది. ఈ ప్రత్యేక ఎడిషన్ మోడల్లు, వాటి థొరోబ్రెడ్ డీకాల్స్తో నిండి ఉన్నాయి, వాటి 155 సిసి ఫ్యూయల్-ఇంజెక్ట్, లిక్విడ్ కూల్డ్ ఇంజిన్ల నుండి శక్తివంతమైన పనితీరును అందిస్తాయి, ఇవి గరిష్టంగా 14.2 ఎన్ మరియు గరిష్టంగా 13.5 కిలోవాట్స్ టార్క్ను ఉత్పత్తి చేస్తాయి. ఆర్15 ఎం మరియు ఎంటి-15 వెర్షన్ 2.0 యొక్క ఈ 2024 మాన్స్టర్ ఎనర్జీ యమహా మోటోజిపి పరిమిత ఎడిషన్లు నిజమైన రేసింగ్ లైవరీ మరియు సెగ్మెంట్-లీడింగ్ పెర్ఫార్మెన్స్తో తమ స్వంత ప్రత్యేకమైన ప్రీమియం మోటార్సైకిళ్లను ఆశించే రైడర్లను ఆకర్షిస్తాయి.

# సెకార్బిట్తో 2 మిలియన్ డాలర్లకు సెల్విన్ డీల్

SELLWIN TRADERS LIMITED

అహ్మదాబాద్ : బ్లాక్ చైన్ ఆధారిత టోకనైజేషన్ ప్లాట్ ఫాంను అభివృద్ధి చేయడానికి సెల్విన్ ట్రేడర్స్ లిమిటెడ్, యూఏఈలోని సెకార్బిట్ ఎఫ్ జెడ్ సీఓ 2 మిలియన్ డాలర్ల ప్రాజెక్టు కోసం అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఈ ప్లాట్ ఫాం ఈక్విటీలు, బాండ్లు, వాస్తవ-ప్రపంచ ఆస్తుల టోకనైజేషన్కు అవకాశం కల్పిస్తుంది. ప్రస్తుత ఆర్థిక, బ్లాక్చెయిన్ వ్యవస్థలతో నిరంతరాయ ఇంటిగ్రేషన్, భద్రత, ఎదుగుదలపై ప్రధానంగా దృష్టిసారిస్తుంది. సెల్విన్ ట్రేడర్స్ లిమిటెడ్ వచ్చే 24 నెలల్లో సమగ్ర బ్లాక్ చెయిన్ ఆధారిత టోకనైజేషన్ ప్లాట్ ఫాం అభివృద్ధిని చేపట్టనుంది, ఈ ఆర్డర్ ను సెకార్బిట్ ఎఫ్ జెడ్ సీఓ అందుకుంది. షేర్ హోల్డర్లు, రెగ్యులేటరీ ఆమోదం ఆధారంగా బోనస్ షేర్లను జారీ చేయడం, స్టాక్ విభజనను ఆమోదించడానికి కంపెనీ డైరెక్టర్ల బోర్డు 2024 సెప్టెంబర్ 25న సమావేశం కానుంది. అభివృద్ధి చెందుతున్న కస్టమర్ల అవసరాలను తీర్చడానికి సంభావ్య సినర్జీలు, ఫార్వర్డ్ ఇంటిగ్రేషన్పై దృష్టి సారించే వ్యాపార ప్రతిపాదనను కూడా బోర్డు సమీక్షిస్తుంది. సుగంధ ద్రవ్యాలు, పప్పుధాన్యాలు, గుజ్జు, బియ్యం, టీ, పండ్లు, కూరగాయల వ్యాపారంలో ప్రత్యేకత కలిగిన అగ్రి ఎగుమతి సంస్థ ఎస్డీఎఫ్ ప్రొడక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్తో కూడా కంపెనీ మరో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. 35-40% లాంటి ఆరోగ్యకరమైన మార్జిన్లతో వ్యాపార ఏర్పాట్ల ద్వారా రూ.30 కోట్లకు పైగా ఆదాయం వస్తుందని సెల్విన్ అంచనా వేస్తోంది. ఎంఓయూ కింద, సెల్విన్ ట్రేడర్స్ లిమిటెడ్ వ్యవసాయ ఉత్పత్తులను ఎస్డీఎఫ్ ప్రొడక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్కు సరఫరా చేస్తుంది. ఇది పర్చేజ్ ఆర్డర్ల ఆధారంగా ఈ ఉత్పత్తులను భారతీయ, అంతర్జాతీయ మార్కెట్లకు పంపిణీ చేస్తుంది. భారతీయ సరఫరాదారుల నుంచి కొనుగోలు చేయడానికి ఎస్డీఎఫ్ ప్రొడక్షన్స్ సంస్థకు సెల్విన్ ఆర్థిక సహాయాన్ని అందిస్తుంది. ఇటీవల, ఎస్డీఎఫ్ ప్రొడక్షన్స్ మామిడి గుజ్జు కోసం అనేక ఆర్డర్లను పొందింది, వీటిలో నైన్టీనైన్ ఫుడ్ స్టఫ్ ట్రేడింగ్ ఎల్ఎల్సీ నుంచి 259,500 డాలర్ల ఆర్డర్, షింగ్ ఎగ్జిమ్ జనరల్ ట్రేడింగ్ ఎల్ఎల్సీ నుంచి మొత్తం 130,200 డాలర్ల విలువైన రెండు ఆర్డర్లు, స్ప్రింగ్స్ ఫుడ్స్ ట్రేడింగ్ కంపెనీ ఎల్ఎల్సీ నుంచి అదనపు ఆర్డర్లు ఉన్నాయి.

# సోనీలైవ్ 'బెంచ్ లైఫ్'పై నటి రితికా సింగ్



సోనీ లైవ్ సరికొత్త విడుదల 'బెంచ్ లైఫ్' ఒక ఉద్యోగి కార్పొరేట్ జీవితాన్ని సరికొత్తగా చూపించేందుకు వాగ్దానం చేస్తోంది. ఇది ఏ యాక్టివ్ ప్రాజెక్ట్ లేని ఉద్యోగి బెంచ్గా పిలవబడే ఐటి ప్రపంచంలో అంతగా తెలియని వాస్తవాల కథనాన్ని అందిస్తుంది. బెంచ్లో ఉండటం ఆనందిస్తూ కార్పొరేట్ సంస్కృతి హెచ్చు తగ్గుల గుండా పయనించే హాస్యభరిత స్నేహితుల సమూహాన్ని ఈ కార్యక్రమం ఎంతో ఆసక్తికరంగా పరిచయం చేస్తుంది. ఆకాంక్షలు ఉండే వ్యక్తులు మొదలుకొని దేన్నీ అంతగా పట్టించుకోని వారి వరకు బాలు, మీనాక్షి, ఇషా,రవి ప్రతి ఒక్కరి పాత్ర కూడా తమ క్యారెక్టర్ మార్పు చెందే విధానంతో కథాంశానికి ప్రత్యేకతను తీసుకువస్తుంది.అలాంటి మార్పు మీనాక్షిని కూడా అనుసరిస్తుంది. ఆమె దర్శకురాలు కావాలనుకుంది, కానీ కార్పొరేట్ లూప్లో చిక్కుకుంది. ప్రతిభావంతులైన నటి రితికా సింగ్ ఈ పాత్రను పోషించారు. ఇటీవల తన పాత్ర వెనుక ఉన్న అసలు ప్రేరణను ఆమె వెల్లడించారు. "బెంచ్ లైఫ్లో నా పాత్ర పరివర్తన మా దర్శకురాలు మానసా శర్మ నిజ జీవిత కథ. ఆమె నా ముందు ప్రత్యక్ష ఉదాహరణ. ఆమె సాఫ్ట్వేర్ ఇంజనీర్ నుండి తన స్వంత సిరీస్కి దర్శకత్వం వహించడం చాలా స్ఫూర్తిదాయకంగా ఉంది. మహిళలు తమ కలలను వెంబడించడం, వారి హృదయం వారిని ఎక్కడికి తీసుకువెళుతుందో దానికి పూర్తిగా కట్టుబడి ఉండటం ద్వారా తమ అభిరుచిని సజీవంగా ఉంచుకోవడం నాకు చాలా సంతోషాన్నిస్తుంది. సామాజిక నిబంధనలు, అంచనాలను ధిక్కరించడానికి, నిజంగా వారు ఉండాలనుకుం టున్నట్లుగా ఉండటానికి ఎంతో ధైర్యం కావాలి. బెంచ్ లైఫ్లో ఆ పాత్రను పోషించినందుకు నేను చాలా సంతోషిం చాను" అని అన్నారు.

# గోద్రెజ్ ఆగ్రోవెట్ గ్రాసియాను వాడుతున్న 98% మిరప రైతులు

మిరప పంటల కోసం 98% మిరప రైతులు గ్రాసియాను ఉపయోగించారని, ఇది మిరప పంటలకు సమర్థవంతమైన చీడ పీడల నివారిణి అని గోద్రెజ్ అగ్రోవెట్ లిమిటెడ్ వెల్లడించింది. దక్షిణాదిలోని మిరప మార్కెట్లలో నిర్వహించిన సర్వే ఫలితాలను విడుదల చేస్తూ, 57% మంది రైతులు 15-35 రోజులు మధ్య గ్రాసియాను ఉపయోగించారని కంపెనీ వెల్లడించింది. "మిరప పంటలో 15-25 రోజుల దశలో గ్రాసియా ను పిచికారీ చేస్తే తామర పురుగు ( త్రిప్స్) నుంచి దీర్ఘకాలిక నియంత్రణను అందిస్తుంది, రైతులు గ్రాసియాను ముందుగానే ఉపయోగించడంలో విలువను కనుగొంటున్నట్లు పరిశోధనలు స్పష్టంగా చూపిస్తున్నాయి. అదనంగా, మేము సర్వే చేసిన రైతులలో 71% మంది గత సంవత్సరం 2 సార్లు కంటే ఎక్కువగా గోద్రెజ్ అగ్రోవెట్ వారి గ్రాసియా ను ఉపయోగించారు. గ్రాసియా అనేది రైతులకు అత్యంత ప్రజాదరణ పొందిన మరియు గో-టు-బ్రాండ్ అని ఇది పునరుద్ఘాటిస్తుంది" అని గోద్రెజ్ ఆగ్రోవెట్ క్రాప్ ప్రొటెక్షన్ బిజినెస్ సీఈఓ రాజవేలు ఎన్.కె అన్నారు. గ్రాసియా యొక్క ప్రయోజనాలు కీటకాల నియంత్రణకు మించి విస్తరించింది. ఇది మొత్తం పంట ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.అధిక కాపు మరియు నాణ్యమైన దిగుబడి పొందటానికి ఉపయోగపడుతుంది. గ్రాసియా యొక్క వేగవంతమైన చర్య చీడ పీడలు త్వరగా నియంత్రించటం తో పాటు నాణ్యమైన మిరప దిగుబడికి దోహదం చేస్తుంది. మిరప పంటలకు పెద్ద ముప్పుగా ఉన్న తామర పురుగు ( త్రిప్స్) మరియు లెపిడోప్టెరాన్ కీటకాలను నియంత్రించడంలో గ్రాసియా ప్రభావం ప్రత్యేకంగా చెప్పుకోదగినది. మిరప 15-25 రోజుల దశలో గ్రాసియాను వినియోగించటం వలన తామర పురుగు సంతతిని నిరోధించి దీర్ఘకాలిక రక్షణను అందిస్తుంది. అంతేకాకుండా, గ్రాసియాను మిరప నారు దశలో ఉపయోగించడం వల్ల ఆరోగ్యకరమైన నారు లభిస్తుంది, తద్వారా పంట నిర్వహణ మరింత సమర్థవంతంగా మరియు రైతులకు ఆర్దికంగా ప్రయోజనకరంగా ఉంటుంది. గోద్రెజ్ అగ్రోవెట్ సీఈఓ రాజవేలు ఎన్ కె మాట్లాడుతూ , "గ్రాసియా యొక్క ట్రాన్సామినార్ చర్య ఆకు నమిలే మరియు రసం పీల్చే పురుగులు రెండింటినీ సమర్థవంతంగా నియంత్రిస్తుంది, ఆకుల కింద దాక్కున్న వాటిని కూడా ఇది నిరోధిస్తుంది. ఈ సమగ్ర రక్షణ మిరప మొక్కలు వాటి అభివృద్ధి దశల్లో ఆరోగ్యంగా ఉండేలా చూస్తుంది. అందువల్ల సరైన ఫలితాల కోసం, మేము ఎకరానికి




160 మిల్లీ లీటర్ల గ్రాసియాని 2 సార్లు వినియోగించటం కోసం సిఫార్సు చేస్తున్నాము - మొదట 15-25 రోజుల లోపు తర్వాత 10 రోజుల వ్యవధిలో రెండవ సారి వినియోగించమని సిఫార్సు చేస్తున్నాము" అని అన్నారు. మిరప సీజన్ సమీపిస్తున్న వేళ, చీడ పీడలు లేని మిరపకాయలు, మెరుగైన పంట ఆరోగ్యం మరియు త్రిప్స్ ను సమర్థవంతంగా నియంత్రించటం కోసం గ్రాసియా ను వినియోగించాలి. "మిరప పంటను ఆరోగ్యకరంగా ప్రారంభించండి, గ్రాసియాతో ప్రారంభించండి" అని రైతులను గోద్రెజ్ ఆగ్రోవెట్ ప్రోత్సహిస్తుంది.

# కామన్ సర్వీస్ సెంటర్లతో పిరమల్ ఫైనాన్స్ భాగస్వామి

న్యూఢిల్లీ : పిరమల్ క్యాపిటల్ & హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (పిరమల్ ఫైనాన్స్), పిరమల్ ఎంటర్ప్రైజెస్ లిమిటెడ్ యొక్క పూర్తి యాజమాన్యంలోని అనుబంధ సంస్థ, భారత్ యొక్క రుణ అవసరాలను తీర్చడానికి డిజిటల్ ఇండియా యొక్క కామన్ సర్వీస్ సెంటర్లతో భాగస్వామ్యం కలిగి ఉంది. ఈ సహకారం ద్వారా రూ. 100 కోట్లు సెమీ-అర్బన్ ప్రాంతాల్లో క్రెడిట్ లభ్యతను పెంచడానికి, గృహ మరియు వ్యాపార రుణాలు వంటి అవసరమైన ఆర్థిక ఉత్పత్తులను అందించడానికి ఆగస్టు 2024లో విజయవంతంగా పంపిణీ చేయబడింది. ఎస్సిసి 6 లక్షలకు పైగా కేంద్రాల విస్తృతమైన నెట్వర్క్ను ఉపయోగించుకోవడం ద్వారా, ఈ చొరవ, టైర్ 2 మరియు టైర్ 3 నగరాల్లోని బడ్జెట్ కస్టమర్లకు




మద్దతునివ్వడం, వెనుకబడిన ప్రాంతాల ఆర్థిక అవసరాలను సమర్థవంతంగా పరిష్కరించడం మరియు ఆర్థిక చేరికను ముందుకు తీసుకెళ్లడం లక్ష్యంగా పెట్టుకుంది. పిరమల్ క్యాపిటల్ & హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ జైరామ్ శ్రీధరన్ మాట్లాడుతూ, "క్రెడిట్ను మరింత అందుబాటులోకి తీసుకురావడం ద్వారా భారత్ బడ్జెట్ కస్టమర్లకు సేవలందించడంలో మా నిబద్ధతను ఈ మైలురాయి ప్రతిబింబిస్తుంది. CSC తో మా భాగస్వామ్యం విస్మరించబడిన రంగాలలో అర్థవంతమైన ఆర్థిక అవకాశాలను సృష్టించడానికి అనుమతిస్తుంది. మరిన్ని కుటుంబాలు వారి ఆర్థిక లక్ష్యాలను సాధించడంలో మరియు వారి వృద్ధిలో చిన్న వ్యాపారాలకు మద్దతునిస్తూ ఈ చొరవను మరింత విస్తరించడానికి మేము సంతోషిస్తున్నామన్నారు.


# హైదరాబాద్లో పెద్ద ఫార్మాట్ ఆఫీస్ స్పేస్లదే ఆధిపత్యం: నైట్ ఫ్రాంక్ ఇండియా

Knight Frank

హైదరాబాద్ : నైట్ ఫ్రాంక్ ఇండియా, దేశంలోని ప్రధాన రియల్ ఎస్టేట్ కన్సల్టెన్సీ, పెద్ద కార్యాలయ స్థలాలు (100,000 చదరపు అడుగులు లేదా అంతకంటే ఎక్కువ) H1 2024లో 3.08 మిలియన్ చదరపు అడుగుల లావాదేవీలతో హైదరాబాద్ మొత్తం లావాదేవీలలో 61% కోసం ఏర్పాటు చేయబడింది. ఇది హెచ్1 2023లో 1.47 మిలియన్ చదరపు అడుగులతో పోలిస్తే సంవత్సరానికి 109% వృద్ధిని సూచిస్తుంది. హైదరాబాద్ ఆఫీస్ లీజింగ్ మార్కెట్ 71% ఏటా వృద్ధిని సాధించింది, హెచ్1 2024లో మొత్తం 5.0 ఎంఎన్ చదరపు అడుగుల విస్తీర్ణంలో లావాదేవీలు జరిగాయి. గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్లు మరియు ఫ్లెక్స్ స్పేస్ ఆపరేటర్ల ద్వారా శోషణ పెరగడం ప్రాథమికంగా దీనికి కారణమని చెప్పవచ్చు. నగరంలో పెద్ద కార్యాలయాలకు డిమాండ్ పెరిగింది. 2024 మొదటి అర్ధ భాగంలో, దాదాపు 26% లావాదేవీలు, మొత్తం 1.29 మిలియన్ చదరపు అడుగుల విస్తీర్ణంలో, 50,000 చ.అ.ల నుండి 100,000 చ.అ.ల వరకు మధ్య-పరిమాణ కార్యాలయ స్థలాలలో జరిగాయి. ఈ వర్గం 200% నుండి 3 సంవత్సరాల వృద్ధిని సాధించింది. హెచ్12023లో ఎంఎన్ చదరపు అడుగులు. 50,000 చదరపు అడుగుల కంటే తక్కువ విస్తీర్ణంలో ఉన్న చిన్న కార్యాలయ స్థలాలు, హెచ్1 2024లో 13% లావాదేవీలు జరిగాయి, మొత్తం 0.67 మిలియన్ చ.అ.లు.

# వార్షిక సార్థి అభియాన్ను కొనసాగిస్తున్న మహీంద్రా

పుణె: మహీంద్రా గ్రూప్లో భాగమైన మహీంద్రా ట్రక్ అండ్ బస్ డివిజన్ , డ్రైవర్స్ డే 2024ని పురస్కరించుకుని తమ మహీంద్రా సార్థి అభియాన్ ద్వారా ట్రక్ డ్రైవర్ల కుమార్తెల కోసం స్కాలర్షిప్ పథకాన్ని ప్రకటించింది. ట్రక్ డ్రైవర్ల ప్రతిభావంతులైన కుమార్తెలు, పై చదువులు చదివేందుకు తోడ్పడటం ద్వారా వారి జీవితాల్లో పరివర్తన తెచ్చే దిశగా ఈ ప్రాజెక్టు ద్వారా కొంత సహాయం అందించేందుకు మహీంద్రా కట్టుబడి ఉంది. ఎంపికైన అభ్యర్థులకు గుర్తింపు సర్టిఫికెట్ ఇవ్వడంతోపాటు రూ. 10,000 స్కాలర్షిప్తో సత్కరించే ఇటువంటి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన మొట్టమొదటి కమర్షియల్ వాహనాల తయారీ సంస్థ మహీంద్రా. 2014లో ప్రారంభమైన మహీంద్రా సార్థి అభియాన్ కింద ట్రక్ డ్రైవర్ల కమ్యూనిటీ శ్రేయస్సుకు తోడ్పడే దిశగా మహీంద్రా ట్రక్ అండ్ డివిజన్ చేస్తున్న కృషిలో ఇది మరొక మైలురాయి. పారదర్శకమైన, స్పష్టంగా నిర్వచించబడిన, స్వతంత్ర ప్రక్రియ ద్వారా దేశవ్యాప్తంగా 75 పైచిలుకు ట్రాన్స్పోర్ట్ హబ్లవ్యాప్తంగా




ఈ ప్రోగ్రాం నిర్వహించబడుతుంది. ట్రక్ డ్రైవర్ల కుమార్తెల ఆకాంక్షలకు తోడ్పాటు అందించేందుకు ఉద్దేశించిన ఈ పథకం కింద ఇప్పటివరకు 10,029 మంది ప్రయోజనం పొందారు.

"మహీంద్రా సార్థి అభియాన్ ద్వారా మేము స్కాలర్షిప్లను మాత్రమే అందించడం లేదు, యువ హృదయాల్లో ఆశలు నింపి, వారి ఉజ్వల భవిష్యత్తుకు తలుపులు తెరుస్తున్నాం. ట్రక్ డ్రైవర్ భాగస్వాముల కుమార్తెలకు చదువుకునే అవకాశం కల్పించడం ద్వారా జీవితాల్లో పరివర్తన తెచ్చేందుకు మేము కట్టుబడి ఉన్నాం. వారి భవిష్యత్తుపై ఇన్వెస్ట్ చేయడం ద్వారా సాధికారత కలిగిన మహిళలకు సంబంధించి ఒక తరాన్ని సృష్టించేందుకు దోహదపడుతున్నాం. వారు మన కమ్యూనిటీలు అలాగే ఆర్థిక వ్యవస్థకు గణనీయంగా తోడ్పడగలరు" అని మహీంద్రా అండ్ మహీంద్రా లిమిటెడ్ ప్రెసిడెంట్ (ట్రక్స్, బసెస్, సీఈ, ఏరోస్పేస్ & డిఫెన్స్ బిజినెసెస్), మహీంద్రా గ్రూప్ యొక్క గ్రూప్ ఎగ్జిక్యూటివ్ బోర్డు సభ్యుడు వినోద్ సహాయ్ తెలిపారు

# ట్రేడ్ బ్రిడ్జ్తో కనెక్టివిటీ మరియు వ్యవసాయ సంఘాల కొనుగోల్లు మెరుగు

TradeBridge
B2B AGRI-TECH MARKETPLACE

హైదరాబాద్ ట్రేడ్ బ్రిడ్జ్, అనేది వ్యవసాయ ఉత్పత్తులకు అనగా డ్రై ఫ్రూట్స్/ మసాలా సమల్లు మొదలైన వాటికి ఒక అగ్ర వ్యవసాయ టెక్నాలజీ వేదిక. అది హైదరాబాద్ లో వినియోగదారుని వాడుక ని చాలా ఎక్కువగా జరుగుతూ ఉండడం చూసింది. దాని వల్ల ప్రసాదర్శకమైన అమ్మక పరిష్కారాలు చక్కగా జరుతూ ఉండడం కూడా చూసాము. మొత్తం తెలంగాణా మరియు హైదరాబాద్ ప్రాంతంలో పెద్ద ఎత్తున సుమారు 4500 మంది కొనుగోలుదారులు ఉన్నారు. కొనుగోలుదారులను రైతులు మరియు ప్రాసెసర్లతో నిరాటంకంగా కనెక్ట్ చేయగల ప్లాట్ఫామ్ సామర్థ్యం ఈ వేగవంతమైన వృద్ధికి దారితీసింది. ఇది హైదరాబాద్ వ్యవసాయ పర్యావరణ వ్యవస్థలో వాటాదారులకు ఇష్టమైన ఎంపికగా మారింది.

"హైదరాబాద్ వ్యాసాయ సంఘం యొక్క అద్భుతమైన సమాధానంతో మేము సంతోషంగా ఉన్నాము ," అని ట్రేడ్ బ్రిడ్జ్ యొక్క సహస్థాపకుడు బిలల్ ఖిమిజ్ అన్నారు. "ఈ వేగవంతమైన వినియోగదారు పెరుగుదల వ్యవసాయాన్ని మార్చే సాంకేతిక పరిజ్ఞానం యొక్క శక్తిపై మా నమ్మకాన్ని బలపరుస్తుంది. రైతులు మరియు వ్యాపారులను మెరుగైన మార్కెట్లు మరియు అవకాశాలతో అనుసంధానించే నమ్మకమైన వేదికను అందించడం ద్వారా సాధికారత కల్పించడానికి మేము కట్టుబడి ఉన్నాము." ట్రేడ్ బ్రిడ్జ్ స్థానిక కోపరేటివ్ సంస్థలకు, రైతుల ఉత్పత్తి సంస్థలకు( ఎఫ్ పి వొ) లకు వాబు నిర్ణయించిన రేట్లకు వస్తువులను అమ్మడానికి సహాయం చేస్తుంది. కొనుగోలుదారులు మరియు అమ్మకందారులు ఇద్దరినీ సంతృప్తికరమైన ధరతో ఉంచడానికి పాల్గొనే మధ్యవర్తుల సంఖ్యను తగ్గించడం ఫలితంగా ఇది సాధ్యమవుతుంది, తద్వారా పాల్గొనే వారందరికీ ప్రయోజనం చేకూర్చే స్థిరమైన వ్యవసాయ పర్యావరణ వ్యవస్థను సృష్టించాలని లక్ష్యంగా పెట్టుకుంది.

# బరోడా బిఎన్పి పారిబాస్ లార్జ్ & మిడ్ క్యాప్ ఫండ్ వెల్త్ క్రియేషన్

ముంబై : బరోడా బిఎన్పి పారిబాస్ అసెట్ మేనేజ్మెంట్ కంపెనీ ఈ సెప్టెంబర్లో బరోడా బిఎన్పి పారిబాస్ లార్జ్ %డ% మిడ్ క్యాప్ ఫండ్ 4వ వార్షికోత్సవాన్ని జరుపుకుంటోంది. ప్రారంభం నుండి ఫండ్ దాని బెంచ్మార్క్ను అధిగమిస్తూ, పెట్టుబడిదారుల కోసం చురుగ్గా సంపదను వృద్ధి చేస్తోంది. స్కీమ్ ప్రారంభించినప్పటి నుండి నెలవారీ రూ. 10,000 ఎస్ఐపి విలువ ఆగస్టు 31, 2024 నాటికి రూ. 8.51 లక్షలకు చేరుకుంది. 4-సంవత్సరాల-పాత స్కీమ్ బెంచ్మార్క్ కంటే తక్కువ బీటాను కొనసాగిస్తూ దాని పీర్ గ్రూప్ కేటగిరీ సగటు కంటే ఎక్కువ రాబడిని అందించింది. దీనర్థం, బుల్లిష్ పీరియడ్లలో బెంచ్మార్క్ను అధిగమించేటప్పుడు ఈ స్కీమ్ మార్కెట్ తిరోగమన సమయంలో మెరుగైన ప్రతికూల రక్షణను అందించింది. సిస్టమాటిక్ ఇన్వెస్ట్మెంట్ ప్లాన్ పెట్టుబడిదారులు గత సంవత్సరంలో 53.% మరియు ఫండ్ ప్రారంభించినప్పటి నుండి 32.04% రాబడిని చూశారు. ఈ పథకం వ్యూహాత్మకంగా లార్జ్ క్యాప్ మరియు మిడ్ క్యాప్ స్టాక్లలో కనీసం 35% చొప్పున పెట్టుబడి పెడుతుంది, మిగిలిన నిధులను నగదు మరియు స్మాల్-క్యాప్ ఈక్విటీలలో ఉంచడానికి అవకాశవాదంగా ఉపయోగించుకుంటున్నప్పుడు, స్థాపించబడిన మరియు అభివృద్ధి చెందుతున్న కంపెనీలకు సమతుల్య ఎక్స్పోజర్ను నిర్ధారిస్తుంది. బరోడా బిఎన్పి పారిబాస్ లార్జ్ %డ% మిడ్ క్యాప్ ఫండ్ పెట్టుబడిదారులకు స్థాపించబడిన మరియు అభివృద్ధి చెందుతున్న కంపెనీలకు ఎక్స్పోజర్ను అందిస్తుంది, ఈ కంపెనీలు భవిష్యత్తులో లార్జ్ క్యాప్స్ లేదా నిర్దిష్ట సముచిత మార్కెట్లలో లీడర్లుగా మారగల సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి. 2006 నుండి, దశలవారీగా మార్కెట్ కదలికను చూసిందిబీ కొన్నింటిలో లార్జ్ క్యాప్లు మంచి పనితీరు కనబరిచాయి

Baroda BNP PARIBAS MUTUAL FUND

మరియు మరికొన్నింటిలో మిడ్-క్యాప్లు రాణిస్తున్నాయి.1 మరియు 3-సంవత్సరాల కాలాల్లోని బెంచ్మార్క్తో పోలిస్తే ఫండ్ యొక్క అత్యుత్తమ పనితీరు ఆల్ఫాను రూపొందించడానికి స్టాక్ ఎంపిక కీలకమనే నమ్మకాన్ని బలపరుస్తుంది.

## దక్షిణాదిన యాక్టీవాకు
# 10 మిలియన్లకు పైగా కస్టమర్లు



చెన్నై : దేశంలోని ప్రముఖ ద్విచక్ర వాహన తయారీదారులలో ఒకటైన హోండా మోటార్సైకిల్ & స్కూటర్ ఇండియా తమిళనాడు వంటి రాష్ట్రాలు & కేంద్రపాలిత ప్రాంతాలను కలిగి ఉన్న దేశంలోని శక్తివంతమైన దక్షిణ ప్రాంతంలో ఈ రోజు ఒక ముఖ్యమైన మైలురాయిని ప్రకటించింది. కర్ణాటక, తెలంగాణ, కేరళ, ఆంధ్రప్రదేశ్, పుదుచ్చేరి మరియు అండమాన్ & నికోబార్ దీవులు. హోండా మోటార్సైకిల్ & స్కూటర్ ఇండియా దక్షిణ భారతదేశంలో 10 మిలియన్ యూనిట్లకు పైగా 'యాక్టివా'ని విక్రయించడంలో విశేషమైన ఫీట్ని సాధించింది, దేశం యొక్క అత్యంత ప్రాధాన్యత మరియు ఇష్టమైన స్కూటర్గా తన హోదాను పునరుద్ఘాటించింది. దక్షిణ భారతదేశం అంతటా 1,700కి పైగా టచ్పాయింట్లను కలిగి ఉన్నహోండా మోటార్సైకిల్ & స్కూటర్ ఇండియా బలమైన విక్రయాలు & సేవా నెట్వర్క్ కూడా ఈ ప్రాంతంలోని ప్రతి మూల మరియు మూలకు చేరుకోవడంలో సహాయపడుతుంది. ఈ 10 మిలియన్ల విక్రయాల మైలురాయి డీలర్ భాగస్వాములు & అసోసియేట్ల మద్దతుతో పాటుహోండా మోటార్సైకిల్ & స్కూటర్ ఇండియా కస్టమర్ల అచంచలమైన నమ్మకం కు నిదర్శనం.ఈ మహత్తర సందర్భం గా , హోండా మోటార్సైకిల్ & స్కూటర్ ఇండియా సేల్స్ & మార్కెటింగ్ డైరెక్టర్ యోగేష్ మాథుర్ మాట్లాడుతూ, "దక్షిణ ప్రాంతంలో 10 మిలియన్ యాక్టివా విక్రయాల మార్కును సాధించడం మా కస్టమర్ల విశ్వాసం మరియు విధేయతకు నిదర్శనం. ఇది నిరంతరం ఆవిష్కరణలను కొనసాగించడానికి మరియు అసాధారణమైన విలువను అందించడానికి మా కనికరంలేని ప్రయత్నాలను ప్రతిబింబిస్తుంది. మా కస్టమర్లు మరియు డీలర్ భాగస్వాముల మద్దతు కోసం మేము మా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము మరియు రాబోయే సంవత్సరాల్లో శ్రేష్ఠతను అందించడానికి కట్టుబడి ఉన్నాము. అని అన్నారు.

# వైజాగ్లో అమేజాన్ ఫెస్టివ్ బాక్స్ కాంపైన్ ప్రారంభం




విశాఖపట్నం: దగ సీజన్ ఆరంభమవడంతో అమేజాన్ ఇండియా ఫెస్టివ్ బాక్స్ పేరుతో ప్రచార క్యాంపెయిన్ ను విశాఖపట్నంలో ప్రారంభించింది. ఈ మేరకు నగరంలోని సీఎంఆర్ సెంటర్ లో ఒక బాక్స్ ను అందుబాటులో ఉంచి ప్రజల అవసరాలను తెలుసుకునే ప్రయత్నం ఆరంభించింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అమెజాన్ ఇండియా అవుట్ డోర్స్, కిచెన్ హోం విభాగ డైరెక్టర్ కే. ఎన్. శ్రీకాంత్ మాట్లాడుతూ సెప్టెంబర్ 18 వరకు వైజాగ్ ప్రజల హృదయాలకు సాటిలేని అనుభవాన్ని తెస్తోందన్నారు. కస్టమర్లకు అమేజాన్ వారి రాబోయే గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ సేల్ తో వారిని నిమగ్నం చేస్తూనే "అమేజాన్ ఫెస్టివ్ బాక్స్" అతి పెద్ద ఇన్ స్టలేషన్ తో వేడుక చేస్తోందన్నారు. ఈ విలక్షణమైన యాక్టివేషన్ తో, ప్రేక్షకులు "కోరిక కోరవచ్చు" తమ ప్రియతములకు బహుమతిగా వారు ప్రేమతో ఇవ్వాలని కోరుకున్నది భాగస్వామం చేయవచ్చునని చెప్పారు. ఈ చొరవ వైజాగ్ యొక్క విలక్షణత అమేజాన్ వారి అతి పెద్ద వార్షిక సంబరం యొక్క పరిపూర్ణమైన మిశ్రమం గా అభివర్ణించారు. ఆంధ్రప్రదేశ్ మరియు వైజాగ్ పట్టణంలో హోమ్, కిచెన్, అవుట్ డోర్స్ వ్యాపారంలో రెండంకెల క్యు ఓ క్యు వృద్ధిని కూడా అమేజాన్ డాట్ ఇన్ ప్రకటించిందన్నారు. సౌర ఫలకల కోసం డిమాండ్ లో వృద్ధి 95% క్యు ఓ క్యు గా సుస్థిరమైన జీవనశైలుల దిశగా కస్టమర్ ప్రాధాన్యతలో మార్పును సూచిస్తోందన్నారు.

## జాతీయ స్థాయిలో ఆర్చిడ్ ఏఎంఎస్ విభాగాన్ని
# ప్రారంభించిన ఆర్చిడ్ ఫార్మా

OrchidPharma
A Dhanuka Group Company

న్యూఢిల్లీ : ఆర్%డ%డి మరియు మార్కెటింగ్లో నైపుణ్యం కలిగిన ఔషధ విలువ చైన్ (డిస్కవరీ టు డెలివరీ) , చెన్నైకి చెందిన ప్రముఖ ఫార్మాస్యూటికల్ కంపెనీ, ఆర్చిడ్ ఫార్మా భారతదేశంలో యాంటీమైక్రోబయల్ రెసిస్టెన్స్ (ఏఎంఆర్) యొక్క క్లిష్టమైన సవాలును పరిష్కరించడంలో సహాయం చేయడంపై దృష్టి సారించిన ప్రత్యేక విభాగం, ఆర్చిడ్ ఏఎంఎస్ (యాంటీమైక్రోబయల్ సొల్యూషన్స్) ను ఏర్పాటు చేసినట్లు ప్రకటించింది. వినూత్న ఉత్పత్తులు, సమగ్ర మద్దతు కార్యక్రమాలు మరియు డిజిటల్ పరిష్కారాల ద్వారా భారతదేశంలో మరియు ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న యాంటీమైక్రోబయల్ రెసిస్టెన్స్ (ఏఎంఆర్) ముప్పును పరిష్కరించడం ఈ వ్యూహాత్మక చర్య లక్ష్యం. వినూత్న ఉత్పత్తి అభివృద్ధి, బలమైన మద్దతు కార్యక్రమాలు మరియు అధునాతన డిజిటల్ పరిష్కారాలను కలిగి ఉన్న సమగ్ర విధానం ద్వారా ఏఎంఆర్ ను ఎదుర్కోవడానికి కంపెనీ ప్రయత్నాలకు ఆర్చిడ్ ఏఎంఎస్ నాయకత్వం వహిస్తుంది. ప్రభావవంతమైన యాంటీమైక్రోబయల్ స్టీవార్డ్షిప్ ప్రోగ్రామ్లను (ఏఎంఎస్ పి లు) అమలు చేయడానికి, రాబోయే రెండు మూడు సంవత్సరాలలో 2,500-3,000 ఆసుపత్రులు మరియు ఆరోగ్య సంరక్షణ సంస్థలతో భాగస్వామి కావాలని కొత్త సంస్థ లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ముఖ్యమైన కార్యక్రమంకు గుర్తుగా, కంపెనీ ఆరోగ్య సంరక్షణ నిపుణులు, విధాన రూపకర్తలు మరియు పరిశ్రమ నిపుణుల కోసం ఏఎంఆర్ మరియు యాంటీమైక్రోబయల్ స్టీవార్డ్షిప్ పాత్రపై కీలకమైన చర్చలలో పాల్గొనడానికి ఒక వేదికను అందించడానికి ఉద్దేశించిన సెషన్ల శ్రేణిని నిర్వహిస్తోంది. మొదటి దశలో ఢిల్లీ, ముంబై, బెంగళూరు, చెన్నై, హైదరాబాద్, విశాఖపట్నం, కోయంబత్తూర్, కొచ్చి, తిరువనంతపురం, అహ్మదాబాద్, పూణే, జైపూర్, చండీగఢ్ లలో వీటిని ఆర్చిడ్ ఏఎంఎస్ నిర్వహించనుంది. ఆర్చిడ్ ఫార్మా మేనేజింగ్ డైరెక్టర్ మనీష్ ధనుక మాట్లాడుతూ, "ఏఎంఆర్ ద్వారా ఎదురయ్యే అత్యవసర ప్రజారోగ్య ముప్పును పరిష్కరించడంలో మా నిబద్ధతకు ఆర్చిడ్ ఏఎంఎస్ ప్రారంభం ఒక నిదర్శనం. యాంటీమైక్రోబయాల్స్లో మా నైపుణ్యం మరియు మా యుఎస్ఎఫ్డిఏ-ఆమోదిత తయారీ సామర్థ్యాలను కలపడం ద్వారా, భారతదేశంలో మరియు వెలుపల ఈ ప్రజారోగ్య సంక్షోభాన్ని ఎదుర్కోవడంలో గణనీయమైన ప్రభావాన్ని చూపాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నాము " అని అన్నారు.

# సర్దార్ వల్లభ్?భాయ్ పటేల్?తో బీజేపీకి ఏం సంబంధం లేదు

● టి పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ నిలదీత

● గాంధీభవన్‌లో మహాత్మా గాంధీ విగ్రహానికి ఘన నివాళులు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: సర్దార్ వల్లభ్?భాయ్ పటేల్?తో బీజేపీ పార్టీకి ఎటువంటి సంబంధం లేదని పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలో గానీ, హైదరాబాద్ విలీనంలో కానీ బీజేపీకి ఎలాంటి పాత్ర లేదన్న ఆయన, అప్పటికి బీజేపీ పార్టీనే పుట్టలేదని ఆరోపించారు. తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా గాంధీభవన్‌లో పీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్ మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.
అనంతరం జాతీయ పతాకావిష్కరణ చేశారు. హైదరాబాద్ ప్రజాపాలనలో విలీనమైన సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన దినోత్సవం జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. స్వాతంత్ర్యానంతరం దేశ తొలి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ దేశంలోని అన్ని సంస్థానాలను విలీనం చేయాలని నాటి కేంద్ర హోంమంత్రి, ఆయనకు అత్యంత సన్నిహితులైన సర్దార్ వల్లభ్?భాయ్ పటేల్‌ను కోరినట్లు తెలిపారు. సర్దార్ వల్లభ్?భాయ్ పటేల్ స్వాతంత్ర్య సమరయోధుడు, నాటి ప్రధాని నెహ్రూకు అత్యంత సన్నిహితులని పేర్కొన్నారు. బీజేపీ దేశాన్ని ముక్కలు చేయాలని చూస్తోందని, మతోన్మాదాన్ని రెచ్చగొడుతోందని ఆరోపించారు. హైదరాబాద్ విలీనంలో ఎలాంటి పాత్రలేని బీజేపీ, కాంగ్రెస్ పార్టీకి నీతులు చెప్పాల్సిన అవసరం లేదని విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలకమైన సోనియా గాంధీని, వారి కుటుంబాన్ని కించపరచడం బీఆర్ఎస్ పార్టీ నీతిమాలిన చర్యలకు పరాకాష్ట అని దుయ్యబట్టారు.



# సుప్రీంకోర్టు ఆదేశాలు 'హైడ్రా'కు వర్తించదు

● హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పష్టీకరణ ● బుల్డోజర్ న్యాయం ఆపమన్న సుప్రీం ధర్మాసనం

● ఉత్తరప్రదేశ్ లాంటి రాష్ట్రాల్లోని నేరస్తుల ఇళ్లకు సంబంధించిన తీర్పన్న కమిషనర్



హైదరాబాద్ : బుల్డోజర్ న్యాయాన్ని ఆపాలంటూ సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పందించారు. ఈ ఆదేశాలు హైడ్రాకు వర్తించవని తెలిపారు. ఉత్తరప్రదేశ్‌లాంటి రాష్ట్రాల్లోని నేరస్తులు, నిందితుల ఆస్తుల కూల్చివేతలకు మాత్రమే ఆ ఆదేశాలు వర్తిస్తాయని అన్నారు. చెరువులు, నాలాలు, ప్రభుత్వ ఆస్తులను ఆక్రమించి నిర్మించిన వాటిని మాత్రమే హైడ్రా కూల్చివేస్తుందని స్పష్టం చేశారు. అలాగే నేరస్తులు, నిందితులకు సంబంధించిన ఎలాంటి ఆస్తుల జోలికి హైడ్రా వెళ్లడం లేదని రంగనాథ్ పేర్కొన్నారు. బహిరంగ స్థలాలు, రైల్వే ఆస్తులు, నీటి వనరుల ఆక్రమణల తొలగింపులో తమ ఆదేశాలు వర్తిస్తాయన్న సుప్రీంకోర్టు ఆదేశాలను రంగనాథ్ గుర్తు చేశారు. హైడ్రా కూల్చివేతలపై ఇటీవల పలువురు న్యాయస్థానాలను ఆశ్రయించారన్నారు. హైడ్రా ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా అక్రమంగా కూల్చివేతలు చేస్తుందని, న్యాయం చేయాలంటూ కోర్టును ఆశ్రయించడం చర్చనీయాంశంగా మారింది. ఈ క్రమంలో తాజాగా సుప్రీంకోర్టు ఆదేశాలు రావడంతో స్పందించిన రంగనాథ్ ఆ ఆదేశాలు హైడ్రాకు వర్తించవని ముందస్తుగానే స్పష్టం చేయడం గమనార్హం. హైడ్రా కూల్చివేతలు : హైడ్రా కూల్చివేతల నేపథ్యంలో నిర్మాణదారులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేస్తున్నారు. తమ నిర్మాణాలు ఎఫ్టీఎల్, బఫర్ జోన్లలో లేవని తెలుపుతూ హైకోర్టులో పిటిషన్లు వేస్తున్నారు. ఈ నేపథ్యంలో రంగనాథ్ సుప్రీంకోర్టు తీర్పును తెలిపిన నేపథ్యంలో హైడ్రా వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని సమాచారం. ఇప్పటివరకు హైడ్రా 262 నిర్మాణాలను పడగొట్టి, సుమారు 110 ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుంది. బుల్డోజర్ న్యాయంపై సుప్రీంకోర్టు కీలక ఆదేశం : ముందస్తు అనుమతులు లేకుండా బుల్డోజర్ చర్యలు వద్దని సుప్రీం కోర్టు ఆదేశించింది. వివిధ రాష్ట్రాల్లో అనధికారికంగా జరిపే ఇటువంటి బుల్డోజర్ చర్యలను అక్టోబరు 1వ తేదీ వరకు నిలిపివేయాలని సుప్రీంకోర్టు పేర్కొంది. వచ్చే విచారణ తేదీ వరకు మీ చర్యలను ఆపమని మేం కోరినంత మాత్రాన కొంపలేం మునిగిపోవని జస్టిస్ బి.ఆర్.గవాయ్, కె.వి.విశ్వనాథన్తో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఆక్రమణల తొలగింపు ఆలస్యమవుతున్న ప్రభుత్వ భయాలను న్యాయస్థానం కొట్టిపారేసింది. వివిధ రాష్ట్రాల్లో జరుగుతున్న బుల్డోజర్ చర్యలపై న్యాయస్థానం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. సుప్రీంకోర్టు అనుమతులు లేకుండా ఎలాంటి కూల్చివేతలు చేపట్టవద్దని తేల్చిచెప్పింది. దీనిపై ఎన్నికల కమిషన్కు కూడా నోటీసులు జారీ చేస్తామని చెప్పింది. ఫుట్పాత్, రోడ్ల ఆక్రమణలపై చర్యలు తీసుకోవచ్చని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. రైల్వే లైన్లు, జలవనరుల ఆక్రమణలపై చర్యలు తీసుకోవచ్చని వెల్లడించింది.

# ప్రధానిని యువత ఆదర్శంగా తీసుకోవాలి

● కేంద్ర మంత్రులు జి కిషన్ రెడ్డి, బండి సంజయ్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీని ఆదర్శంగా తీసుకోవాలని కేంద్ర మంత్రులు జి కిషన్ రెడ్డి బండి సంజయ్ కుమార్ లు స్పష్టం చేశారు. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 74వ జన్మదినోత్సవం సందర్భంగా బీజేవైఎం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో కేంద్ర బొగ్గు, గనుల శాఖామంత్రి జి కిషన్ రెడ్డి, కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి వర్యులు బండి సంజయ్ లు పాల్గొన్నారు. అనంతరం తెలంగాణ విమోచన దినోత్సవం నరేంద్ర మోడీ వంద రోజుల పాలనలో కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన పథకాలను పత్రికా విలేకరుల సమావేశంలో పథకాలను తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే టీ నందీశ్వర్ గౌడ్, బిజెపి సీనియర్ నాయకులు డాక్టర్ ప్రకాష్ రెడ్డి, ఎన్ వి సుభాష్, బంగారు శృతి, తదితరులు పాల్గొన్నారు.

# 20 ఎంబీ స్పీడ్ తో ప్రతి ఇంటికి ఇంటర్ నెట్

● రాష్ట్రంలో 3 గ్రామాలను నేట్వర్క్ పైలెట్ ప్రాజెక్ట్ ● ఇప్పటికే 9 వేల గ్రామాలకు ఇవ్వడానికి రంగం సిద్ధం

● ఇంకా 5 వేల గ్రామాల వరకు కనెక్టివిటీ ఇవ్వాల్సిన అవసరం ● ఐటీ మంత్రి శ్రీధర్ బాబు సంచలన ప్రకటన



హైదరాబాద్ : తెలంగాణ గ్రామ ప్రజలకు ఐటీ మంత్రి శ్రీధర్ బాబు శుభవార్త చెప్పారు. కేంద్ర సహకారంతో టీ ఫైబర్ నెట్ల ద్వారా అన్ని గ్రామాలకు 20 ఎంబీ స్పీడ్ తో ఇంటర్ నెట్ ఇచ్చేందుకు నిర్ణయించామని శ్రీధర్ బాబు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సెప్టెంబర్17 ని ప్రజాపాలన దినోత్సవంగా జరుపుతున్నామన్నారు. ఆనాడు గడీల పాలన పై పోరాడారు%ొ% తెలంగాణ ఏర్పడ్డ తర్వాత కూడా తెలంగాణ ప్రజలు గడీల పాలన ని పోగొట్టి మార్పు కోరుకున్నారు.
ఆ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా గత 8 నెలలుగా మేము పని చేస్తున్నామన్నారు. తెలంగాణలో కేంద్ర సహకారంతో అన్ని గ్రామాలకు టీ ఫైబర్ నెట్ల ద్వారా అన్ని గ్రామాలకు 20 ఎంబీ స్పీడ్ తో ఇంటర్ నెట్ ఇవ్వాలని నిర్ణయించామన్నారు. ఇప్పటికే 9 వేల గ్రామాలకు ఇవ్వడానికి రంగం సిద్ధం చేస్తున్నామన్నారు. కేంద్రాన్ని 9 వేల కోట్లు సాయం అడిగాము%ొ% ఇంకా 5 వేల గ్రామాల వరకు కనెక్టివిటీ ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో 3 గ్రామాలను నెట్వర్క్ పైలెట్ ప్రాజెక్ట్ గా తీసుకున్నామన్నారు. సంగారెడ్డి జిల్లా సంగుపేట నారాయణ పేట జిల్లా మద్దూరు పెద్దపల్లి జిల్లా అడవి శ్రీరామ్ పూర్ గ్రామాలను పైలెట్ గ్రామాలుగా ఎంపిక చేసామని తెలిఅపరు.
ఈ సేవల్లో ఇంటర్ నెట్ తో పాటు కేబుల్ టీవీ ప్రసారాలు లభిస్తాయన్నారు. ఆయా గ్రామాల్లో 360 డిగ్రీలు సిసి కెమెరాలు, ఏఐ టెక్నాలజీ వాడతామన్నారు. పైలెట్ గ్రామాల్లో రెండు నెలల పాటు ప్రయోగాత్మకంగా పరిశీలించి డిసెంబర్ లో రాష్ట్రవ్యాప్తంగా విస్తరించే యోచనలో ఉన్నామని అన్నారు. రాజీవ్ గాంధీ విగ్రహం ఎందుకు పెడుతున్నామో నిన్న సీఎం చెప్పారన్నారు. రాజీవ్ గాంధీ కుటుంబం దేశం కోసం త్యాగాలు చేసింది.. రాజీవ్ ప్రాణాలను ఇచ్చారని తెలిపారు. ఆ మహనీయుని విగ్రహం పెడితే ఎందుకు అంత అసూయ.. ఈర్ష్య అని మండిపడ్డారు. అమిత్ షా, మోడీ ల దగ్గర ప్రశంసలు పొందేందుకు బిఆరెస్ రాజీవ్ విగ్రహం విషయంలో రాద్ధాంతం చేస్తున్నారు.. బీజేపీ కి దగ్గరయ్యే ప్రయత్నంలో భాగమే ఇది అని అన్నారు. హైడ్రా అనేది రాష్ట్ర వనరులను కాపాడే వ్యవస్థ ఇతర అంశాలను డైవర్ట్ చేసేది కాదన్నారు. ఆరు గ్యారంటీల అమలు పక్కా పూర్తి చేస్తామన్నారు.

# రాష్ట్రాన్ని ఆదర్శంగా అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యం

● మంత్రి కొండా సురేఖ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన ఆరు గ్యారెంటీలలో రైతు భరోసా ఒకటి. రైతు భరోసా పథకం కోసం ప్రతీఒక్క రైతు ఎదురుచూస్తున్న పరిస్థితి. ఈ క్రమంలో రైతు భరోసాపై మంత్రి కొండా సురేఖ కీలక వ్యాఖ్యలు చేశారు. రైతు భరోసా పథకాన్ని త్వరలోనే అమలు చేస్తామని మంత్రి ప్రకటించారు. మంగళవారం నాడు తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని అమరవీరుల స్థూపానికి పూలమాలలు వేసి మంత్రి నివాళులర్పించారు. ఆపై జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ రాచరిక పాలన నుంచి ప్రజా పాలన నిర్వహించుకుంటున్నామన్నారు. కొమురం భీమ్, దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ, బద్దం ఎల్లా రెడ్డి, కాళోజి నారాయణ రావు, షాయబుల్లా ఖాన్ పోరాట స్ఫూర్తితో ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు చేసుకున్నామన్నారు. సంస్కృతి, సాంప్రదాయం కాపాడుతూ, భిన్నత్వంలో ఏకత్వం సాధించడమే ప్రభుత్వ కర్తవ్యమని స్పష్టం చేశారు. ఆదర్శ రాష్ట్రంగా నిర్మాణం చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందించడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. విద్య, వైద్య రంగానికి ప్రభుత్వం మొదటి ప్రాధ్యానం ఇస్తుందన్నారు. రుణమాఫీ చేసి రైతు సంక్షేమ ప్రభుత్వంగా చరిత్రలోకి ఎక్కిందన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశం కల్పించడానికి పట్టుదలతో ముందుకు సాగుతోందని వెల్లడించారు. అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తామని మంత్రి కొండా సురేఖ వెల్లడించారు. ఈకార్యక్రమంలో మంత్రి కొండా సురేఖతో పాటు కలెక్టర్ ప్రావీణ్య, వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝా పాల్గొన్నారు.

# తప్పుడు ప్రచారాన్ని ఇంకెన్నిసార్లు

● ఇంకెన్ని రోజులు చేస్తారు రేవంత్ రెడ్డి? ● మాజీ మంత్రి హరీష్ రావు మండిపాటు




తెలంగాణ బ్యూరో ప్రతినిధి: రాష్ట్రం అప్పుల పాలైందన్న ముఖ్యమంత్రి వ్యాఖ్యల పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు మాజీ మంత్రి హరీష్ రావు. అబద్దాల పునాదుల మీద ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం, 16వ ఆర్థిక సంఘం ముందు మళ్లీ అవే అబద్దాలను వల్లెవేయడం సిగ్గు చేటు. రాష్ట్ర ప్రతిష్టను, పరపతిని దిగజార్చేలా వ్యవహరించడం దుర్మార్గమన్నారు. రాష్ట్రం దివాళా తీసిందని, ఆర్థిక సమస్యల్లో కొట్టుమిట్టాడుతున్నట్లు స్వయంగా ముఖ్యమంత్రి పదే పదే మాట్లాడటం రాష్ట్ర భవిష్యత్తును ప్రశ్నార్థకం చేయడమే. ఈ వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు. రూ. 6.85 లక్షల కోట్ల అప్పుందనే తప్పుడు ప్రచారాన్ని ఇంకెన్నిసార్లు, ఇంకెన్ని రోజులు చేస్తారు రేవంత్ రెడ్డి? పబ్లిక్ మీటింగుల్లో, ప్రచార సభల్లో, 16వ ఆర్థిక సంఘం ముందు, చివరికి ప్రజాపాలన దినోత్సవం వేదికగా కూడా అదే తొండి వాదన వినిపించడం వల్ల రాష్ట్రానికి వచ్చే ప్రయోజనం ఏముంది? అని ఆయన ప్రశ్నించారు. గత అసెంబ్లీ సమావేశాల్లోనే రాష్ట్ర అప్పుల విషయంలో మీరు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పి కొడుతూ వాస్తవాలు వెల్లడించానని, తొమ్మిదిన్నరేళ్ల బిఆర్ఎస్ పాలనలో అభివృద్ధి, మూలధన పెట్టుబడి, సంక్షేమాల కొరకు నెట్ గా చేసిన అప్పు 4,26,499 కోట్లు మాత్రమే అని అసెంబ్లీ వేదికగా ఆన్ రికార్డ్ వివరించానన్నారు. అంతేకాకుండా తెచ్చిన అప్పులను మూలధనంగా మార్చి, ఎన్ని ఆస్తులు సృష్టించామో, ఎంత సంపద సృష్టించామో లెక్కలతో సహా చెప్పాను. అయినా.. రూ.6.85 లక్షల కోట్ల అప్పు అంటూ, దివాళా తీసింది అంటూ రాష్ట్రానికి శాపం పెట్టడం ఎంత వరకు సమంజసం. దివ్యంగా ఉన్న రాష్ట్రాన్ని దివాళా తీసిందని ప్రచారం చేయడం ముఖ్యమంత్రిగా మీకు తగునా? ఇది పాపం కాదా? కేవలం అప్పుల గురించి మాట్లాడుతారు కానీ 9 ఏండ్ల కాలంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే తలసరి ఆదాయంలో అగ్రస్థానంలో నిలిచిన విషయాన్ని ఎందుకు చెప్పరు. ప్రతి ఇంటికి మిషన్ భగీరథ ద్వారా మంచినీళ్లు అందించిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్న విషయాన్ని ఎందుకు చెప్పరు. తలసరి విద్యుత్ వినియోగంలో తెలంగాణ దేశంలోనే అగ్రస్థానంలో ఉన్న విషయాన్ని ఎందుకు చెప్పరు. అప్పులను మూలధనంగా మార్చి తెలంగాణకు తరగాని ఆస్తిని సృష్టించామన్న విషయాన్ని ఎందుకు చెప్పరు.? రాష్ట్రం దివాళా తీసిందన్న మీ మాటలు విని పెట్టుబడులు పెట్టడానికి ఎవరైనా వస్తారా? రాజకీయ కక్షల కోసం రాష్ట్ర భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తారా? భావి తరాలకు శిక్ష వేస్తారా? విదేశాలకు వెళ్లి ఇక్కడి డొల్ల కంపెనీల్లో బోగస్ పెట్టుబడులు పెట్టినంత సులువు కాదు రాష్ట్ర ప్రతిష్టను కాపాడటం అంటే. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై మీ బాధ్యత లేని వ్యాఖ్యల వల్ల ఇప్పటికే పలు కంపెనీలు ఇతర రాష్ట్రాలకు తరలివెళ్లాయి. మీ అనాలోచిత చర్యల వల్ల రియల్ ఎస్టేట్ కుదేలైంది. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో ఎప్పుడూ అగ్రస్థానంలో ఉండే తెలంగాణ, మీ పాలనలో టాప్ పది స్థానంలో కూడా స్థానం దక్కించుకోలేక పోయింది.దీనికి మీ దివాళాకోరు వ్యాఖ్యలు, చేతగాని తనం కారణం కాదా? రాజకీయ కక్ష సాధింపు కోసం రాష్ట్ర ప్రయోజనాలను సైతం పణంగా పెట్టే గొప్ప ముఖ్యమంత్రిగా చరిత్రలో నిలిచిపోతారు. ష్ట్రాన్ని అభివృద్ధిలో నడపడమంటే చిల్లర మల్లర వ్యాఖ్యలు చేయడం కాదు. ప్రతిపక్షాల మీద నోరు పారేసుకోవడం కాదు.
ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి మీరు. రాష్ట్ర ప్రతిష్టను, గౌరవాన్ని మరింత పెంచే విధంగా వ్యవహరించండి. ఇది మీకే కాదు, రాష్ట్ర భవిష్యత్తుకు కూడా మంచిది. రాష్ట్ర అప్పులపై మీకు అవగాహన కల్పించేందుకు మరోసారి వాస్తవాలను మీకు పంపిస్తున్నాను. చదువుకొని, అధికారులతో సమీక్షించుకోవాలని కోరుతున్నాను. దయచేసి తెలంగాణను అప్పుల రాష్ట్రంగా చిత్రీకరించవద్దని, ప్రతిష్ఠ దిగజార్చవద్దని తెలంగాణ ప్రజల పక్షాన కోరుతున్నట్టు తెలిపారు.

# భారతీయ సంస్కృతిని కాపాడాలి

● హిందూసమాజాన్ని విచ్ఛిన్నం చేయాలనే శక్తులకు సరైన బుద్ధి చెప్పాలి

● సమైక్యంగా జరుపుకునేవే వినాయక ఉత్సవాలు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: భాగ్యనగరంలో గణేష్ శోభాయాత్ర మంగళవారం ఘనంగా జరుగుతోంది. నిమజ్జనానికి తరలి వేళ్లే వినాయక వాహనాల శోభాయాత్రను చూడటానికి భక్తులు భారీగా తరలి వస్తున్నారు. భక్తులు అధిక సంఖ్యలో తరలి రావడంతో ట్రాఫిక్ జాం నెలకొంది. హుస్సేన్ సాగర్‌లో నిమజ్జనం జరుగుతుండటంతో తెలంగాణ ప్రభుత్వం భారీ బందోబస్తు ఏర్పాట్లు చేసింది. అయితే ఈ యాత్రలో హర్యాన గవర్నర్ బండారు దత్తాత్రేయ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో బండారు దత్తాత్రేయ మాట్లాడారు. హిందూ సమాజాన్ని విచ్ఛిన్నం చేయాలనే శక్తులకు సరైన బుద్ధి చెప్పాలని బండారు దత్తాత్రేయ హెచ్చరించారు. మంగళవారం అనంత చతుర్దశి.. మరోవైపు తెలంగాణ విమోచన దినోత్సవం. 1948 అనంత చతుర్దశి రోజు హైదరాబాద్‌కు విమోచనం లభించింది. నిజాం కబంధహస్తాల నుంచి రాష్ట్రానికి విమోచనం జరిగింది. తెలంగాణ విమోచనం జరిగిన రోజు కూడా ఇదే ఆనందం ప్రజల్లో ఉంది. ఈరోజు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినం. మోదీ భారత దేశాన్ని మరింత ముందుకు నడిపే శక్తిని ఆ భగవంతుడు ఇవ్వాలి. విశ్వకర్మ జయంతి ఇదే రోజు. చాలా మంచి రోజు. సమాజంలో అందరినీ సమైక్యంగా కలుపుకునేవే గణేష్ ఉత్సవాలు. కులం, మతం, భాషా. ప్రాంతం అనే తేడా చూడకుండా మనమంతా ఒక్కటే అనే భావన ఉంటుంది" అని బండారు దత్తాత్రేయ పేర్కొన్నారు. గణేష్ ఉత్సవాల్లో పాల్గొన్నా వేలాదిమందిని చూస్తుంటే ఆనందంగా ఉంది. మహిళలు, పిల్లలు భారతీయ సంస్కృతి సంప్రదాయాలను కాపాడుతున్నారు. భాగ్యనగరంలో గణేష్ నిమజ్జనం కార్యక్రమం చాలా వైభవంగా జరుగుతోంది. మన సంస్కృతి సంప్రదాయాల్లో మహిళలను గౌరవిస్తాం. రాష్ట్ర ప్రభుత్వ భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి గణేష్ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నాయి. నేను హర్యానా గవర్నర్‌నే కాదు.. అంతకు ముందు భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి కార్యకర్తను. 1981 నుంచి నేను ఈ భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి కార్యక్రమాల్లో పాల్గొంటున్నాను" అని బండారు దత్తాత్రేయ వెల్లడించారు.

# ములుగులో తొలి కంటెయినర్ పాఠశాల

● ప్రారంభించిన మంత్రి సీతక్క



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రాష్ట్రంలో తొలి కంటెయినర్ స్కూల్ అందుబాటులోకి రానుంది. తొలిసారిగా మలుగు జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతంలో ప్రభుత్వ స్కూల్‌ను కంటెయినర్‌లో ఏర్పాటు చేశారు. ఈ పాఠశాలను పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి డాక్టర్ ధనసరి ఆనసూయ సీతక్క మంగళవారం నాడు ప్రారంభించారు. ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలోని కాంతనపల్లి అటవీ ప్రాంతంలో బంగారుపల్లి ఆవాస గ్రామం ఉంది. ప్రస్తుతం గుడిసెలో నడుస్తున్న పాఠశాల శిధిలావస్తకు చేరుకుంది. అటవి ప్రాంతం కావడంతో కొత్త పాఠశాల భవన నిర్మాణానికి అటవీ అధికారులు అనుమతులివ్వలేదు. దీంతో ఇక్కడ కంటెయినర్ పాఠశాల ఏర్పాటుకు మంత్రి సీతక్క శ్రీకారం చుట్టారు. ములుగు నియోజకవర్గంలోని తాడ్వాయ్ మండలంలో కంటెయినర్ ఆసుపత్రిని మంత్రి సీతక్క అందుబాటులోకి తేవడంతో స్థానిక ప్రజలకు వైద్య సేవలు అందుతున్నాయి. అదే కోవలో ఇప్పుడు కంటెయినర్ పాఠశాలను ప్రారంభిస్తున్నారు. ఈ కంటెయినర్ పాఠశాల 25 అడుగుల వెడల్పు, 25 అడుగుల పొడవు ఉంటుంది. ఇందులో ఇద్దరు టీచర్లు పనిచేస్తుండగా..వారితో పాటు విద్యార్థులు సౌకర్యవంతంగా కూర్చునే విధంగా కంటెయినర్ పాఠశాలను అందుబాటులోకి తెచ్చారు. అటవీ ప్రాంతంతో నిబంధనలు సడలించాలి– సీతక్క స్థానిక ప్రజల అభివృద్ధి కోసం అటవీ నిబంధనలు సరళతరం చేయాలని మంత్రి సీతక్క కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. ఏజేన్సీ ఆవాస గ్రామాల్లో నివసిస్తున్న ప్రజలకు మౌళిక సదుపాయలను కల్పించేందుకు అనుగుణంగా అటవీ చట్టంలో మార్పులు చేయాలని కోరారు. తాగు నీటి కి అవసరమైన పైపులు, విద్యుత్ లైన్లు, రహదారులు, ప్రభుత్వ భవనాలు నిర్మించేందుకు అటవీ నిబంధనలు ఆటకంగా మారాయని పేర్కొన్నారు. మైనింగ్, ఇతర కార్యకలాపాల కోసం నిబంధనలను సరళతరం చేస్తున్న కేంద్రం%ొ%ప్రజల అభివృద్ధి కోసం నిబంధనలను సడలించకపోవడం శోచనీయమన్నారు. అటవి ప్రాంతాల్లో ఉన్న ఎస్టీ ఆవాసాలకు తాగు నీటిని సరఫరా చేసేందుకు సోలార్ విద్యుత్ ను వినియోగించాల్సి వస్తుందన్నారు. కనీసం విద్య, వైద్య సేవలు ఆదివాసీలకు అందేలా అటవీ చట్టంలో తగిన మార్పులు చేయాలని కేంద్రానికి మంత్రి సీతక్క విజ్ఞప్తి చేశారు

# గణేష్ నిమజ్జనంలో సీఎం రేవంత్ మనుమడి తీన్మార్ స్టెప్పులు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: హైదరాబాద్‌లో గణేష్ నిమజ్జనం వేడుకలు వైభవంగా సాగుతున్నాయి. సోమవారం రాత్రి సీఎం రేవంత్ రెడ్డి నివాసంలో గణేష్ నిమజ్జనం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఎం మనవడు రేయాన్స్ రెడ్డి తన తీన్మార్ స్టెప్పులతో సందడి చేశారు. బుడిబుడి అడుగులతో ముద్దు ముద్దుగా డప్పుచప్పుళ్లకు అనుగుణంగా చిన్నారి వేసిన డ్యాన్స్ చూసి.. తాత రేవంత్ మురిసిపోయారు. సీఎం సతీమణి, కూతురు చప్పట్లు కొడుతూ రేయాన్స్‌ను ఉత్సాహపరిచారు. దీనికి సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. అటు, ట్యాంక్ బండ్‌పై నిమజ్జన ప్రక్రియను సీఎం రేవంత్ రెడ్డి పరిశీలించారు. క్రేన్ డ్రైవర్స్, ఇతర సిబ్బంది అప్పుడప్పుడు విశ్రాంతి తీసుకునేందుకు ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. మూడు షిఫ్టుల్లో డ్రైవర్స్, సిబ్బందికి విధులు కేటాయించేలా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. మరోవైపు, భాగ్యనగరంలో గణేష్ నిమజ్జనం వేడుకలు కోలాహలంగా సాగుతున్నాయి. ఖైరతాబాద్ మహాగణపతి శోభాయాత్ర ప్రారంభమైంది. గణేశునికి హారతి ఇచ్చిన కమిటీ సభ్యులు వేడుకను ప్రారంభించారు. టెలిఫోన్ భవన్, తెలుగుతల్లి ఫ్లైఓవర్ మీదుగా శోభాయాత్ర హుస్సేన్ సాగర్ చేరుకుంటుంది. మంగళవారం మధ్యాహ్నానికి మహాగణపతి నిమజ్జనం పూర్తి చేయనున్నారు. భక్తుల కోలాహలం, జయ జయ ధ్వానాల మధ్య శోభాయాత్ర సాగుతోంది. అటు, బాలాపూర్ గణేశుని శోభాయాత్ర సైతం ప్రారంభమైంది. అంతకు ముందు నిర్వహించిన వేలంలో బాలాపూర్ గణపతి లడ్డూ మరోసారి రికార్డు ధర పలికింది. ప్రతి సంవత్సరం కొత్త రికార్డులు సృష్టించుకొని పైపైకి వెళ్తోంది బాలాపూర్ గణేష్ లడ్డూ. గతేడాది 27 లక్షలకు లడ్డూ వేలంలో అమ్ముడుపోగా.. ఈసారి కూడా దాసరి కొలను శంకర్‌రెడ్డి రూ.30 లక్షల ఒక వెయ్యికి లడ్డూను సొంతం చేసుకున్నారు.

## ఎస్ఈసీగా రిటైర్డ్ ఐఏఎస్ అధికారిణి రాణి కుముదిని



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రిటైర్డ్ ఐఏఎస్ అధికారిణి రాణి కుముదిని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ (ఎస్ఈసీ)గా నియమితులయ్యారు. ఈ మేరకు గవర్నర్ జిష్టుదేవ్ వర్మ ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటి వరకు పార్థసారధి ఆ పదవిలో కొనసాగారు. ఆయన పదవీ కాలం ఇటీవలే ముగియడంతో ప్రభుత్వం రాణి కుముదిని నియమించింది. 1988 బ్యాచ్‌కి చెందిన కుముదిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో వివిధ హోదాల్లో పనిచేశారు. కేంద్ర సర్వీసుల అనంతరం తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు. 2023 ఎన్నికలకు ముందు ఆమె పదవీ విరమణ చేశారు. ఎస్ఈసీగా పార్థసారధి పదవీకాలం ఈ నెల ఎనిమిదో తేదీతో ముగిసింది. ఫలితంగా, కాంగ్రెస్ ప్రభుత్వం రాణి కుముదిని ఎస్ ఈ సి నియమించింది. ఈ మేరకు గవర్నర్ జిష్టుదేవ్ వర్మ ఉత్తర్వులు జారీ చేశారు. ఆమె మూడేళ్లపాటు ఎస్ఈసీగా కొనసాగుతారని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కొత్త ఎస్ఈసీ నియామకానికి ప్రాధాన్యం ఏర్పడింది. మరోవైపు రాష్ట్ర విజిలెన్స్ కమిషనర్‌గా రిటైర్డ్ ఐఏఎస్ ఎంజీ గోపాల్‌ను ప్రభుత్వం నియమించింది. 1983 బ్యాచ్‌కు చెందిన గోపాల్ యూనియన్ రాష్ట్రం, తెలంగాణ రాష్ట్రంలో వివిధ హోదాల్లో పనిచేశారు. ప్రస్తుతం ఆయనను రాష్ట్ర విజిలెన్స్ కమిషనర్‌గా మూడేళ్లపాటు నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.

## దేశంలోనే చరిత్ర సృష్టించిన రిచ్మండ్ విల్లాస్

# గణనాథుడు లడ్డు వేలం

● 1.87 కోట్ల రూపాయలకు దక్కించుకున్న గ్రూప్ సభ్యులు

● చదువుకునే పేద విద్యార్థులకు సహకారం అందిస్తామన్నేష్ సేవా సమితి

గండిపేట మేజర్ న్యూస్ : ఏక్కడ లేని విధంగా రికార్డ్ స్థాయిలో 1.87 కోట్ల రూపాయలకు గణనాథుడి లడ్డు వేలంపాటలో పోవడంతో అందరి చూపు బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పై పడింది. బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పి ఎన్ టి కాలనీ కి చెందిన కీర్తి రిచ్మండ్ విల్లాస్ లో గణేష్ నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా జరిగాయి. వినాయక నిమర్జనానికి ముందు నిర్వహించిన లడ్డు వేలం పాటలో లడ్డు ధర 1 కోటి 87 లక్షల రూపాయల పలికింది. గత సంవత్సరం కీర్తి రిచ్మండ్ విల్లాస్ లో గణపతి లడ్డు ప్రసాదం 1 కోటి 26 లక్షల రూపాయల పలకగా ఈ సంవత్సరం ఆ రికార్డును కూడా బ్రేక్ చేసింది...వందమంది సభ్యులు వేలం పాటలో పాల్గొనగా నాలుగు గ్రూపులలో 25 మంది సభ్యులు పాల్గొన్నారు... ఒక గ్రూపుకి చెందిన 25 మంది సభ్యులు లడ్డు కైవసం చేసుకున్నారు.... గత సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా లడ్డు కైవసం చేసుకున్న సభ్యులు ఆ డబ్బులను ట్రస్ట్ కు అందజేసి పేద ప్రజలకు, ప్రభుత్వ హాస్టలలో చదువుకునే పేద విద్యార్థులకు సహకారం అందిస్తామని తెలిపారు...



# 140 సంవత్సరాల సురభి



అందరూ సింగిల్ టేక్ ఆర్టిస్టులే - ఎలాంటి రీటేక్స్, కట్స్ ఉండని తీరు

**140 ఏళ్ల చరిత్ర గల సురభి నాటక మండలి తెలుగు ప్రజలకు సుపరిచితమే. నాటకమే తమ బతుకు దెరువుగా భావించే సురభి కుటుంబం తమ పూర్వీకులు అందించిన ఈ కళా రూపాన్ని కొనసాగించేందుకు సమిష్టిగా కృషి చేస్తున్నారు. మన సంస్కృతీ సంప్రదాయంలో భాగమైన సురభి నాటక కళను మనం బతికించుకోవాలి!. సురభి కళాకారులను ఆదరించి, ప్రోత్సహించాలి!! మరిన్ని వివరాలలోకి వెళితే...**



సురభి కళాకారులు చేసే నాటకాలలో కట్స్, రీ–టేక్స్ ఉండవు. ఎంత క్లిష్టమైన డైలాగులు అయినా, సింగిల్ టేక్‌లోనే చెబుతారు. చుట్టూ పందిరి, లైవ్ సౌండ్ & విజువల్ ఎఫెక్ట్స్, ఒకే వేదికపై విభిన్న రకాల పాత్రలతో కళాకారులు చేసే సురభి నాటకాలు ప్రేక్షకులను ఆశ్చర్యానికి గురిచేస్తుం ది. సురభి నాటక మండలి మన రెండు తెలుగు రాష్ట్రాలలోనే అతిపెద్ద ట్రెడిషన్సల్ థియేటర్ గ్రూపుగా రికార్డు సృష్టించింది. పౌరాణికాలతో పాటు సాహిత్య అంశాలు, బ్లాక్ అండ్ వైట్ సిని మాలలోని సన్నివేశాలు, సామాజిక అంశాలపై సురభి కళాకారులు తమ నాటకాలను ప్రదర్శిస్తారు. పూర్వం ఊరి జాతరలలో లేదా ప్రత్యేక సందర్భాల్లో సురభి నాటకం వేయించేందుకు పిలిచి నప్పుడు, ఊళ్లకు ఊళ్లు ఎడ్ల బండ్లు కట్టి చేరేవారు. కానీ కాల క్రమేణా సురభి నాటకాలకు ప్రేక్షక ఆదరణ తగ్గుతూ వస్తోంది. ఈ పరిస్థితులను చక్కదిద్దేందుకు తమ వంతు కృషి చేస్తున్నారు సురభి డ్రామా థియేటర్ సభ్యులు.



## కడప జిల్లాలోని 'సురభి' గ్రామంలో

ప్రపంచ ప్రఖ్యాత సురభి నాటక సమాజం 1885 లో కడప జిల్లాలోని 'సురభి' గ్రామంలో కీచకవధ నాటక ప్రదర్శనతో మొదలయ్యింది. ఈ సమాజ వ్యవస్థా పకుడు వనారస గోవిందరావు. వనారస సోదరులు వనారస గోవిందరావు మరియు వనారస చిన్నరామయ్య కలిసి కడప జిల్లా చక్రాయపేట మండలములోని సురభిరెడ్డివారిపల్లెలో శ్రీ శారదా వినోదిని నాటక సభను ప్రారం భించారు. సురభిలో ప్రారంభమైన ఈ నాటక సభ కాలక్రమేణా సురభి నాటక సంఘంగా ప్రసిద్ధి చెందినది.

రంగస్థలముపై స్త్రీ పాత్రలను స్త్రీలచే ధరింపచేసిన తొలి నాటక బృందం ఏదంటే అది కేవలం సురభి నాటక సమాజమే. నాటకంలోని పాత్రధారులందరూ ఒకే కుటుంబములోని సభ్యులవడం చేత స్త్రీలకు చెడ్డపేరు వస్తుందనే భయము ఉండేది కాదు. బృందములోని సభ్యులకు రంగస్థలమే జీవితముగా సాగేది. ఊరూరూ తిరుగుతూపల్లె పల్లెనా నాటకాలతో జనాలను రంజింపజేసేవారు.

సురభి కుటంబంలో అందరూ కళాకారులే అప్పుడే పుట్టిన బిడ్డతో కూడా నాటకంలో నటింపజేయడం కేవలం 'సురభి' సమాజానికే దక్కింది. ఒకానొక సందర్భంలో సురభివారి నాటకం రసపట్టులో ఉండగా అందులో నటించే ఓ స్త్రీ పాత్రధారిణికి నొప్పులు రావడంతో అక్కడే స్టేజిమీదనే ప్రసవించిందట,ఆ స్టేజి మీద పుట్టిన ఆ బిడ్డే తర్వాత సురభి కమలాభాయిగా పేరుప్రఖ్యాతులు తెచ్చుకుని తెలుగు చిత్రసీమకు సంబంధించిన తొలితరం హీరోయి–న్‌గా ఖ్యాతిగడించింది.

## కరోనా కాలంలో ఆన్‌లైన్ ప్రదర్శనలు

కరోనా ప్యాండమిక్ కారణంగా స్టేజి మీద ప్రత్యక్ష ప్రదర్శనలు సాధ్యం కాకపోవడంతో, సురభి నాటకాలను ఆన్లైన్ ద్వారా ప్రజల మధ్యకు తీసుకురావడం జరిగింది. "కరోనా సమయంలో ఆన్‌లైన్ ప్రదర్శనలు చేయడం ఒక కొత్త సవాలుగా నిలిచింది. కానీ, ఈ ప్రాచీన కళా రూపాన్ని ఇలా ప్రదర్శించడం ద్వారా మేము మరిన్ని ప్రేక్షకులను చేరుకోవడం జరిగింది. మా తెలుగు NRI ల సహకారంతో Zoom వేదికలపై ప్రదర్శనలు ఇచ్చాం," అని జయానంద్ తెలిపారు.

## త్వరితగతిన విస్తరించి

స్థాపించిన కొద్దిరోజులలోనే సురభి–సమాజం త్వరితగతిన విస్తరించి 50 వేర్వేరు బృందములుగా వృద్ధిచెందింది. ప్రతి బృందము దాదాపు 30 మందికి పైగా సభ్యులతో స్వయము సమృద్ధిగా ఉండేవి. వారి బృందానికి సంబంధించిన ఆదాయవనరులను అవే సమకూర్చుకునేవి. అందరూ కుటుంబ సభ్యులే కావడం వలన జీతభత్యాల విషయంలో ఏ మనస్పర్థలూ ఉండేవి కావు. వనారస గోవిందరావుకు ముగ్గురు కుమారులు పదిమంది కుమార్తెలు. వీరి కుటుంబము వృద్ధిచెందిన కొద్దీ బృందములు కూడా అదే స్థాయిలో వ్యాపించినాయి. సినిమా, టీవీల ఆగమనంతో 1974 కల్లా బృందముల సంఖ్య 16కు క్షీణించాయి. 1982 నాటికి కేవలము నాలుగు నాటక బృందాలు మాత్రమే మనుగడలో ఉన్నాయి. ప్రస్తుతము ఆంధ్రదేశములో సురభి నాటక కళాసంఘం ఆధ్వర్యములో ఐదు నాటక బృందములు పనిచేస్తున్నాయి.

వీటిలో అన్నింటికంటే పెద్దదైన శ్రీ వెంకటేశ్వర నాట్యమండలి 1937 లో గోవిందరావు ఐదవ కూతురు సుభద్రమ్మ మరియు ఆమె భర్త ఆర్.వెంకట్రావుచే స్థాపించబడినది. ప్రస్తుతము ఆ బృందములో వీరి కుమారులు భోజరాజు, బాబ్జి మరియు గణపతిరావులు మరియు వారి కుటుం బములు అంతా కలిపి 62 మంది సభ్యులు ఉన్నారు.

'సురభి' నాటకాలలో అత్యంత ప్రజాదరణ పొందిన నాటకం మాయాబజార్. అభిమన్యుడు, శశి రేఖ వివాహానికి ఘటోత్కచుడు అనే రాక్షసుడు (భీమ, హిడింబ కుమారుడు) తన మాయాజాలంతో జరిగేటట్లు చేయడం ప్రేక్షకులని కడుపుబ్బ నవ్విస్తుంది. కళాకారులు పెద్దగా చదువుకోకపోయినా సినిమాలో లాగా, సెట్టింగులతో యుద్ధం జరిగినపుడు, మంటలు సృష్టించటం ఆ తరువాత వాన కురిపించడం, అలాగే ఒకే సమయంలో రంగస్థలంపై, అభిమన్యుడు, శశిరేఖలు వేర్వేరు సెట్టిం గులలో విరహ గీతం పాడటం లాంటివి చాలా ఆకర్షణీయంగా వుంటాయి. దేశవిదేశాలలో పేరు ప్రఖ్యాతులు గడించిన ఇలాంటి నాటక సమాజం ప్రపంచంలో ఇంకెక్కడా లేదు అంటే అతిశయోక్తి కాదు. తొలితెలుగు సినీనటీమణి కమలాబాయి సురభి కళాకారుల కుటుంబములో పుట్టి పెరిగినదే.

"సురభి రామలింగయ్య గారు 1885 లో సురభి నాటక మండలిని స్థాపించినప్పుడు కేవలం పల్లె జాతరల్లో ప్రదర్శనలతో మొదలైన ఈ ప్రయాణం, నేడు ఆన్లైన్ ద్వారా అంతర్జాతీయ ప్రేక్షకులను కూడా విశేషంగా ఆకట్టుకుంటోంది. తరతరాలుగా మా కుటుంబంలో ప్రతీ ఒక్కరు తమ వంతు బాధ్యతగా భావించి నాటక రంగంలో అంకితమై పని చేస్తున్నారు. మా పూర్వీకులు చేసిన కృషిని కొనసాగించడం, వారసత్వంగా వచ్చిన ఈ కళను పునరుద్ధరించడం మా ప్రధాన లక్ష్యం," అని సురభి వేంకటేశ్వర ప్రసాద్ తెలిపారు.

## నాటకాలలో వైవిధ్యం:

సురభి నాటక మండలి ప్రదర్శించే నాటకాలలో చారిత్రక అంశాలు, పౌరాణికాలు, సామాజిక అంశాల ఆధారంగా ఉంటాయి. మాయాబజార్, లవకుశ, పాతాళ భైరవి, హరిశ్చంద్ర కథ, సతీసావిత్రి, పాండవ వనవాసం వంటి నాటకాలు ప్రేక్షకుల ఆదరణ పొందాయి.

## రెండు తెలుగు రాష్ట్రాల ప్రజల కళా సంప్రదాయం :

"సురభి అంటే కేవలం ఒక్క కుటుంబానికి మాత్రమే పరిమితం కాదు, ఇది రెండు తెలుగు రాష్ట్రాల ప్రజల కళా సంప్రదాయంగా మేము భావిస్తాము. నాటకమే మా జీవితం. మా పూర్వీకులు మాకు అందించిన ఈ కళను, ఇప్పుడు మేము భవిష్యత్తు తరాలకు అందించడానికి కృషి చేస్తున్నాం. మా కుటుంబంలో చిన్నపిల్లల నుంచి పెద్దవారి దాకా అందరూ నాటక రంగంలో ప్రత్యేక గురింపు సాధించాలి అని కోరుకుంటున్నారు. ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా భావించి, ఈ కళను ముందుకు తీసుకెళ్లడానికి కృషి చేస్తున్నారు." అని సురభి అరుణా దేవి అన్నారు. సురభి నాటకాలను కొనసాగించడంలో వీరి కుటుంబం లో యువత కూడా ముఖ్య పాత్ర పోషిస్తున్నారు. చిన్నపిల్లల నుంచి పెద్దల వారి వరకు ప్రతి ఒక్కరూ సురభి నాటకాలను ప్రదర్శిస్తూ వీక్షకుల ప్రశంసలు పొందుతున్నారు.

## భవిష్యత్తు ప్రణాళికలు:

"సురభి కళ ఎప్పటికీ చెరిగిపోదు. మారుతున్న పరిస్థితులు, సాంకేతికత ఎంతగా పెరిగినా, సురభి నాటక సమాజం ప్రజల ఆదరణ సాధించేందుకు నిరంతరం కృషి చేస్తుంది. భవిష్యత్తులో కూడా ఈ కళను కొనసాగించడానికి మేము అంకితభావంతో పని చేస్తాము," అని సురభి వాసుదేవ రావు తెలిపారు.

## ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో

తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో పబ్లిక్ గార్డెన్స్ లో శ్రీ వేంకటేశ్వర నాట్య మండలి (సురభి) వారి నాటక ప్రదర్శనలు శని, ఆదివారాల్లో సాయంత్రాలు జరుగుతున్నాయి. టికెట్ ఎంతో తెలుసా? కేవలం రూ.30/– లు. మాత్రమే. నాటకం చూడడానికి ఆయా రోజుల్లో సుమారుగా ముప్పై మంది ప్రేక్షకులు వస్తారట. రూ. 30 x 30 R రూ. 900 లు. అసలు తొమ్మి దొందల రూపాయలకు ఏమొస్తుంది చెప్పండి. ఈ కరువుకాలంలో దాంతో బతగ్గలమా? కేవలం కళను (సురభి) బతికించుకోవాలన్న తపన వాళ్లను బతికిస్తోంది. దేవునికి దణ్ణం పెట్టుకుని నాటకం ప్రారంభించి, పూర్తయ్యాక నటీనటులందరూ వేదిక మీద కొలువుదీరి, మనతో జనగన మన..పాడడం ఓ అద్భుత దృశ్యం. చూడ రెండు కళ్లు చాలవు. మూడు గంటల పాటూ సాగే నాటకం మనను కుర్చీలకు కట్టిపడేస్తుందనడం అతిశయోక్తి కాదు. నాటకంలోని ఒక్కో అంకం సాంకేతిక సహాయం లేకపోయినా వింతలూ, విడ్డూరాలతో మనని ఆశ్చర్యచకితులను చేస్తుంది. నాటకం పూర్తయ్యాక 'అప్పుడే అయిపోయిందా?' అనిపిస్తుంది. వందలు కర్చు పెట్టి మల్టీ ప్లెక్స్ ల్లో మసాల సినిమాలు చూసి, ఫేస్ బుక్ లో 'చెత్త' అని కామెంట్లు పెట్టే బదులు, మన సంస్కృతికి ఆలవాలంగా నిలిచే సురభి నాటక కళను ప్రోత్సహించండి. నాటకం చూడడానికి ప్యారీస్ నుంచి ఒక విదేశీయుడు వచ్చి నాటకం మొత్తం కళ్లార్పకుండా చూడ్డం చూడొచ్చు. అలాగే ఒక కుటుంబంతో వచ్చిన చిన్న పాప నాటకం మొత్తం ఆసక్తిగా చూసింది. అయితే హిడింబ, ఘటోత్కచుడు వచ్చే సీన్లలో భయంతో కళ్లు మూసేసుకుందనుకోండి.

**– సత్యగోపాల్, హైదరాబాద్**







## ఆస్ట్రేలియా గెలుపు పక్కా

మెల్ బోర్న్: బోర్డర్-గావస్కర్ ట్రోఫీ ఈ సారి ఆస్ట్రేలియా వేదికగా జరగనుంది. 2018-19, 2020-21 మధ్య ఆస్ట్రేలియా వేదికగా జరిగిన సిరీస్లను భారత్ కైవసం చేసుకుంది. ఈసారి కూడా సిరీస్ను చేజిక్కించుకుని హ్యాట్రిక్ సాధించాలని టీమ్ఇండియా పట్టుదలతో ఉంది. ఈ సిరీస్లో మొదటి టెస్టు నవంబర్ 22 - 26 మధ్య పెర్త్ వేదికగా జరగనుంది. ఇప్పటి వరకూ 4 మ్యాచ్ల సిరీస్గా కొనసాగిన ఈ ట్రోఫీకి మరో టెస్టును చేర్చారు. 1991-92 తర్వాత భారత్, ఆసీస్ అయిదు మ్యాచ్ల టెస్టు సిరీస్లో తలపడటం ఇదే తొలిసారి. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్షిప్ (డబ్ల్యూటీసీ) చరిత్రలోనే అత్యధిక వికెట్ల తీసి మొదటి స్థానంలో కొనసాగుతున్న ఆస్ట్రేలియా స్పిన్నర్ నాథన్ లైయన్ బోర్డర్-గావస్కర్ ట్రోఫీ గురించి మాట్లాడాడు. ఈ సిరీస్లోని ఐదు మ్యాచ్లోనూ ఆస్ట్రేలియా విజయం సాధించే అవకాశాలున్నాయని అభిప్రాయపడ్డాడు.

పదేళ్ల నుంచి ఆస్ట్రేలియా జట్టు బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ గెలవలేదు. భారత్లో ఇంగ్లండ్ సిరీస్ని గెలవడం చూసిన తర్వాత నేను ఈ ట్రోఫీ గురించి ఆలోచించడం మొదలు పెట్టాను. చాలా కాలంగా ఆస్ట్రేలియా ఎదురు చూస్తోన్న ఈ ట్రోఫీపైనే ప్రస్తుతం నా దృష్టి ఉంది. సిరీస్లోని ఐదు మ్యాచ్లో విజయం సాధిస్తామని అనుకుంటున్నాను. ఈ ఐదు మ్యాచ్ల సిరీస్లో ఆడేందుకు నేను చాలా ఉత్సాహంగా ఉన్నాను. టెస్ట్ క్రికెట్ ఉనికిని కోల్పోతుంది అనే వార్తలు వస్తున్నాయి. నేను వాటిని నమ్మను. చాలా మంది ఈ సిరీస్ కోసం ఎదురుచూస్తున్నారు. స్టీవ్ స్మిత్, మార్నస్ లబుషెన్, ట్రావిస్ హెడ్ వంటి ప్రతిభ ఉన్న ఆటగాళ్లు జట్టుకి అవసరం. అని లైయన్ తెలిపాడు.

## పురుషులతో సమానంగా ప్రైజ్ మనీ

# ఐసీసీ చారిత్రాత్మక నిర్ణయం




ఇక నుంచి ప్రపంచకప్లో పురుషులతో సమానంగా మహిళల ప్రైజ్మనీ ఉంటుందని ఐసీసీ ప్రకటించింది.లండన్: అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) కీలక నిర్ణయం తీసుకుంది. ప్రపంచ కప్లో పురుష క్రికెటర్లతో సమానంగా మహిళా క్రికెటర్లకు ప్రైజ్మనీ అందిస్తామని ప్రకటించింది. వచ్చే నెల జరగనున్న మహిళల టీ20 ప్రపంచకప్ నుంచే ఈ కొత్త విధానం అమలులోకి వస్తుందని పేర్కొంది. ఈ నిర్ణయంతో టోర్నమెంట్ ఛాంపియన్గా నిలిచిన జట్టు రూ.19 కోట్ల ప్రైజ్మనీ దక్కించుకోనుంది. గత టీ20 ప్రపంచకప్ ప్రైజ్మనీతో పోలిస్తే ఇది 134 శాతం అధికం. రన్నరప్గా నిలిచిన జట్టుకు రూ.9 కోట్ల నగదు బహుమతి అందుకుంటుంది. సెమీ ఫైనల్లో ఓడిన రెండు జట్లకు గతంలో 2,10,000 అమెరికన్ డాలర్లు ఇవ్వగా.. ఇప్పుడు దానిని 6,75,000 అమెరికన్ డాలర్లకు పెంచారు. మొత్తం ప్రైజ్మనీ 7,958,080 అమెరికన్ డాలర్లు (రూ.66 కోట్లు). క్రితం సారితో పోలిస్తే ఇది 225 శాతం అధికం. మహిళల టీ20 ప్రపంచ కప్ అక్టోబరు 3 నుంచి 20 వరకు యూఏఈ వేదికగా జరగనుంది. వాస్తవానికి ఈ ప్రపంచ కప్ బంగ్లాదేశ్లో జరగాల్సింది. కానీ, అక్కడ కల్లోల పరిస్థితులు నెలకొనడంతో ఈ టోర్నీని యూఏఈలో నిర్వహించాలని ఐసీసీ నిర్ణయించింది. మొత్తం 10 జట్లను రెండు గ్రూపులుగా విభజించారు. గ్రూప్లోని ప్రతి జట్టు ఇతర జట్లతో ఒక్కో మ్యాచ్ ఆడుతుంది. ప్రతి గ్రూప్ నుంచి టాప్-2లో నిలిచిన టీమ్లు సెమీస్కు చేరతాయి. గ్రూప్ ఏలో భారత్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, పాకిస్థాన్, శ్రీలంక.. గ్రూప్ బిలో సౌతాఫ్రికా, ఇంగ్లాండ్, వెస్టిండీస్, బంగ్లాదేశ్, స్కాట్లాండ్ ఉన్నాయి. భారత్ అక్టోబర్ 4న న్యూజిలాండ్, 9న శ్రీలంక, 13న ఆస్ట్రేలియాతో తలపడనుంది. చిరకాల ప్రత్యర్థులు భారత్, పాక్ మ్యాచ్ అక్టోబర్ 6న దుబాయ్లో జరగనుంది.

### ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీ

## విజేత భారత్

### 1-0 తేడాతో చైనాపై భారత్ గెలుపు




బీజింగ్: చైనాలో జరుగుతున్న ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీలో భారత హాకీ జట్టు ఘన విజయాన్ని సాధించింది. భారత్ 1-0 తేడాతో చైనాపై పోరాడి ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీ హాకీ టైటిల్ను కైవసం చేసుకుంది. దీంతో భారత్ వరుసగా రెండో సారి ఈ ట్రోఫీని అందుకుని రికార్డు సృష్టించింది. కాగా డిఫెండర్ జుగ్రాజ్ సింగ్ 51వ నిమిషంలో గోల్ కొట్టి టైటిల్ గెలవడంలో కీలక పాత్ర పోషించాడు. అంతకు ముందు మూడో స్థానం కోసం జరిగిన మ్యాచ్లో పాకిస్థాన్ 5-2 తేడాతో కొరియాని ఓడించింది. కాగా పారిస్ ఒలింపిక్స్లో హర్మన్ప్రీత్ జట్టు కాంస్యంతో సరిపెట్టుకున్న విషయం తెలిసిందే.

## మానసిక బలంపై దృష్టి పెట్టారు



ముంబయి: కీలక సమయాల్లో ఒత్తిడిని సమర్థంగా ఎదుర్కొనేలా, ఆఖరి అయిదు ఓవర్లలో మెరుగైన ప్రదర్శన చేసేలా చాలా కాలం నుంచి భారత మహిళా క్రికెటర్లు మానసిక బలంపై దృష్టి పెట్టారని కెప్టెన్ హర్మన్ప్రీత్ సింగ్ వెల్లడించింది. వచ్చే నెలలో జరిగే టీ20 ప్రపంచకప్ నేపథ్యంలో ఆమె ఈ వ్యాఖ్యలు చేసింది. చాలా కాలం నుంచి మానసిక బలాన్ని మెరుగుపర్చుకోవడంపై పని చేస్తున్నాం. మ్యాచ్లో చివరి మూణ్నాలుగు ఓవర్లు ఎంతో కీలకం. టీ20 క్రికెట్ చిన్న ఫార్మాటేం కాదు. మ్యాచ్లో 40 ఓవర్లు ఆడాల్సి ఉంటుంది. చివరి నాలుగైదు ఓవర్లలో మానసికంగా బలంగా ఉన్న జట్టు గెలుస్తుంది. కొంత కాలంగా దీనిపై దృష్టి పెట్టాం. ఆఖరి అయిదు ఓవర్లలో మానసిక స్థిరత్వం ప్రదర్శిస్తే జట్టుకు ఏది అవసరమో అది చేయవచ్చు. ఫైనల్ సవాలును ఈ టోర్నీలో అధిగమిస్తామనే నమ్మకంతో ఉన్నాం అని సోమవారం హర్మన్ప్రీత్ చెప్పింది. 2020 టీ20 ప్రపంచకప్ ఫైనల్లో ఆసీస్ చేతిలో ఓడిన భారత్.. 2017 వన్డే ప్రపంచకప్ తుదిపోరులో ఇంగ్లాండ్ చేతిలో పరాజయం పాలైంది. 2022 కామన్వెల్త్ క్రీడల పసిడి పోరులో కంగారూల ముందు తలవంచింది. ఈ నేపథ్యంలో భారీ టోర్నీల్లో ఒత్తిడిని తట్టుకునే దిశగా భారత జట్టు సిద్ధమవుతోంది. వచ్చే నెల 3న ఆరంభమయ్యే టీ20 ప్రపంచకప్లో ఆస్ట్రేలియా, పాకిస్థాన్, శ్రీలంక, న్యూజిలాండ్తో కలిసి భారత్ గ్రూప్-ఎలో తలపడనుంది. అక్టోబర్ 4న కివీస్తో మ్యాచ్తో టీమ్ఇండియా కప్పు వేట మొదలవుతుంది.



## ఆ రికార్డులకు 6 వికెట్ల దూరంలో జడేజా..

ముంబై: టెస్టుల్లో ప్రపంచ నంబర్వన్ ఆల్రౌండర్గా కొనసాగుతున్న రవీంద్ర జడేజా.. సుదీర్ఘ ఫార్మాట్లో రెండు రికార్డులపై కన్నేశాడు. ఈ స్పిన్నర్ మరో ఆరు వికెట్లు పడగొడితే టెస్టుల్లో 300 వికెట్ల మైలురాయిని అందుకున్నాడు. దీంతో భారత్ తరఫున ఈ ఘనత సాధించిన ఏడో బౌలర్గా రికార్డుల్లోకెక్కుతాడు. ప్రస్తుతం ఈ క్లబ్లో అనిల్ కుంబ్లే (619), అశ్విన్ (516), కపిల్ దేవ్ (434), హర్భజన్ సింగ్ (417), ఇషాంత్ శర్మ (311), జహీర్ ఖాన్ (311) ఉన్నారు. ఆరు వికెట్లు సాధిస్తే జడేజా మరో రికార్డునూ అందుకోనున్నాడు. సుదీర్ఘ ఫార్మాట్లో 3000 కంటే ఎక్కువ పరుగులు చేయడంతోపాటు 300 వికెట్లు సాధించిన మూడో భారత క్రికెటర్గా నిలవనున్నాడు. కపిల్ దేవ్ (5248 పరుగులు), అశ్విన్ (3309 పరుగులు) ఇప్పటికే ఈ జాబితాలో ఉన్నారు. బంగ్లాదేశ్తో జరగనున్న రెండు టెస్టుల సిరీస్కు ఎంపికైన రవీంద్ర జడేజా ఇప్పటివరకు 72 టెస్టులు ఆడి బ్యాటర్గా 3036 పరుగులు, బౌలర్గా 294 వికెట్లు సాధించాడు. సెప్టెంబరు 19 నుంచి బంగ్లాదేశ్తో జరిగే తొలి టెస్టులో జడేజాకు తుది జట్టులో చోటు దక్కడం దాదాపు ఖాయమైంది.

### యువ ఆటగాడికి గిఫ్ట్ ఇచ్చిన కోహ్లీ

యువ ఆటగాడికి బ్యాట్ను గిఫ్ట్గా ఇచ్చిన కోహ్లీ

దులీప్ ట్రోఫీలో అదరగొట్టిన ఆకాశ్దీప్ మరోసారి భారత జట్టులో చోటు దక్కించుకున్నాడు. ఈ యువ పేసర్ బంగ్లాదేశ్తో జరగనున్న తొలి టెస్టుకు ఎంపికైన విషయం తెలిసిందే. ప్రస్తుతం భారత జట్టుతో కలిసి అతడు ప్రాక్టీస్ చేస్తున్నాడు. ఈసందర్భంగా ఆకాశ్కు స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ బ్యాట్ను గిఫ్ట్గా ఇచ్చాడు. దీనికి సంబంధించిన చిత్రాన్ని ఆకాశ్దీప్ సోషల్ మీడియాలో పంచుకుంటూ థాంక్ యూ బిగ్ బ్రదర్ అని క్యాప్షన్ ఇచ్చాడు.

కోహ్లీ ఆకాశ్ దీప్ ఇప్పటికే టెస్టుల్లో భారత్ తరఫున అరంగేట్రం చేశాడు. ఈ ఏడాది ఫిబ్రవరిలో ఇంగ్లాండ్పై అరంగేట్రం చేసి మూడు వికెట్లు పడగొట్టాడు. ఐపీఎల్లో కోహ్లీతో కలిసి ఆర్సీబీకి ప్రాతినిధ్యం వహించాడు.

## కోహ్లీకి సాధ్యం కాని రికార్డుపై కన్నేసిన యశస్వి జైస్వాల్



టీమ్ఇండియా యువ ఆటగాడు యశస్వి జైస్వాల్ ప్రస్తుతం జరుగుతున్న ప్రపంచ టెస్ట్ ఛాంపియన్షిప్లో అద్భుతమైన రికార్డును అందుకోనున్నాడు. ఆ రికార్డు కోహ్లీకి కూడా సాధ్యం కాలేదు. జైస్వాల్ ఈ లో మరో 132 పరుగులు చేస్తే ఒక డబ్ల్యూటీసీ ఎడిషన్లో అత్యధిక రన్స్ చేసిన భారత ఆటగాడిగా ఘనత సాధిస్తాడు. జైస్వాల్ 2023-25 డబ్ల్యూటీసీలో ఇప్పటివరకు 1028 పరుగులు చేశాడు. ఈ క్రమంలోనే అజింక్య రహానె, రోహిత్ శర్మ తర్వాత సింగిల్ ఎడిషన్లో వెయ్యికి పైగా రన్స్ చేసిన మూడో భారత ఆటగాడిగా నిలుస్తాడు. బంగ్లాదేశ్తో జరగనున్న రెండు టెస్టుల సిరీస్లో యశస్వి ఈ రికార్డును అందుకునే అవకాశముంది. 2019-21 ఎడిషనల్లో అజింక్య రహానె (1159) పరుగులు చేసి అగ్రస్థానంలో ఉన్నాడు. ఓవరాల్గా చూసుకుంటే ప్రస్తుత టెస్టు ఛాంపియన్షిప్లో ఇంగ్లాండ్ బ్యాటర్ జో రూట్ (1398) పరుగులతో మొదటి స్థానంలో ఉన్నాడు. బెన్ డకెట్ (1028)తో కలిసి యశస్వి రెండో స్థానాన్ని పంచుకుంటున్నాడు.

ప్రపంచ రికార్డు సృష్టిస్తాడా?

సిక్సపరంగా ఈ యువ బ్యాటర్ ప్రపంచ రికార్డు సృష్టించే ఛాన్స్ ఉంది. మరో 8 సిక్సు బాదితే ఒక క్యాలెండర్ ఇయర్లో అత్యధిక సిక్సు కొట్టిన ఆటగాడిగా అతడు చరిత్ర సృష్టిస్తాడు. న్యూజిలాండ్ మాజీ ఆటగాడు బ్రెండన్ మెక్కల్లమ్ (33 సిక్సు, 2014) పేరిట ప్రపంచ రికార్డు ఉంది. బెన్ స్టోక్స్ (26 సిక్సు, 2022), యశస్వి జైస్వాల్ (26 సిక్సు, 2024★) రేసులో ఉన్నారు. ఈ ఏడాది భారత్ మరో తొమ్మిది టెస్టులు ఆడనుంది. దీంతో జైస్వాల్ కచ్చితంగా మెక్కల్లమ్ రికార్డును బ్రేక్ చేయడం ఖాయంగా కనిపిస్తోంది.

సెహ్వాగ్ రికార్డుపై రోహిత్ కన్ను

2013లో టెస్టుల్లో అరంగేట్రం చేసిన రోహిత్ శర్మ ఇప్పటివరకు 59 మ్యాచ్లు ఆడి 84 సిక్సర్లు బాదాడు. బంగ్లాదేశ్తో జరగనున్న టెస్టు సిరీస్లో చెలరేగి ఆడాలని హిట్మ్యాన్ భావిస్తున్నాడు. అతడు మరో ఎనిమిది సిక్సు కొడితే వీరేంద్ర సెహ్వాగ్ (91 సిక్సు) ను అధిగమించి టెస్టుల్లో ఎక్కువ సిక్సు కొట్టిన భారత ఆటగాడిగా నిలుస్తాడు.

## ఫోన్ నంబర్ అడిగిన లేడీ ఫ్యాన్



భారత స్టార్ జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రా వరుసగా రెండు ఒలింపిక్స్లో దేశానికి రెండు పతకాలు అందించి, భారీగా అభిమానులను సొంతం చేసుకున్నాడు. ఆ క్రేజ్ స్వదేశానికే పరిమితం కాలేదు. విదేశాలకు చెందిన అభిమానులు కూడా అతడి ఆటోగ్రాఫ్ కోసం ఎదురుచూసిన దృశ్యాలు వైరల్గా మారాయి. ఒక లేడీ ఫ్యాన్.. నీరజ్ దగ్గర ఆటోగ్రాఫ్ తీసుకొని, ఫోన్ నంబర్ కూడా అడగడం అందులో కనిపించింది. ఆ వీడియోలో పలువురు విదేశీ యువతులు నీరజ్తో సెల్ఫీలు దిగారు. ఒక అమ్మాయి మాత్రం.. మీ ఫోన్ నంబర్ ఇస్తారా..? అని అడిగింది. ఆమె అభ్యర్థనను ఈ స్టార్ సున్నితంగా తిరస్కరించినట్లు ఆ దృశ్యాల్లో కనిపిస్తోంది. అయితే ఈ వీడియో ఎప్పుడు, ఎక్కడ తీసిందో మాత్రం స్పష్టత లేదు. బెల్జియంలోని బ్రస్సెల్స్లో ఇటీవల జరిగిన డైమండ్ లీగ్ ఫైనల్ సందర్భంగా ఈ సన్నివేశం చోటుచేసుకొని ఉంటుందని కొందరు నెటిజన్లు అభిప్రాయం వ్యక్తంచేశారు. ఇక ఈ లీగ్ ఫైనల్స్లో మరోసారి నీరజ్ రెండో స్థానంలో నిలిచాడు. ఈ పోటీలో అత్యుత్తమంగా 87.86 మీటర్ల దూరం ఈటెను విసిరిన నీరజ్ కేవలం ఒక్క సెంటీమీటర్ తేడాతో అగ్రస్థానాన్ని కోల్పోయాడు. గ్రెనడాకు చెందిన పీటర్స్ అండర్సన్ 87.87 మీటర్లతో ఛాంపియన్గా నిలిచాడు. తన మూడో ప్రయత్నంలో అత్యుత్తమ ప్రదర్శన చేసిన నీరజ్ ఆఖరి ప్రయత్నంలో 86.46 మీటర్ల దూరం జావెలిన్ను విసిరాడు. నిరుడు జరిగిన డైమండ్ లీగ్ ఫైనల్స్లోనూ నీరజ్కు రెండో స్థానమే దక్కింది. పారిస్ ఒలింపిక్స్లోనూ రెండో స్థానంలో నిలిచి నీరజ్ రజతం గెలిచిన సంగతి తెలిసిందే. దీనికి ముందు టోక్యో ఒలింపిక్స్లో అతడు భారత్కు బంగారు పతకాన్ని అందించిన సంగతి తెలిసిందే.

## గిల్లోనూ ఆ లక్షణం ఉంది

### యశస్వి జైస్వాల్పై మాజీ క్రికెటర్ ఆకాశ్ చోప్రా ప్రశంసలు

ఢిల్లీ: రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీల శకం ముగిసిన తర్వాత భారత క్రికెట్లో శుభ్మన్ గిల్, యశస్వి జైస్వాల్ వంటి ఆటగాళ్లు కీలకంగా మారుతారనే అంచనాలున్నాయి. అందుకు తగ్గట్టుగానే వీరి ఆటతీరు కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో గిల్పై భారత మాజీ ఆటగాడు ఆకాశ్ చోప్రా ప్రశంసలు కురిపించాడు. క్రికెట్ గురించి గిల్కు అద్భుతమైన అవగాహన ఉందని, రానున్న కాలంలో అతడు ప్రపంచ క్రికెట్లో పెద్ద ఆటగాడిగా మారతాడని పేర్కొన్నాడు. శుభ్మన్ గిల్ ఆట నాడిని త్వరగా పట్టేశాడు. అతడిలో ఉన్న బిగ్గెస్ట్ క్వాలిటీ అదే. దీనిని కొంతమంది ఆటగాళ్లు చాలా త్వరగా అర్థం చేసుకుంటారు. కొందరు ఆలస్యంగా గ్రహిస్తే మరికొంతమంది అర్థం చేసుకోలేరు. మీరు గొప్ప ఆటగాళ్లను చూడండి వారు తొందరగా ఆట నాడిని పట్టేస్తారు. విరాట్ కోహ్లీ చాలా త్వరగా గేమ్ పల్స్ను అర్థం చేసుకున్నాడు. మహేంద్ర సింగ్ ధోనీ వన్డేల్లో బ్యాటింగ్ పల్స్ను తొందరంగా తెలుసుకున్నాడు. శుభ్మన్ గిల్ కూడా తెలివైన వాడు. ఆట ఏ దిశగా సాగుతుందో వంద శాతం అర్థం చేసుకుంటున్నాడు. పరిస్థితులకు తగ్గట్టుగా ఎలా ఆడాలో అతనికి బాగా తెలుసు అని ఆకాశ్ చోప్రా వివరించాడు. బంగ్లాదేశ్తో సెప్టెంబరు 19 నుంచి ప్రారంభంకానున్న తొలి టెస్టుకు ఎంపికైన గిల్ ప్రాక్టీస్లో నిమగ్నమయ్యాడు. ఓపెనర్లుగా రోహిత్, యశస్వి.. వన్డౌన్లో కోహ్లీ వచ్చే అవకాశం ఉంది. దీంతో గిల్ నాలుగు, ఐదు స్థానాల్లో బ్యాటింగ్కు దిగొచ్చు.



# వరల్డ్ వైడ్ గా 100 కోట్లం గ్రాస్ కలెక్ట్ చేసిన
# సరిపోదా శనివారం



నేచురల్ స్టార్ నాని యూనిక్ యాక్షన్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ సరిపోదా శనివారం, వివేక్ ఆత్రేయ దర్శకత్వంలో, డివివి ఎంటర్‌టైన్‌మెంట్ నిర్మించిన ఈ చిత్రం ప్రపంచ వ్యాప్తంగా 100 కోట్ల మార్క్‌ను క్రాస్ చేసి గ్రేట్ బాక్సాఫీస్ మైల్ స్టోన్‌ని సాధించింది. ఈ చిత్రం అన్ని చోట్లా అద్భుతమైన రన్‌తో దూసుకెలుతూ మూడో వారంలో కూడా ఆదరగొడుతోంది. నాని మరో అద్భుతమైన పెర్ఫార్మెన్స్ తో అలరించారు. వరుస హిట్‌లు అతని గ్రోయింగ్ పాపులారిటీని సూచిస్తున్నాయి. సూర్య ఈక్వెల్‌గా ఆకట్టుకున్నారు, ఈ రెండు పవర్‌హౌస్ ట్యాలెంట్స్ డైనమిక్ ఫేస్ అఫ్ విజువల్ ఫీస్ట్ ని అందించింది. సరిపోదా శనివారం డొమస్టిక్, ఓవర్సీస్‌లో కన్సిస్టెంట్‌గా కలెక్షన్లను రాబోడుతోంది.

# పైలం పిల్ల గా ట్రైలర్

హ్యాపీ హార్స్ ఫిలిమ్స్ బ్యానర్ పై నిర్మించిన 'పైలం పిలగా' సినిమా. ఇప్పటికే రిలీజ్ అయిన మూడు పాటలు ట్రేండింగ్‌లో నడుస్తున్నాయి. రిలీజ్ అయిన టీజర్‌కి మంచి స్పందనతో చిన్న సినిమా అయినా ప్రేక్షకుల్లో ఆసక్తి రేపుతోంది. ఈ సినిమా ట్రైలర్‌ను డైరెక్టర్ వెంకటేష్ మహా లాంచ్ చేసారు. పల్లె నుండి పట్నం దాకా ఈ గ్లోబలైజేషన్ యుగంలో యువత ఉద్యోగాల కన్నా సొంత స్టార్ట్ అప్‌లు, వ్యాపారాల వైపే పరుగులు పెడుతున్నారు, కోట్లు సంపాదించాలని కలలు కంటున్నారు. ఇలాంటి ఒక యువకుడు తన ఊళ్లోనే, తన భూమిలోనే సొంత వ్యాపారం ప్రారంభించి జీవితంలో ఎదగాలనుకున్నప్పుడు పంచాయితీ ఆఫీస్ నుండి సెక్రటేరియట్ ఆఫీస్ వరకు ప్రశ్నలు, సవాళ్లు, అవినీతి, అలసత్వం నిండిన బ్యూరోక్రసీ సిస్టంలో ఇరుక్కొని ఎన్ని బాధలు పడ్డాడో తెలిపే హాస్యభరిత వ్యంగ చిత్రమే పైలం పిలగా.
సాయి తేజ కల్వకోట, పావని కరణం జంటగా నటించారు. ట్రైలర్ రిలీజ్ సందర్భంగా డైరెక్టర్ వెంకటేష్ మహా మాట్లాడుతూ ఈ చిత్ర దర్శకుడు ఆనందం గుర్రం రాసిన 'ఊరెళ్ళిపోతా మావ ' , 'కంచె లేని దేశం ' పాటలకు పెద్ద అభిమానిని, ఇప్పుడు ఈ సినిమాలో పాటలు కూడా చాలా చాలా బాగున్నాయి. సినిమా ట్రైలర్ చూస్తే తన పాటల్లాగే సినిమా కూడా అదే థాట్ ప్రాసెస్లో ఉండబోతోందని అర్ధమౌతుంది, మంచి డైలాగ్స్ తో చాలా చాలా ఇంట్రెస్టింగా ఉంది, సినిమా టీం అందరిని అభినందిస్తూ, అందరు థియేటర్ కు వచ్చి ఈ విలేజ్ డ్రామాను ఎక్స్‌పీరియన్స్ చేయాలని అన్నారు.





# వీరమల్లు రాక ఎప్పుడంటే

పవన్ కళ్యాణ్ హీరోగా క్రిష్ దర్శకత్వంలో దాదాపు నాలుగేళ్ల క్రితం ప్రారంభం అయిన 'హరి హర వీర మల్లు' సినిమా ఇంకా పూర్తి అవ్వలేదు. ఇటీవలే రెండు పార్ట్‌లుగా ఈ సినిమాను విడుదల చేయబోతున్నట్లు ప్రకటించారు. అంతే కాకుండా ఈ ప్రాజెక్ట్ క్రిష్ చేతి నుంచి జ్యోతి కృష్ణ చేతికి చేరింది. క్రిష్ ఇతర ప్రాజెక్ట్‌ల కార ణంగా హరి హర వీరమల్లు సినిమా నుంచి తప్పుకున్నట్లు సమాచారం అందుతోంది. ఏఎం రత్నం నిర్మిస్తున్న ఈ భారీ బడ్జెట్ సినిమా పవన్ కళ్యాణ్ రాజకీయాలతో బిజీగా ఉండటం వల్ల షూటింగ్ ఆలస్యం అవుతూ వచ్చింది. అసెంబ్లీ ఎన్నికలు పూర్తి అయినప్పటి నుంచి హరి హర వీరమల్లు షూటింగ్ పునః ప్రారంభం కాబోతుందనే వార్తలు వచ్చాయి. కానీ పవన్ కళ్యాణ్ ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన కారణంగా ఆలస్యం అవుతూ వస్తోంది. ఎట్టకేలకు పవన్ కళ్యాణ్ షూటింగ్ కు హాజరు అయ్యేందుకు డేట్లు ఇచ్చాడని తెలుస్తోంది. ఈ వారంలోనే హరి హర వీరమల్లు సినిమా షూటింగ్‌ను దర్శకుడు జ్యోతి కృష్ణ పునః ప్రారంభించబోతున్నాడు. మొదటి వారం రోజులు పవన్ లేకుండానే షూటింగ్ కార్యక్రమాలు జరిపే అవకాశాలు ఉన్నాయి. హీరోయిన్ తో పాటు నటి శ్రియా రెడ్డి, ఇమ్రాన్ హష్మీలు తాజా షెడ్యూల్‌లో పాల్గొనబోతున్నారు. ఈ నెల లోనే పవన్ కళ్యాణ్ హరి హర వీరమల్లు సినిమా షూటింగ్‌లో పాల్గొనబోతున్నాడట. విశ్వసనీయంగా అందుతున్న సమాచారం ప్రకారం సెప్టెంబర్ 23 నుంచి వీరమల్లు సెట్ లో ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జాయిన్ అవ్వబోతున్నాడు. పవన్ కళ్యాణ్ రెండు వారాల పాటు షూటింగ్‌లో పాల్గొంటాడని తెలుస్తోంది. పవన్‌కి అనుకూలంగా ఉండే విధంగా షూటింగ్‌ను ప్లాన్ చేస్తున్నట్లుగా సమాచారం అందుతోంది. ఏపీలోనే కొన్ని సన్నివేశాలను పవన్ మీద షూట్ చేసే విధంగా ప్లాన్ చేస్తున్నారని, కొన్ని సన్నివేశాల కోసం పవన్ రామోజీ ఫిల్మ్ సిటీలో వేసిన ప్రత్యేక సెట్‌కి వెళ్లబోతున్నాడట. మొత్తానికి హరి హర వీరమల్లు పార్ట్ 1 షూటింగ్ ను అక్టోబర్ మొదటి వారంలో ముగించే అవకాశాలు ఉన్నాయి.

# జోరుమీదున్న రఘుతాత

మహానటి కీర్తి సురేష్ ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'రఘు తాత'. హెూంబళే ఫిల్మ్స్ బ్యానర్ మీద విజయ్ కిరగందూర్ నిర్మించిన ఈ చిత్రానికి సుమన్ కుమార్ దర్శకత్వం వహించారు. ఈ మూవీకి ఆడియెన్స్ థియేటర్లో మంచి రెస్పాన్స్‌ను ఇచ్చారు. ప్రస్తుతం ఈ చిత్రం ఓటీటీలోకి రాబోతోంది. సెప్టెంబర్ 13 నుంచి తెలుగు, తమిళ, కన్నడ భాషల్లో ఈ చిత్రం జీ5లో స్ట్రీమింగ్ అవుతోంది. వైవిధ్యమైన పాత్రలు, కథాంశంతో రూపొందిన 'రఘు తాత' చిత్రం ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. నమ్మిన దాని కోసం నిలబడే స్వతంత్ర్య భావాలున్న అమ్మాయి పాత్రలో కీర్తి సురేష్ నటన ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. ఫ్యామిలీ ఆడియెన్స్ అందరూ కలిసి చూసే ఎమోషనల్ మూవీగా అలరిస్తోంది. అందుకనే విడుదలైన 24 గంటల్లోనే ఈ చిత్రానికి 50 మిలియన్ స్ట్రీమింగ్ రావటం విశేషం. కుటుంబంతో కలిసి 'రఘు తాత' సినిమాను ఎంజాయ్ చేయటానికి జీ5 ను సబ్‌స్క్రైబ్ చేసుకోండి.



# "బహిర్భూమి" ఫస్ట్ లుక్

నోయల్, రిషిత నెల్లూరు హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా "బహిర్భూమి". ఈ చిత్రాన్ని మహంకాళి ప్రొడక్షన్ బ్యానర్‌పై మచ్చ వేణుమాధవ్ నిర్మిస్తున్నారు. రాంప్రసాద్ కొండూరు దర్శకత్వం వహిస్తున్నారు. బహిర్భూమి సినిమా త్వరలోనే గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రాబోతోంది. తాజాగా ఈ చిత్ర ఫస్ట్ లుక్ రిలీజ్ ఈవెంట్ ను హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మ్యూజిక్ డైరెక్టర్ అజయ్ పట్నాయక్ మాట్లాడుతూ – బహిర్భూమి సినిమాకు మ్యూజిక్ చేసే అవకాశం ఇచ్చిన ప్రొడ్యూసర్ వేణు గారు, డైరెక్టర్ రాంప్రసాద్ కు థ్యాంక్స్. ఈ సినిమాకు మంచి సాంగ్స్ చేసే అవకాశం దొరికింది. మంచి ఎనర్జిటిక్ సాంగ్స్ చేశాం. ఈ సినిమాను మీరంతా సపోర్ట్ చేయాలి అన్నారు. నిర్మాత మచ్చ వేణు మాధవ్ మాట్లా డుతూ – సినిమా మీద ప్యాషన్‌తో చిత్ర పరిశ్ర మకు వచ్చాను. ప్రొడ్యూసర్‌గా మూవీస్ చేస్తు న్నాను. బహిర్భూమి సినిమాకు మా టీమ్ ఎంతో సపోర్ట్ చేశారు. మా సినిమాటోగ్రాఫర్ ప్రవీణ్ బాగా సపోర్ట్ చేశారు. మిగతా వాళ్లు టాయిలెట్ అంటూ ఇంగ్లీష్ టైటిల్స్ పెట్టుకున్నారు.



# తగ్గేదేలే అంటున్న త్రిప్తి దిమ్రి

'యానిమల్' సినిమాతో అందరి దృష్టిని ఆకర్షించిన బాలీవుడ్ ముద్దుగుమ్మ త్రిప్తి దిమ్రి. ఈ బ్యూటీ 'యానిమల్'కి ముందు ఐదు సినిమాలలో నటించింది. అయితే వాటిలో ఏ ఒక్క సినిమాకి ఆమెకి గుర్తింపు తీసుకురాలేదు. 'యానిమల్' చిత్రంలో ఆమె క్యారెక్టర్ నిడివి తక్కువే అయిన కూడా బోల్డ్‌గా నటించి మెప్పించింది. దీంతో 'యానిమల్' సినిమా తర్వాత ఆమె పేరు బిటౌన్‌లో గట్టిగా వినిపించడం మొదలైంది. బాలీవుడ్‌లో వరుసగా అవకాశాలు క్యూ కడుతు న్నాయి. బ్యాక్ టూ బ్యాక్ సినిమాలతో త్రిప్తి ప్రస్తుతం బాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్ కేటగిరీలోకి వెళ్ళిపోయింది. 'యానిమల్'తో రష్మిక బాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్ అవుతుం దని అందరూ అనుకుంటే త్రిప్తి డిమ్రి ఆ ఛాన్స్ కొట్టే సింది. రీసెంట్‌గా ఆమె విక్కీ కౌశల్ కి జోడీగా 'బ్యాడ్ న్యూస్' అనే మూవీతో ప్రేక్షకుల ముందు కొచ్చింది. ఈ మూవీ సూపర్ హిట్ అయ్యింది. ప్రస్తుతం ఆమె చేతిలో మూడు సినిమాలు ఉన్నాయి. 'విక్కీ విద్యా కా వో వాలా వీడియో'లో చేస్తోంది. కార్తిక్ ఆర్యన్ లీడ్ రోల్‌లో టి–సిరీస్‌లో తెరకెక్కుతోన్న 'భూల్ భూలయ్య 3' మూవీలో త్రిప్తి ఛాన్స్ కొట్టేసింది. అలాగే కరణ్ జోహార్ నిర్మిస్తోన్న 'ధడక్ 2'చిత్రంలో కూడా త్రిప్తి మెయిన్ హీరోయిన్‌గా కన్ఫర్మ్ అయ్యింది. ఇవన్నీ పెద్ద బ్యానర్స్ నుంచి వస్తున్న సినిమాలే కావడం విశేషం. ప్రస్తుతం క్రేజీ హీరోయిన్‌గా దూసుకుపోతున్న త్రిప్తి ఏకంగా 5కోట్ల వరకు రెమ్యునరేషన్ తీసుకుంటుందని తెలుస్తోంది. బాలీవుడ్‌లో హై యెస్ట్ రెమ్యునరేషన్ అందుకుంటున్న హీరో యిన్స్‌లలో దీపికా పదుకునే మొదటి స్థానంలో ఉంది. తరువాత కంగనా రనౌత్, అలియా భట్, శ్రద్ధా కపూర్, అనుష్క శర్మ, కత్రినా కైఫ్ లాంటి స్టార్ హీరోయిన్స్ ఉన్నారు.



# తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ 2018లో ఏర్పాటైన పరిశ్రమలోని లైంగిక వేధింపుల ఫిర్యాదులు



ప్యానెల్ వారు మహిళా కొరియోగ్రాఫర్ నుండి వచ్చిన ఫిర్యాదును స్వీకరించబడినది. తెలుగు ఫిల్మ్ టీవీ డ్యాన్సర్స్ డ్యాన్స్ డైరెక్టర్స్ అసోసియేషన్‌లో ప్రముఖ కొరియోగ్రాఫర్ మీద వచ్చిన ఈ ఫిర్యాదును పరిష్కరించడానికి కమిటీని ఏర్పాటు చేశారు మరియు ఈ ఫిర్యాదు విచారణ ప్రక్రియలో ఉంది, కావున ఆరోపించిన మగ కొరియోగ్రాఫర్‌ను యూనియన్‌లో ప్రెసిడెంట్ పోస్ట్‌లో ఉంచడానికి విచారణ పూర్తయ్యే వరకు తాత్కాలికంగా నిలిపివేయబడుతుందని కమిటీ మధ్యంతర నివేదికను ఇవ్వడం జరిగింది. ఏదైనా లైంగిక వేధింపుల ఫిర్యాదుల విషయంలో మహిళలు తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్‌ను సంప్రదించవచ్చు. తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయం వెలుపల ఫిర్యాదు పెట్టె ఉంచబడింది, దీనిని ఉదయం 6 నుండి రాత్రి 8 గంటల మధ్య యాక్సెస్ చేయవచ్చు. ఫిర్యాదుల నిమిత్తమై మమ్మల్ని పోస్ట్ లేదా కొరియర్ ద్వారా క్రింది చిరునామాకు పంపవచ్చును.

## డైరెక్టర్స్ అసోసియేషన్‌లో సభ్యులైన కొరియోగ్రాఫర్ లైంగిక వేధింపుల ఫిర్యాదు

తెలుగు ఫిలిం అండ్ టీవీ డాన్సర్స్ అండ్ డాన్స్ డైరెక్టర్స్ అసోసియేషన్ లో సభ్యులైన కొరియోగ్రాఫర్ లైంగిక వేధింపుల ఫిర్యాదును తెలుగు ఫిలిం ఛాంబర్ అఫ్ కామర్స్ కి ఇవ్వడం జరిగింది మరియు దానిని తెలుగు ఫిలిం ఛాంబర్ అఫ్ కామర్స్ లైంగిక వేధింపుల పరిష్కార ప్యానెల్ కు సిఫార్సు చేయడం జరిగింది. అంతర్గత ఫిర్యాదు కమిటీ సమావేశం అయ్యి పోష్ చట్టం 2013 మార్గదర్శకాల ప్రకారం విచారణ కొనసాగుతుంది. భాదిత పక్షం పోలీస్ డిపార్ట్మెంట్ లో ఫిర్యాదు చేసి ఎఫ్ఐఆర్ నమోదు చేసారని మాకు తెలిసినది. భాదిత పార్టీల గోప్యతను కాపాడాలని మేము అన్ని మీడియా సంస్థలను, ప్రింట్ మీడియా/ డిజిటల్ మీడియా/ ఎలక్ట్రానిక్ మీడియాలను అభ్యర్థిస్తున్నాము. సుప్రీం కోర్ట్ మార్గదర్శకాల ప్రకారం ఈ సమస్య పరిష్కరించబడే వరకు సంబంధిత వ్యక్తుల యొక్క ముసుగులు లేని ఫొటోగ్రాఫ్ లను మరియు వీడియోలను ఉపయోగించవద్దు అని మరియు ఏదైనా ఉపయోగించినట్లైతే వాటిని వెంటనే తీసివేయమని మీ అందరిని మరొకసారి అభ్యర్థిస్తున్నాము.

# 'జీబ్రా' మోషన్-పోస్టర్

ట్యాలెంటెడ్ హీరో సత్య దేవ్, కన్నడ స్టార్ డాలీ ధనంజయ మోస్ట్ ఎవైటెడ్ మల్టీ–స్టారర్ 'జీబ్రా'. ఈశ్వర్ కార్తీక్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని పద్మజ ఫిలింస్ ప్రైవేట్ లిమిటెడ్, ఓల్డ్ టౌన్ పిక్చర్స్ బ్యానర్లపై ఎస్.ఎన్. రెడ్డి, S పద్మజ, బాల సుందరం, దినేష్ సుందరం నిర్మిస్తున్నారు. ఈ రోజు, మేకర్స్ ప్రధాన పాత్రలను పరిచయం చేస్తూ మోషన్ పోస్టర్‌తో రిలీజ్ చేశారు, మూవీ రిలీజ్ డేట్ ని కూడా అనౌన్స్ చేశారు.
మోషన్ పోస్టర్ సత్యరాజ్, సత్య అక్కల, జెన్నిఫర్ పిసినాటో, సునీల్, ప్రియా భవానీ శంకర్, డాలీ ధనంజయ, సత్య దేవ్‌లని పరిచయం చేసింది. ప్రతి పాత్రను ఇంటెన్స్ ఎక్స్ ప్రెషన్ తో ప్రజెంట్ చేశారు. మోషన్ పోస్టర్ చాలా క్యూరియాసిటీని పెంచింది. చివరి ఫ్రేమ్‌లలో మొత్తం నటీనటులు కనిపిస్తున్నారు. మోషన్ పోస్టర్‌లో కాయిన్ తిప్పడం, కరెన్సీ నోట్లు, ఫ్లైఓవర్ బ్రిడ్జిపై నుండి కారు దూకడం వంటి ఎక్సయిటింగ్ డైనమిక్ ఎలిమెంట్స్ క్రియేటివ్ గా ప్రజెంట్ చేశారు. రవి బస్రూర్ అందించిన ఇంటెన్స్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ థ్రిల్ ని మరింత పెంచింది. ఈ మైండ్ బ్లోయింగ్ మోషన్ పోస్టర్ ద్వారా జీబ్రా అక్టోబర్ 31న అన్ని దక్షిణ భారత భాషల్లో,హిందీలో థియేటర్లలోకి రానుందని అనౌన్స్ చేశారు. ఈ రిలీజ్ డేట్ ఈ దీపావళి మరింత స్పెషల్ వుండబోతోందని ప్రామిస్ చేస్తోంది.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044